06-03Pg1exHMNWJQEVB.qxd:06-03Pg1exHMNWJQEVB.qxd 1/1/02 7:25 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha
శ్రీకాకుళం
Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
6-3-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 33 పేజీలు: 16 వెల: 6.50

'కుంభ్'లో పడవ నడిపి రూ. 30 కోట్లు సంపాదన

5లో

అమెరికా సీక్రెట్ సర్వీసు ఏజెంట్‌గా 13 యేళ్ల బాలుడు

ఎపికి అండగా ఉంటాం



బుధవారం ఢిల్లీలో కేంద్రమంత్రి అమిత్‌షాకు జ్ఞాపికను అందిస్తున్న సిఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబుకు హామీ ఇచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

కేంద్ర మంత్రులు గడ్కరీ, నిర్మలా సీతారామన్‌ను కూడా కలిసి పెండింగ్ నిధులపై చర్చించిన ముఖ్యమంత్రి

పోలవరం, అమరావతి వేగంగా నిర్మాణానికి సహకరించాలని వినతి

విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ ప్రభుత్వానికి విభజన హామీలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కోరారు. బుధవారం మధ్యాహ్నం నుంచి సిఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఢిల్లీ ఎయిర్ పోర్టులో ఆయనకు టిడిపి కేంద్రమంత్రులు, ఎంపీలు స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. ఎపికి చెందిన పలు అంశాలపై అమిత్‌షాతో చర్చించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలు, అమరావతి, పోలవరం తదితర అంశాలపై కేంద్రమంత్రులతో మాట్లాడారు. పోలవరం, అమరావతి తమ రాష్ట్రానికి అత్యంత కీలక వనరులు కానున్నాయని ఈ దిశలో కేంద్రం సహకరించాలని అభ్యర్థించారు.రాష్ట్రంలో ఎన్డీఏ పనితీరుపై అమిత్‌షా చంద్రబాబును అభినందించారు.ఎంఎల్‌సీల ఎన్నికల్లో కూటమి పక్షాలు సమిష్టిగా సాధించిన విజయాన్ని అభినందించారు. సమిష్టిగా మనం సాధించాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయి,ఆంధ్రాకు >>2

పోలీసులతో మాట్లాడుతున్న అధికారులు

వెటర్నరీ వర్సిటీలో ఉద్రిక్తత

హాస్టల్స్ మూసివేతపై భగ్గుమన్న జూడాలు

వర్సిటీని చుట్టుముట్టి గేటుపైనుంచి దూకి వచ్చిన పోలీసులు

తిరుపతి విద్య, మార్చి 5 ప్రభాతవార్త: రాష్ట్రంలో అన్ని విభాగాలలో పనిచేస్తున్న వైద్య విద్యార్థులతో సమానంగా తమకు న్యాయం చేసి గౌరవ వేతనం అందించాలంటూ గత 31రోజులుగా సమ్మె చేస్తున్న విద్యార్థులపై వర్సిటీ అధికారులు బెదిరింపులకు దిగుతూ హాస్టల్స్‌ను మూసి వేశారు. దీంతో ఆగ్రహించిన పశువైద్య విద్యార్థులు ఎస్వీ వెటర్నరీ వర్సిటీని అష్టదిగ్బంధం చేశారు.వర్సిటీలోకి అధికారులను, ఉద్యోగులను ప్రవేశించకుండా గేట్లకు తాళాలు వేసి నినాదాలతో హోరెత్తించారు. అధికారులు తీరుకు నిరసనగా విద్యార్థులు తమలగేజీలను వర్సిటీ ప్రధాన గేట్ల వద్దఉంచి మేమ ఎక్కడికి వేళ్లాలంటూ నిలదీశారు.అప్పటికే అక్కడికి చేరుకున్న వర్సిటీ అధికారులు విద్యార్థులను బెదిరిస్తూ సమ్మె విరమిస్తేగాని హాస్టల్స్‌ను తెరవమంటూ హెచ్చరించారు. ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో బుధవారం ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం >>2

జగన్‌ను క్షమించి వదిలేస్తున్నా

ఆయన పార్టీకి ప్రతిపక్ష హోదా సాధ్యంకాదు..

న్యాయప్రక్రియ కొలిక్కి వచ్చేదాకా వేచి చూడ్డామనుకుంటున్నా: స్పీకర్ అయ్యన్న పాత్రుడు

విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి: చట్టసభల నిబంధనలను అనుసరించే మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు ప్రతిపక్షహోదా కల్పించడం సాధ్యం కాదు అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు.ప్రతిపక్ష హోదాపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హైకోర్టుకు కూడా వెళ్లారన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా తనను ప్రకటించేలా ఆదేశించాలని కోర్టులో ఆయన పిటిషన్ వేశారని చెప్పారు. ఇందులో సభాపతిని, శాసన వ్యవహారాల మంత్రిని ప్రతివాదులుగా చేర్చారని పేర్కొన్నారు. న్యాయ ప్రక్రియ కొలిక్కి వచ్చేవరకు తాను వేచి చూద్దామని అనుకున్నట్లు వివరించారు. కానీ ఇటీవల కాలంలో జగన్, వైఎస్సార్సీపీ నేతల వ్యాఖ్యలు తన దృష్టికి వచ్చాయని వెల్లడించారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా జగన్‌కు ప్రతిపక్ష హోదాపై సభలో స్పీకర్ ప్రకటన చేశారు. స్పీకర్‌కు హైకోర్టు సమన్లు జారీ చేసిందని కూడా వార్తలు వస్తున్నాయని అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు. జగన్ పిటిషన్‌కు విచారణ అర్హత ఉందో లేదో ఇంకా నిర్ధారణ జరగలేదన్నారు. కానీ ఆయన నిరాధార ఆరోపణలతోనే తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. జగన్ చేస్తున్న ఆరోపణలు గందరగోళానికి దారితీస్తున్నాయని చెప్పారు. అందుకే తప్పుడు ప్రచారానికి తెరదించేందుకు నిర్ణయించినట్లు వివరించారు.

లోక్‌సభలో టిడిపి నేత ఉపేంద్రకు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చారనేది అవాస్తవం. అప్పట్లో లోక్ సభలో టిడిపి గ్రూపునేత నాయకుడిగానే గుర్తించారు. ఏమీ తేలకముందే ప్రతిపక్ష హోదాపై జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. ఎంతటి వారి పైనైనా అసత్యాలు ప్రచారం చేసే ధోరణితో జగన్ వెళ్తున్నారు. తప్పుడు ప్రచారానికి తెరదించేందుకు రూలింగ్ ఇవ్వాలని నిర్ణయించా >>2

ఆ భూములు వెనక్కి!

గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలు జీవోలతో బలవంతంగా లాక్కొన్న భూములు వెనక్కి తీసుకుంటాం

నూతన ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని అమలు చేస్తాం

ఢిల్లీలో మీడియాతో సిఎం చంద్రబాబు

విజయవాడ, మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీలో గత ప్రభుత్వ హయంలో అడ్డగోలు జీవోలతో బలవంతంగా లాక్కొన్న భూములను వెనక్కు తీసుకుంటామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఇందుకోసం నూతన ల్యాండ్ గ్రాబింగ్ బిల్లును అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి కేంద్ర సహకారం తీసుకుంటామన్నారు.గత ప్రభుత్వ రాష్ట్రాన్ని విధ్వంసం చేస్తే తమకూటమి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఎపి రాజకీయ పరిణామాలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోను,రాష్ట్రానికి ఆర్థిక సహకారంపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తోను, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీతో వరుసగా చంద్రబాబు భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అవి ఆయన మాటల్లోనే.. రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలను కైవసం చేసుకున్నాం. ప్రజలు మావైపే ఉన్నారనేందుకు ఈ ఫలితాలే నిదర్శనం. అభివృద్ధి సంక్షేమమే మా ప్రధాన ధ్యేయం. ఇవాళ ఢిల్లీ రెండు కీలక సమావేశాలు జరిగాయి. ఎపి రాజకీయ పరిణామాలపై అమిత్ షాతో చర్చించాం. ఎన్డీఏ ఎలా ముందు కెళ్లాలనే అంశంపై చర్చించాం. ఎపి ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు అంశంపై చర్చ జరిగింది. భూములకు సంబంధించి కంప్యూటరీకరణలో కొన్ని సమస్యలు.. గతంలో ప్రైవేట్ భూములను 22నిలో చేర్చారు. గతంలో అటవీ భూములు కూడా ఆక్రమించార్మ. గుజరాత్‌లో ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు విజయవంతంగా అమలైంది. ఎపిలో గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం.

ల్యాండ్ గ్రాబింగ్ బిల్లులో పట్టణ, గ్రామీణ భూములు ఉన్నాయి. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు వచ్చాక నేరాలపై పిడి కేసులు పెట్టనున్నాం. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు మరో బిల్లు తీసుకొస్తాం. ఆంధ్రప్రదేశ్ ఐటిజిసిసి పాలసీ (2024-2029) ఆర్థిక వృద్ధి, ఆవిష్కరణ. సమ్మిళిత అభివృద్ధిని ప్రోత్సహించడం ద్వారా భారతదేశ ఐటి రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని భావిస్తున్నది. డిజిటల్ మోలిక సదుపాయాల అభివృద్ధి, వర్క్ ఫ్రమ్ హోమ్, కోవర్కింగ్ స్పేసెస్, డేటా ఆధారిత గవర్నెన్స్‌కి ఈ విధానం ప్రాధాన్యత ఇస్తుంది. ఇలాంటి వ్యూహాత్మక చొరవలు, అచంచలమైన నిబద్ధత ద్వారా, ఆంధ్రప్రదేశ్ ఉపాధి, ఆధునాతన నైపుణ్యానికి కేంద్రంగా రూపాంతరం చెందుతున్నది. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆంధ్రప్రదేశ్ యువతకు ఉపాధి కల్పించడానికి, ఉపాధి భత్యం ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామన్నారు.

నీటి భద్రత

ప్రతి ఇంటికి తాగునీరు అందించడం, సమాన పంపిణీ, వ్యవసాయ స్థితిస్థాపకత కోసం నదుల అనుసంధానం, సంరక్షణ చర్యల ద్వారా అన్ని రంగాల్లో నీటి వినియోగాన్ని గరిష్టతరం చేయడాన్ని కట్టుదిట్టం చేస్తూ నీటి సురక్షిత భవిష్యత్తుకు ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉంది. సాగునీటి ప్రాజెక్టులు మరియు మౌలిక సదుపాయాలను పూర్తిగా ఉపేక్షించడంతో రాయలసీమ.ఉత్తరాంధ్ర ప్రాంతాలలోని ప్రాజెక్టులన్నీ ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. మా ప్రభుత్వం తిరిగి దృష్టిసారించి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పోలవరానికి అనుసంధానం చేస్తున్నాం. మన జీవనాడి అయిన పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు 73 శాతం పురోగతి సాధించి, వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే కాకుండా 28.50 లక్షల మందికి లబ్ధిని చేకూరుస్తూ, 540 గ్రామాలకు మంచినీటిని కూడా అందిస్తుంది. పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చ >>2

జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు

విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి: జనసేన తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు పేరును ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఖరారు చేశారు. ఈ మేరకు జనసేన పార్టీ కార్యాలయం ప్రకటన జారీ చేసింది. సాధారణ ఎన్నికల్లో ఆయన అనకాపల్లి నుంచి జనసేన తరపున ఎంపీగా పోటీ చేయాలని భావించారు. అయితే పొత్తులో భాగంగా ఆస్థానం బిజెపికిఇచ్చారు. పొత్తు కోసం సీటును త్యాగం చేశారు. పార్టీ అభ్యర్థుల విజయం కోసం పని చేశారు. ఆ తర్వాత రాజ్యసభ సీటు వస్తుందనే ప్రచారం జరిగింది. అందులో సీట్లు తక్కువగా ఉండటంతో ఎమ్మెల్సీగా అవకాశం ఇద్దామని సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిర్ణయించారు. శాసనమండలిలో ఐదుస్థానాలు ఖాళీ అయ్యాయి. అందులో ఒక స్థానం జనసేనకు దక్కనుంది. >>2

రైల్వే పరీక్ష ప్రశ్నపత్రం లీక్

ఇద్దరు అధికారులు, 17 మంది లోకో పైలట్లు సహా 26 మంది అరెస్టు

ఆరు నుంచి 9 లక్షలకు ప్రశ్న పత్రం

గుంతకల్లు రైల్వే,మార్చి 5,ప్రభాతవార్త: తూర్పు మధ్య రైల్వే మొగల్ సరాయ్ డివిజన్‌లో సిఎల్ఐ పదోన్నతులకు సంబంధించిన కుంభకోణాన్ని సిబిఐ చేధించింది. ఈస్కాంలో ఇప్పటివరకు ఇద్దరు అధికారులతో పాటు 17మంది లోకోపైలట్లు, మరో 8మందిని సిబిఐ అరెస్టు చేసి 8ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి రూ.1.17కోట్ల నగదును స్వాధీనం చేసుకుంది.

రైల్వేలో సంచలనం సృష్టించిన ఈ కేసు వివరాలు ఇలా ఉన్నాయి : తూర్పు మధ్య రైల్వే మొగల్ సరాయ్ డివిజన్‌లో ఖాళీగా ఉన్న చీఫ్ లోకో ఇన్‌స్పెక్టర్(సిఎల్ఐ) పోస్టులను డిపార్ట్‌మెంటల్ కోటాలో భర్తీ చేసేందుకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఈ నెల 4న రైల్వే ఇంటర్ కళాశాలలో వ్రాత పరీక్ష జరగాల్సి ఉంది. ఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్నా పత్రాన్ని రూపొందించే (సెట్) చేసే బాధ్యతను సీనియర్ డిఇఇ (ఆపరేషన్స్)కు అప్పగించినట్లు ఇప్పటి వరకు నిర్వహించిన దర్యాప్తులో వెల్లడైంది. సదరు అధికారి తన స్వంత చేతి వ్రాతతో ప్రశ్నలను ఆంగ్ల భాషలో వ్రాయగా, ఆప్రశ్న పత్రాన్ని హిందీ భాషలో అనువదించేందుకు ఒక లోకో పైలట్‌కు ఇచ్చినట్లు ఆరోపణలు బలంగా ఉన్నాయి. సదరు లోకో పైలట్ ఆంగ్లంలో ఉన్న ప్రశ్న పత్రాన్ని హిందీ భాషలోకి తర్జుమా చేసి దానిని ట్రైనింగ్ విభాగం ఆఫీస్ సూపరింటెండెంట్‌కు అందచేశాడు. అతను ఈ ప్రశ్న పత్రాలను ఇతర రైల్వే ఉద్యోగుల ద్వారా ముందుగా డబ్బులు వసూలు చేసిన అభ్యర్థులకు అందించారన్న ఆరోపణలున్నాయి. ఈ కుంభకోణంలో కీలకపాత్ర పోషించిన సీనియర్ డిఇఇ (ఆపరేషన్స్) సుశాంత్ పరాశర్, సీనియర్ డిపిఓ సుర్జీత్ సింగ్‌లతో పాటు పలువురు రైల్వే ఉద్యోగులు అక్రమ పద్ధతుల్లో పరీక్ష వ్రాయాలనుకొని ప్రశ్నపత్రం కోసం ఒక్కొక్క అభ్యర్థి ఆరు నుంచి తొమ్మిది లక్షల రూపాయలను అక్రమంగా డబ్బులు చెల్లించి ఈ నెల 3,4వ తేదీల్లో రాత్రి ప్రశ్న పత్రాల కాపీలతో 17మంది లోకో పైలట్లు మొగల్ సరాయిలోని కాళీమహాల్ లాన్‌లో,సిద్దార్థ పూర్ కాలనీలోని రైల్వే సిబ్బంది ఇంట్లో వసతి ఏర్పాటు చేశారు. ఈ సమయంలోనే ముందస్తు పక్కా సమాచారంతో సోదాలు నిర్వహించేందుకు సిబిఐ బృందం బైక్‌ల మీద వచ్చి అభ్యర్థులను, వారి నుంచి ప్రశ్న పత్రాలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని సిబిఐ అరెస్టు చేసింది. అనంతరం చందౌలీలో రాత్రి మూడు ప్రదేశాలలో సిబిఐ సోదాలు నిర్వహించగా తనిఖీల్లో మొత్తం 17మంది అభ్యర్థుల వద్ద చేతితో వ్రాసిన ప్రశ్నపత్రాల ఫోటో కాపీలను, పరాశర్,సుర్జీత్ సింగ్‌లో ల్యాప్ టాప్‌లతో సహా కార్యాలయాలలో ఉంచిన ముఖ్యమైన పత్రాలను పత్రాలను కూడా సిబిఐ బృందం స్వాధీనం చేసుకుంది. అలాగే మరో 8ప్రాంతాల్లో సోదాలు నిర్వహించగా రూ.1.17కోట్ల నగదు సైతం లభించింది. ఈ సోదాలలో సీనియర్ డిఇఇ సుశాంత్ పరాశర్ నివాసం నుంచి రూ.3.5లక్షలు, సీనియర్ డిపిఓ సుర్జీత్ సింగ్ నివాసం నుంచి రూ.17లక్షలు, వెల్ఫేర్ ఇన్ స్పెక్టర్ సంజయ్ మిశ్రా నుంచి రూ.40లక్షలు, మరో రైల్వే ఉద్యోగి నీరజ్ బర్మా నుంచి రూ.20లక్షలతో పాటు మిగిలిన మొత్తాన్ని ఎజి నివాసం నుంచి సిబిఐ స్వాధీనం చేసుకుంది. అదే సమయంలో అభ్యర్థుల నుంచి లభించిన చేతితో వ్రాసిన ప్రశ్న పత్రాలను అసలు(ఒరిజినల్) ప్రశ్నపత్రంతో రెండింటినీ పోల్చీ చూడగా రెండు కూడా ఒకటిగానే సరిపోయినట్లు సిబిఐ వర్గాలు గుర్తించారు. అరెస్టు అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి న్యాయస్థానంలో హాజరు పరిచారు.

అరెస్టు అయిననింబితులను వైద్య పరీక్షల అనంతరం కోర్టుకు తీసుకెళ్తున్న సిబిఐ

రాష్ట్రంలో ప్రతి మహిళకు సిఎం రూ. 36 వేలు బాకీ

నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు కూడా అమలు చేయలేరా?

పవన్ కార్పొరేటర్‌కు ఎక్కువ, ఎమ్మెల్యేకు తక్కువ..

-మాజీ సిఎం జగన్ నిశిత విమర్శ

విజయవాడ మార్చి5 ప్రభాతవార్త ప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలను భ్రమల్లో ఉంచుతున్నారని మాజీ సిఎం, వైఎస్సార్సీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు. నిరుద్యోగులకు రూ.3 వేల భృతి ఇస్తామని చెప్పారని ఈ ఏడాది కూడా నిరుద్యోగ భృతి ప్రస్తావన లేదని ప్రతి మహిళకు సిఎం చంద్రబాబు నాయుడు రూ.36 వేల బాకీ ఉన్నారన్నారు. మహిళలు ఉచిత బస్సు చాలా చిన్న హామీ అని అది కూడా ఇంతవరకు అమలు చేయలేదని రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఉచిత బస్సు కోసం ఎదురు చూస్తున్నారన్నారు. తల్లికి వందనంఅన్నారు. రూపాయి కూడా ఇంత వరకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ పిల్లవాడికి కూడా చంద్రబాబు బాకీ పడ్డారని జగన్ పేర్కొన్నారు. 18 నుండి 60 ఏళ్ల లోపు ప్రతీ మహిళకు నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి 18వేలు ఇస్తామన్నారు. 2 కోట్లు 7 వేల మంది మహిళలు ఓటర్ లిస్టు ప్రకారం ఉన్నారు. దాదాపు 60 ఏళ్ల లోపు మహిళలు కోటి ఎనభై లక్షలు ఉన్నారు. వాళ్లకు ఏడాదికి 32 వేల కోట్లు చెల్లించాలి. కూటమి ప్రభుత్వం వచ్చాక >>2

హైకోర్టును ఆశ్రయించిన పోసాని

విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి: ఎపి చలనచిత్ర,బుల్లితెర,నాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పోసాని కృష్ణమురళి హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన కేసులను క్వాష్ చేయాలని పోసాని హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో కోరారు. తనపై నమోదైన కేసుల్లో ముందస్తు చర్యలు తీసుకోకుండా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో పోసాని పేర్కొన్నారు. ఏపీలో ఇప్పటివరకు పోసానిపై 17 కేసులు నమోదు ఆదోనీలో నమోదైన కేసులో పీటీ వారెంట్‌పై తరలింపు పోసానిని విచారణకు అనుమతివ్వాలని.. పీటీ వారెంట్ దాఖలు చేసిన విజయవాడ, గుంటూరు పోలీసులు తనపై నమోదైన కేసులపై హైకోర్టును ఆశ్రయించిన పోసాని అన్ని కేసులను క్వాష్ చేయాలని పోసాని పిటిషన్ ముందస్తు చర్యలు తీసుకోకుండా >>2

దక్షిణాఫ్రికాపై కివీస్ విజయం

9న భారత్‌తో ఫైనల్ మ్యాచ్‌కు సిద్ధం

2లో

6-3pg2exHMNWJQE.qxd:6-3pg2exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1



బుధవారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్‌ను కలిసి జ్ఞాపికను అందజేస్తున్న సిఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల

పోలవరం -బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణమే లక్ష్యం: సిఎం

విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి: పోలవరం -బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం ప్రభుత్వ లక్ష్యంగా అడుగులు వేస్తోందని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. వృధాగా పోతున్న నదుల నీటి ఒడిసి పట్టుకుని కరవు ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని, పోలవరం బనకచర్ల అనుసంధానంపై రాద్ధాంతం చేయాలని కొందరు రాజకీయ వేత్తలు దుష్ప్రచారం చేస్తూ, అభ్యంతరాలు పెడుతున్నారని ఆరోపించారు. బనకచర్ల తదితర ప్రాజెక్టుల అంశంలో మన ప్రభుత్వం ఖచ్చితత్వంతో ఉందన్నారు. మనం ఏప్రాజెక్టు పెట్టినా తెలంగాణా నేతలు రాజకీయ ప్రయోజనాలతో ఆరోపణలు చేయడం, అడ్డంకులను సృష్టించాలను కోవడం సరికాదన్నారు. గోదావరిపై ప్రాజెక్టులు కట్టి మీరు కూడా నీరు తీసుకోండని గోదావరి ఒక్కటే తెలుగు ప్రజలకు శ్రీరామరక్ష అని సీఎం అన్నారు. గోదావరిపై ప్రాజెక్టులు కట్టి తెలంగాణ కూడా కరవు ప్రాంతాలకు నీటిని తరలించుకోవచ్చని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీకి తరలించే నీటి విషయంలో తెలంగాణ బాధపడవద్దని చివరి ప్రాంతాలకు మిగులు జలాలు తీసుకునే అధికారం ఉందని వెల్లడించారు. చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనకు ముందు పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలిచి చరిత్ర సృష్టించారని హర్షం వ్యక్తం చేశారు. పార్టీ పరంగా తీసుకునే కొన్ని నిర్ణయాలను గౌరవించిన వారిని తిరిగి గౌరవించే బాధ్యత పార్టీ తీసుకుంటుందని తెలిపారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎన్నికల్లోనూ ప్రాధాన్య క్రమంలో బలపరిచిన అభ్యర్థులే గెలిచారని గుర్తుచేశారు. మొదటి ప్రాధాన్యంఓటుతోనే ఇద్దరు పట్టభద్రుల అభ్యర్థులు గెలవటం ఓ చరిత్ర అని వెల్లడించారు. త్వరలోనే తల్లికి వందనం అమలు చేస్తామని సిఎం చంద్రబాబు వెల్లడించారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు డబ్బులు, మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకు రూ.25 వేలు అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్రం, రాష్ట్రం కలిసి సమష్టిగా పని చేస్తున్నాయని 2047 నాటికి దేశంలో అగ్రస్థానంలో ఏపీ నిలిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని సీఎం అన్నారు. సమాజంలో పేదరికం లేకుండా చేయడం ఒక్క ప్రభుత్వానికే సాధ్యం కాదని కాని ఆర్థిక అసమానతలు, పేదరికం లేకుండా ఆదాయం పెంచే మార్గం ఆలోచిస్తామని సీఎం వివరించారు.

పక్కా ప్రణాళికతోనే రాజధాని నిర్మాణం

-మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 5, ప్రభాతవార్త: ప్రపంచస్థాయి రాజధాని అమరావతి నిర్మాణానికి పెడుతున్న ఖర్చులో ఒక్క పైసాకూడా రాష్ట్ర ప్రజలపై భారం వేయడం లేదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. బుధవారం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్‌తో కలిసి మంత్రి నారాయణ అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు, రోడ్లు, కాలువలు, పెండిరగ్‌లో వున్న బీసీ, అంబేద్కర్ భవన్‌ల నిర్మాణాలు, ప్రధాన కూడళ్లు, అండర్ బ్రిడ్జిలు, ఫ్లైఓవర్‌ల వద్ద పెయింటింగ్‌లు, పారిశుద్ధం, మెప్మా కార్యక్రమాలు మొదలైన అంశాలపై ఆయాశాఖల అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. ఆయాశాఖలకు కేటాయించిన పనులను వేగంగా పూర్తిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రినారాయణ మీడియాతో మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న ప్రపంచస్థాయి రాజధాని అమరావతి నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా ప్రజలు చెల్లిస్తున్న పన్నుల డబ్బును వినియోగించే ప్రసక్తే లేదని, రాజధాని నిర్మాణానికి సీఎం చంద్రబాబు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు మంత్రి చెప్పారు.

రాజధాని నిర్మాణానికి సేకరించిన 5వేల ఎకరాల్లో సుమారు 1200 ఎకరాలను అంతర్జాతీయ, జాతీయస్థాయి విద్యాసంస్థలు, పాఠశాలలు, పరిశ్రమలు నెలకొల్పేందేకు కేటాయించినట్లు చెప్పారు. రాజధానిలో మిగిలిన భూమిని అన్ని వసతులు కల్పించి మంచి ధరకు విక్రమించి ఆ డబ్బునే రాజధాని నిర్మాణానికి వినియోగించేలా, రాజధానికి చేసిన అప్పులు తీర్చేలా సీఎం ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. రాజధాని నిర్మాణానికి 64వేల కోట్లకు పరిపాలన ఆమోదం లభించగా, 50వేల కోట్లకు అధికారులు టెండర్లు పిలిచినట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు అపార అనుభవంతో అద్భుతంగా రాజధానిని డ్రిజెన్ చేశారని, హడ్కో, ఎడిబి బ్యాంకు, ప్రపంచబ్యాంకు నిధులను సమీకరిస్తూ రాజధాని నిర్మాణానికి ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. బడ్జెట్‌లో రాజధానికి 6వేల కోట్ల కేటాయించామని, ఇంకా అవసరమైతే నిధులు ఇస్తామని సీఎం చెప్పారని చెప్పారు.

ఎపికి అండగా ఉంటాం

>> కేంద్రం అండగా ఉంటుందని అమిత్‌షా స్పష్టం చేసారు. అమిత్‌షాను కలిసే సందర్భంలో చంద్రబాబు వెంట కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు సిఎం రమేశ్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమిత్‌షాను సిఎం చంద్రబాబు ఘనంగా సత్కరించారు.ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున జ్ఞాపికను అందజేసారు.

కేంద్ర మంత్రి నితిన్‌గడ్కారీతో చంద్రబాబు భేటీ

కేంద్రమంత్రి నితినష్ గడ్కారీతో చంద్రబాబు భేటీ అయ్యారు. అమరావతికి అనుసంధానంగా నిర్మిస్తున్న జాతీయరహదారులకు నిధుల కేటాయింపు,సత్వర నిర్మాణ పూర్తిని చేయాలని కోరారు.జాతీయ రహదారులతో రాష్ట్ర హైవేలతో అనుసంధానికి పలు నిధుల కేటాయించడంతో పాటు పనులు వేగవంతం చేసినందుకు కేంద్రమంత్రి గడ్కరీకి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. సిఎం చంద్రబాబుతో పాటుగా కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు సీఎం రమేశ్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలుసుకున్నారు.

త్వరగా నిధులివ్వండి: నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి

విజయవాడ, మార్చి5, ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రాభివృద్ధికి కేంద్రపరంగా నిధులు ఎప్పటి కప్పుడు అందించాలని సిఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రిని కోరారు.కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులను భారీగా కేటాయించినందుకు ధన్య వాదాలు తెలిపారు. పోలవరం ప్రాజెకు,అమరావతి నగర నిర్మాణానికి నిధులను పనులు వేగవంతంగా జరగడానికి వీలుగా విడుదల చేయాలని కోరారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఢిల్లీలో సిఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఎపికి ఆర్థికంగా మరిన్ని వెసులుబాట్లు కల్పించే అంశంపై నిర్మలా సీతారామన్‌తో సిఎం, ఆర్థిక మంత్రి చర్చలు జరిపారు. ఇటీవలే ఎపిలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ వివరాలను ఆమెకు వివరించారు. క్యాపిటల్ ఎక్స్ పెండిచర్ నిధుల కోసం ప్రత్యేకంగా విజిఎఫ్ స్కీం ప్రవేశపెట్టడంపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. దేశంలో తొలిసారిగా ఈ తరహా విధానం ఉందన్న చర్చల్లో భాగంగా నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. ఇజిఎఫ్ స్కీంలో భాగంగా కార్పస్ ఫండ్ నిమిత్తం రూ. 2 వేల కోట్లు కేటాయించామని సిఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల వివరించారు. వివిధ మార్గాల్లో ఇప్పటి వరకు అందించిన సాయంపై నిర్మలా సీతారామన్‌కు సిఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఇక పైనా ఇదే తరహా సహకారం ఉండాలని.. వీలైనన్ని కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, తమకు నిధులు కూడా అదే స్థాయిలో వచ్చేలా చూడాలని కేంద్ర ఆర్థిక మంత్రిని సిఎం చంద్రబాబు, మంత్రి పయ్యావుల కోరారు.

ప్రధాని నరేంద్రమోడీ వికసిత్ భారత్ స్ఫూర్తితో ఎపి స్వర్ణాంధ్ర విజన్ 2047తో ముందుకు వెళ్తుతుందని తెలిపారు. ఎపికి నిర్దేశిత నిధులను అందించే దిశలోనే చర్యలు తీసుకుంటున్నామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.నిర్మల సీతారామన్‌ను రాష్ట్ర ప్రభుత్వం తరపున సిఎం చంద్రబాబు,ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సముచిత రీతిన సత్కరించారు.

సిఎం, డి.సిఎం లను అవమానిస్తే చూస్తూ ఊరుకునేది లేదు

-మంత్రి నారా లోకేష్

సచివాలయం.మార్చి 5.ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లపై అవమానకర వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు.బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రులతో కలసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పై విధంగా వైకాపా నాయకులకు హెచ్చరికలు జారీ చేశారు. జగన్మోహనరెడ్డి బాగా ఫ్రస్టేషన్‌లో ఉన్నారని,అధికారంలో ఉన్నప్పుడు అవినీతిలో తేలియాడి,ఇప్పుడు ప్రతిపక్షంలోనికి వచ్చిన తర్వాత నీతులు విడిచి పెట్టడం భారతదేశానికే ఆశ్చర్యకరమని విమర్శించారు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి అయి ఉండి, ఇతరులను కించపరిచేవిధంగా ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ని అవమానపరిచే విధంగా మాట్లాడటం దురదృష్టకరమని తెలిపారు. జగన్ ముఖ్యమంత్రి పదవి కోసం సొంత తండ్రి శవాలుపక్కన పెట్టుకొని సంత కాలు స్వీకరించిన వ్యక్తి అని గుర్తు చేస్తూ,ప్రజల కోరిక మేరకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌నుకూడా విమర్శించడం హాస్యాస్పదమని పేరొ్కన్నారు. ఎన్నికల్లో 175లో కేవలం 11స్థానాలు మాత్రమే ఇచ్చి,ప్రజలే ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకూడదని నిర్ణయించారని, అయినా ప్రతిపక్ష హోదా కోసం అడగడం అర్థరహితమని పేర్కొన్నారు.

నాగబాబు

>> ఇప్పుడు ఆ సీటుకు నాగబాబు పేరుని ప్రకటించారు. నాగబాబుకు కార్పొరేషన్ పదవి ఇస్తారనే ప్రచారం జరిగినా తాజా పరిణామాలతో వాటికి అడ్డుకట్ట పడింది. మంత్రివర్గంలోనూ నాగబాబుకు చోటు కల్పిస్తామని చంద్రబాబు గతంలో ప్రకటించారు. ఆ విషయంలో కొంత స్పష్టత రావాల్సి ఉంది. జనసేన జారీ చేసిన ప్రకటనలో ఎమ్మెల్సీగా నాగబాబు పేరుని ఖరారు చేశారని నామినేషన్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. మంత్రి పదవి విషయం ముఖ్యమంత్రికే వదిలి వేసినట్లు జనసేన వర్గాలు స్పష్టం చేసాయి.

పోసాని

>> ఆదేశాలు ఇవ్వాలని.. పిటిషన్‌లోపోసాని కృష్ణమురళి పేర్కొన్నారు.ఏపీ సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసారన్నది ఆయనపై కీలక అభియోగం.ఇప్పటికే ఆయనపై పలు కేసులు నమోదయ్యాయి.ఈ కేసుల్లో ఒక దానిలో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసానిని ఇటీవల రాజంపేట కోర్టును నరసరావు పేట పోలీసులు పీటీ వారెంట్‌పై తీసుకుని వచ్చారు.అక్కడి పోలీసులు పెట్టిన కేసులో నరసరావుపేట కోర్టు పోసానికి ఈ నెల 18వరకు రిమాండ్‌ను విధించింది.

వారం - వర్జ్యం

తేది : 06-03-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల సప్తమి ఉ.10.51
రోహిణి రా.12.05
వర్జ్యం సా.4.26-5.57
దు.ఉ.10.29-11.16, 2)మ.3.13-4.00
శుభసమయం : ఉ.8.00-9.00, సా.6.15-7.00
రాహుకాలం - మ.1.30-3.00

వార్తాఫలం

మేషం : ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. రంగాలు తీరి ఊరట చెందుతారు.

వృషభం : బంధువులను కలుసుకొని కష్టసుఖాలను పంచుకొంటారు. ఆకస్మిక ధన లాభం.

మిథునం: పూర్వపు మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. ఆధ్యాత్మిక చింతన.

కర్కాటకం : ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. విలువైన వస్తువులు.

సింహం: ఉద్యోగాల స్థాన మార్పులు వుంటాయి. అనుకోని సంఘటనలు జరుగుతాయి.

కన్య : వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. మిత్రుల నుండి ప్రోత్యాహం లభిస్తుంది

తుల : ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

వృశ్చికం: ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు.

ధనుస్సు: వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన నిదానంగా ముందుకు సాగుతారు. క్రయ విక్రయాలు.

మకరం: ముఖ్యుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

కుంభం: ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

మీనం : మిత్రుల ద్వారా విలువైన సమాచారం అందుతుంది. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

బుధవారం అమృత్‌సర్‌లో సిఎం భగవంత్‌మాన్‌కు వ్యతిరేకంగా ప్రదర్శన జరిపిన కిసాన్ మజ్దూర్ సభ్యులు

సిఎం రూ. 36 వేలు బాకీ

>> ప్రతీ మహిళకు రూ.36 వేలు బాకీ ఉన్నారు. మహిళలకు ఉచిత బస్సు చాలా చిన్నహామీ, ఏడాదికి రూ.3500 కోట్లు అవుతాయి. ఫస్ట్ ఇయర్ ఎగ్గొట్టారు. ఈ ఏడాది కూడా ఎగనామం, రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఉచిత బస్సు కోసం ఎదురు చూస్తున్నారు. ఈ పెద్ద మనిషి ఇంత చిన్న హామీ అమలు చేయటానికి తన నైజాన్ని చూపిస్తున్నారు అని అన్నారు. ప్రతీ పిల్లవాడి డేటా యుడిఐఎస్‌ఇలో పొందుపరిచి ఉంటుంది. ఆ రిపోర్ట్ ప్రకారం 8741885 మంది పిల్లలు 12 వ తరగతి లోపు చదువుతున్నారు. వాళ్లకు రూ.13 వేల 105 కోట్లు కావాలి. దాంట్లో ఆయన కేటాయించింది రూ.8200 కోట్లు అని ఒకచోట, మరో చోట రూ.9407 గా ఉంది. ప్రతీ పిల్లవాడికి కూడా చంద్రబాబు బాకీ పట్టారు. పిఎం కిసాన్ కాకుండా అన్నదాత సుఖీభవ కింద 20 వేలు ఇస్తానన్నాడు. గతంలో రైతు భరోసా అందుకున్న వారు 5358266 మంది ఉన్నారు. ఆ లెక్కల్లో మొత్తం 10717 కోట్లు కావాలి. బడ్జెట్లో కేవలం రూ.6300 మాత్రమే కేటాయించారు. ఈ లెక్కలో రైతులకు కూడా చంద్రబాబు బాకీ పడ్డారు. ప్రతీసారి అలాగే మోసం చేస్తున్న చంద్రబాబు గతంలో ఇలాగే మోసం చేసి ఎలా ఓడిపోయాడో అందరూ చూశారు అని జగన్ పేర్కొన్నారు.

పవన్ కల్యాణ్ కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ

మేము అసెంబ్లీ ప్రతిపక్ష హోదా ఇమ్మని చట్టబద్ధంగానే అడుగుతున్నామని మీడియా సమావేశంలో జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేసారు. జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ జీవిత కాలంలో ఒక్కసారే ఎమ్మెల్యే అయ్యారు. అంటూ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో ఢిల్లీలో బిజెపికి మూడు స్థానాలు మాత్రమే ఉంటే ఆమ్ ఆద్మీ ప్రభుత్వం బిజెపికి ప్రతిపక్ష హోదా ఇచ్చిందని జగన్ గుర్తు చేశారు. మేము అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబుకు ప్రతిపక్ష పార్టీగా హోదా లాగేస్తానంటే నేను వద్దన్న. చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష పార్టీ నాయకుడుగా ఉన్న సమయంలో ఎంత సమయం మాట్లాడతావో అంతసేపు మాట్లాడమని చెప్పాను. ప్రభుత్వం చేసిన తప్పులను చెప్పేందుకు మాత్రమే ప్రతిపక్ష హోదా అడుగుతున్నా అంటూ జగన్ అన్నారు.

ఆహా.. ఏమి ఇది! కనరా మై మరచి..!

విజయనగరం, మార్చి 5 ప్రభాతవార్త ప్రతినిధి : ఉత్తరాంధ్రా రాజకీయ ముఖచిత్రంపై సరికొత్త సన్నివేశం, సంఘటన ఆవిష్కృతమైంది.. ఎవరు ఎవర్ని ఓడించారో... ఎవరు ఎవర్ని గెలిపించారో గానీ.. గెలిచిన శ్రీనివాసుడు మాత్రం చంద్రుడి అక్కున చేరాడు. 'మౌనంగానే ఎదగమనీ' అనే చందంగా ఆయన బాబు మదిన ఒదిగిపోయాడు.. చాలా మంది మనసు దోచిన ఈ చిత్రం 'ఇంతన్నాడు అంతన్నాడోయ్' టైవులో కూడిన కూటమి ఓడిందన్న కొందర్ని, కూటమి ఓటమి ఉత్తరాంధ్రా నుంచే మొదలైందని ఉత్తర కుమారుడి పలుకులు వల్లె వేసిన మరి కొందర్ని విస్మయపర్చింది... అంతే కాదు... గెలిచిన శ్రీనివాసుడు తన గెలుపునకు బాబు సూచన మేరకు కూటమి పార్టీలన్నీ సహకరించాయని చిలక పలుకులు వల్లించారు... చంద్రుడి ఆశీర్వాదంతో కొండంత ధైర్యం వచ్చిందని ప్రవచించారు...శ్రీనివాసుడి మాటలతో పాటు బాబు వద్ద ఆయన ఒదిగిపోయిన తీరు ఉత్తరాంధ్రా నేతలతో పాటు ప్రజలను కూడా సంభ్రమాశ్చర్యాల్లో ముంచేసింది... అసలు సిసలైన రాజకీయం అంటే ఇదేనేమోనని కొందరు మురిసిపోతుంటే.. మరి కొందరు మైండ్ బ్లాక్ అయ్యి మైమరచిపోతున్నారు!.

ఆ ఖర్చంతా విజయసాయి కుమార్తె కంపెనీ నుంచి రాబట్టాలి: హైకోర్టు ఆదేశం

విజయవాడ మార్చి 5 ప్రభాతవార్త ప్రతినిధి: విశాఖపట్నంలోని భీమిలిబీచ్ వద్ద అక్రమ నిర్మాణాలపై ఆంధ్రప్రదేశ్‌హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. సీఆర్‌జడ్ నిబంధనలకు విరుద్ధంగా గోడ నిర్మాణం చేపట్టడంపై ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. విజయసాయి కుమార్తె నేహా రెడ్డి వ్యాపార భాగస్వామిగా ఉన్న కంపెనీపైనా న్యాయస్థానం మండిపడింది. కంపెనీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని అధికారులను ఆదేశించిన న్యాయమూర్తి అలాచేస్తేనే క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి వీలుంటుందని పేర్కొన్నారు బీచ్‌లోగోడ తొలగించి ఆరుఅడుగుల పునాదిని అలాగే వదిలేయడం సరికాదు. గోడ వల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ అధికారులో కమిటీ ఏర్పాటు చేయాలి. గోడ కూల్చివేత ఖర్చు, పర్యావరణ నష్టం నేహా రెడ్డి కంపెనీ నుంచి రాబట్టాలి అని న్యాయమూర్తి ఆదేశించారు. బీమిలి వద్ద 4 రెస్టో బార్ల అక్రమ నిర్వహణపై దాఖలైన పిల్‌పైనాహైకోర్టులో విచారణజరిగింది. రెస్టోబార్లపై సర్వేచేసిన నివేదిక ఇవ్వాలని కమిటీని ఆదేశించింది. తదుపరి విచారణను న్యాయస్థానం మూడు వారాలకు వాయిదా వేసింది.

జగన్‌ను క్షమించి వదిలేస్తున్నా

>> నని అయ్యన్నపాత్రుడు అన్నారు స్పీకర్‌పై అభియోగాలు, బెదిరింపులతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాకు గతేడాది జూన్ 24న లేఖ రాశారు. ప్రతిపక్ష హోదా గురించి ఆయనకు అన్నీ తెలుసని మాట్లాడుతున్నారు. అన్నీ తెలిసే వివాదం చేస్తున్నారు. ఈ ధోరణి ఇలానే కొనసాగితే ఏం చర్య తీసుకోవాలనేది నిర్ణయిస్తా. ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే సరైన సంఖ్యాబలం ఉండాలని చట్టం చెబుతోంది. 175 మంది సభ్యులున్న శాసనసభలో కనీసం 18 మంది సభ్యుల బలం ఉంటే తప్ప ఇది రాదు. కనీసం 10 శాతం సభ్యులుంటేనే ప్రతిపక్ష హోదా వస్తుందనే నిబంధనను జగనే గతంలో సభలో ప్రస్తావించారు. ఇవన్నీ తెలిసి కూడా జగన్ చేసిన సంధి ప్రేలాపలనలను సభాపతి హోదాలో క్షమించి వదిలేస్తున్నానని అయ్యన్న వ్యాఖ్యానించారు సభకు దూరంగా ఉంటున్న ఎమ్మెల్యేలు ప్రజలు తమను ఎందుకు గెలిపించారో ఆలోచించాలని అయ్యన్న సూచించారు. అసెంబ్లీకి రాకుంటే తమ నియోజకవర్గ ప్రజల సమస్యలు ఎవరు లేవనెత్తుతారని ప్రశ్నించారు. ఇవన్నీ గ్రహించి శాసనసభకు రావాలని వైఎస్సార్సీ సభ్యులను కోరుతున్నట్లు చెప్పారు. ఈ విషయంపై సభా సంఘానికి నివేదించాలని స్పీకర్‌ను లోకేశ్, నాదెండ్ల మనోహర్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి కోరారు. దీనిపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని అయ్యన్న పేర్కొన్నారు ఎపి వేతనాలు ఫించన్ చెల్లింపు అనర్హత చట్టం 1953లో ప్రతిపక్ష నాయకుడి హోదా ప్రస్తావన ఉందన్నారు. ఆ చట్టంలోని సెక్షన్ 12బి ప్రకారం ప్రతిపక్ష నాయకుడు చట్ట సభలో సభ్యుడు అయి ఉండాలని తెలిపారు. వారు ప్రభుత్వ వ్యతిరేక రాజకీయ నాయకుడిగా సభలో ఉండాలని.. ప్రతపక్షంలో ఉన్న పార్టీకి అత్యధిక సంఖ్యా బలం ఉండాలని చెప్పారు. ఆ వ్యక్తిని సభాపతి ప్రతిపక్ష నాయకుడిగా గుర్తించాలన్నారు. అత్యధిక సంఖ్యా బలం ప్రతిపక్షాలు ఒకటి కన్నా ఎక్కువగా ఉంటే పార్టీ హోదాను దృష్టిలో ఉంచుకుని వారిలో ఏదో ఒక నాయకుడిని సభాపతి నిర్ణయించవచ్చని.. ఈ విషయంలో సభాపతి నిర్ణయమే ఫైనల్ అవుతుందని తెలిపారు. సభలో మొత్తం సభ్యులలో పదింట 1 వంతు సభ్యులు ఉండాలని.. దీన్ని పార్లమెంట్‌తో పాటు అన్ని శాసనసభలలో పాటిస్తున్నారని చెప్పారు. ఇలాంటి డైరెక్షన్‌ను గతంలో నెంబర్ 56 జారీ చేశారని గుర్తుచేశారు. దీనికి మూలాలు రాజ్యాంగం 100(3), 189(3) అధీకరణలలో ఉన్నాయన్నారు. చట్ట సభల నిర్వహణలో 10 ఇంట 1 వంతు కోరమ్‌గా నిర్ణయించారని తెలిపారు స్పీకర్‌కు ఈ విషయంలో మార్గం చూసేది ఈ డైరెక్షనే అని చెప్పుకొచ్చారు. ఏ ఒక్క ప్రతిపక్ష పార్టీకి 1972 - 77 మధ్య, 1994-99 మధ్య కాలంలో 10 శాతం సీట్లు రాలేదని.. దీంతో ఎవ్వరికి ప్రతిపక్షం హోదా రాలేదని వెల్లడించారు. 5,7,8,16,17 లోక్‌సభలోనూ ఎవ్వరికీ 10 శాతం సీట్లు రాకపోవడంతో ప్రతిపక్షహోదా ఎవ్వరికి రాలేదని గుర్తుచేశారు. ఇటీవల ప్రతిపక్షంలో ఉన్న తెలుగు రాష్ట్రంలో 2001- 2019న ప్రతిపక్షంలో ఉన్న అతిపెద్ద పార్టీకి సభాపతి గుర్తింపు ఇచ్చారని తెలిపారు. అయితే 90-6- 2019న సభలో సంఖ్యా బలం 10 శాతం కన్నా తగ్గిందని నిర్ధారణకు రాగానే సభాపతి ప్రతిపక్ష నాయకుడి హోదాను తొలగించారని స్పీకర్ తెలిపారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు.... అలాంటి ప్రజలు ఎన్నుకున్న దేవాలయం ఈ సభ అని తెలిపారు. "ఈ దేవాలయానికి నేను పూజారిని మాత్రమే. స్పీకర్‌గా దేవుడు తిరస్కరించిన వరాన్ని పూజారిగా ఆశించడం కరెక్టేనా. దేవుడు 11 మందిని మాత్రమే ఇచ్చారు. ఈ సందర్భంగా సభకు దూరంగా ఉంటున్న సభ్యులకు నా విజ్ఞప్తి మీ నియోజకవర్గాల ప్రజలు ఇచ్చిన బాధ్యతను గుర్తించి ప్రజల గొంతు వినిపించడానికి సభకు రావాలని రాజ్యాంగ భాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నా అంటూ ఈ వివరాలను వెల్లడిస్తూ స్పీకర్ అయ్యన్న పాత్రుడు రూలింగ్ ఇచ్చారు.

ఆ భూములు వెనక్కి!

>> డానికి 960 మెగావాట్ల జలవిద్యుత్ ను ఉత్పత్తి చేస్తుంది. భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖకు చెందిన పోలవరం ప్రాజెక్టు అథారిటీ సలహాలను బేఖాతరు చేస్తూ, నిర్మాణం కీలక దశలో ఉన్నప్పుడు అమలు చేసే ఏజెన్సీని ఆకస్మికంగా మార్చడం వల్ల డయాఫ్రమ్ వాల్ కూలిపోవడానికి దారితీసి, ప్రాజెక్టు జాప్యం కావడానికి కారణమయింది. ఒకప్పుడు పట్టాలు తప్పి, ఆలస్యమైన పోలవరం ప్రాజెక్టు ఇప్పుడు మళ్లీ పట్టాలెక్కి 2027 నాటికి దాని వాస్తవ స్థాయికి పూర్తి చేయాలనే ఉద్దేశంతో ఉన్నారు.కరవు రహిత రాష్ట్ర లక్ష్యాన్ని సాధించే దిశగా, మా ప్రభుత్వం పోలవరం నుండి బనకచెర్ల నదీ అనుసంధాన ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. ఇది లింక్ కాలువ ద్వారా గోదావరి నది నుండి బనకచెర్ల హెడ్ రెగ్యులేటర్ కు నీటిని బదిలీ చేస్తుంది. ఈ పరివర్తనాత్మక ప్రాజెక్టు కేవలం సాగు నీటిపారుదలకు సంబంధించినది మాత్రమే కాదు, ఇది జీవితాలను మార్చడం, కరువును అభివృద్ధిగా, కొరతను సమృద్ధిగా మరియు నిరాశను నమ్మకంగా మారుస్తున్నది. ఒకప్పుడు సుదూర స్వప్నంగా ఉన్న నీరు ఇప్పుడు సాకారమై, రాయలసీమను నీటి సురక్షిత ప్రాంతంగా మార్చనుంది. అమృత్ జల్ జీవన్ మిషన్ (జెజెఎం) అమలు గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయింది. మనం ఈ అవకాశాన్ని కోల్పోయినపుడు, ఇతర రాష్ట్రాలు వాటిని పెద్ద ఎత్తున అమలు చేశాయి. జెజెఎం విషయంలో ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర వాటా

06-03Pg3exHMNWJQEPCL.qxd:06-03Pg3exHMNWJQEPCL.qxd 1/1/02 7:11 AM Page 1

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురు కులాల్లో ప్రవేశానికి దరఖాస్తులకు ఆహ్వానం

విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డా. బి. ఆర్. అంబేద్కర్ గురుకులాల్లో 2025 - 26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి,ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం (ఆంగ్ల మాధ్యమం) లో ప్రవేశానికి దరఖాస్తులు సమర్పించవలెనని సొసైటీ కార్యదర్శి ఎపీఎస్‌డబ్ల్యుఆర్‌ఈఐ పి. ప్రసన్న వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణకు గడువును ఈ నెల 13వ తేదీ వరకూ పొడిగించినట్లు తెలిపారు. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని అర్హత గల అభ్యర్థులు ది. 13032025 తేదీ లోపల దరఖాస్తులను ఆన్ లైన్ లో సమర్పించాలన్నారు.

దరఖాస్తులు పొందుటకు, ఇతర వివరములు నిమిత్తం ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ వెబ్ సైట్ లో పొందవచ్చునని సొసైటీ కార్యదర్శి శ్రీ వి. ప్రసన్న వెంకటేష్ ఆ ప్రకటనలో కోరారు.

సిఎం చంద్రబాబును కలిసిన ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీనివాసులు

విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి: ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీగా విజయం సాధించిన గాదె శ్రీనివాసులు నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. ఉండవల్లి నివాసంలో సీఎంను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తన విజయానికి అన్ని విధాలా సహకరించినందుకు సీఎంకు, కూటమికి శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసులును సీఎం అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంతో పాటు, వారిని అన్ని వేళలా గౌరవిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. టీచర్ల సమస్యల పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారని, ప్రభుత్వ పాలసీల రూపకల్పన విషయంలో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాకే నిర్ణయాలు తీసుకుం టున్నామని సీఎం అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, నాణ్యమైన బోధనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. సీఎంను కలిసిన వారిలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, పీఆర్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య, ఏపీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలజీ, ఆప్టా రాష్ట్ర అధ్యక్షులు ఏజీఎస్ గణపతి రావు, ఎస్టీయు విశాఖ జిల్లాకార్యదర్శి ఇ.పైడి రాజు, ఏపీటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎష్.సదాశివరావు, ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్, గుంటూరు జిల్లా పీఆర్‌టీయు అధ్యక్షులు జీవీఎస్ రామకృష్ణ, రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాశీ విశ్వేశ్వరరావు, తదితరులు ఉన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ వెళ్ళారు.ఆయన బుధవారం మధ్యాహ్నం విజయవాడ విమానాశ్రయం నుంచి ఢిల్లీ వెళ్ళారు. ఢిల్లీలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఉండవల్లి నివాసం నుంచి సీఎం చంద్రబాబు బయలుదేరి విజయవాడ నగరం, పోరంకిలోని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ నివాసానికి వెళ్లనున్నారు. అక్కడి నుంచి గన్నవరం ఎయిర్ పోర్టుకు వెళ్తారు. గన్నవరం నుంచి బయలుదేరి 1.30 గంటలకు ఢిల్లీకి చేరుకుంటారు.

ఢిల్లీలో ఓ శుభకార్యానికి సీఎం చంద్రబాబు హాజరవుతారు. తిరిగి రాత్రి 9.30 గంటలకు ఢిల్లీ నుంచి విశాఖపట్నానికి సీఎం చంద్రబాబు రానున్నారు. 6వ తేదీ ఉదయం 10.30 గంటలకు గీతం యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగే దగ్గుబాటి వెంకటేశ్వరరావు పుస్తకావిష్కరణ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరవుతారు.

పారిశ్రామిక వర్గాల్లో ప్రభుత్వం ఒక విశ్వాసాన్ని కలిగించింది: అసెంబ్లీలో మంత్రి టి.జి భరత్

విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి: ఆరు నెలల క్రితం పారిశ్రామిక వేత్తలు తమను కలిసినప్పుడు 1947లో స్వాతంత్ర్య చూసామో లేదో కానీ, ఈ ప్రభుత్వం వచ్చాకే నిజమైన స్వాతంత్ర్య చూసామని చెప్పారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ అన్నారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే మాట్లాడే దానికి కానీ లేదా ఏదైనా విషయం అడగడానికి కానీ వీలు కలిగిందని పారిశ్రామికవేత్తలు చెప్పారని మంత్రి తెలిపారు. మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ పారిస్ లో చాంబర్ ఆఫ్ కామర్స్ లో ఇండియాలో ఎక్కడైనా పరిశ్రమలు పెట్టండి కానీ ఆంధ్రప్రదేశ్లో మాత్రం పరిశ్రమలు పెట్టకండని మాట్లాడే దుస్థితికి గత పాలకులు తెచ్చారన్నారు. గత ఎనిమిది నెలల్లో పారిశ్రామిక వర్గాల్లో తమ ప్రభుత్వం ఒక విశ్వాసాన్ని కలిగించిందన్నారు. సుమారు 6.50 లక్షల కోట్ల రూపాయలు నిజమైన పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారన్నారు. లక్షల ఉద్యోగ అవకాశాలు కూడా ఏర్పడతాయన్నారు. చాలా మంది సభ్యులు పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించాలని, పరిశ్రమలు తెప్పించాలని కోరుతున్నారన్నారు. సభ్యులు విజయ్ కుమార్ రాజు, యార్లగడ్డ వెంకట్రావు, కృష్ణ చైతన్య, ఈశ్వరరావు చెప్పిన అంశాలను తాను, తమ ప్రిన్సిపల్ సెక్రెటరీ నోట్ చేసుకున్నామని.. దాన్ని పారిశ్రామికవేత్తలతోనూ, మా సమీక్షలలో కచ్చితంగా చర్చించి ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటామని మంత్రి టి.జి భరత్ చెప్పారు.అంతకుముందు శాసన మండలిలో ఆయన మాట్లాడారు. ముందుగా ఎమ్మెల్సీ వంకా రవీంద్ర నాథ్ అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. కేంద్ర ప్రభుత్వ మౌలిక సదుపాయాల అభివృద్ధి గ్రాంటు క్రింద రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ను విడుదల చేయకపోవడం వల్ల పెండింగ్ లో ఉన్న కొనసాగుతున్న పనుల వివరాలు ఏంటని ఎమ్మెల్సీ వంకా రవీంద్ర నాథ్ అడిగారు. అలాంటివి ఏమీలేవని మంత్రి తెలిపారు. దీంతో పాటు పశ్చిమ గోదావరి జిల్లాలోని తణుకు (టెట్లీ) ఇండస్ట్రీయల్ ఎస్టేట్ పనులు మధ్యలో నిలిచిపోయాయా అని అడగ్గా..

మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.10.10 కోట్ల (కేంద్ర ప్రభుత్వం వాటా 8 కోట్లు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం / ఎ.పి.ఐ.ఐ.సి వాటా రూ.2.10 కోట్లు) ఎంఎస్ఇసిడిపి కేంద్ర ప్రభుత్వ పథకం క్రింద ఎపిఐఐసి ద్వారా పశ్చిమ గోదావరిలో టేట్లే, తణుకు వద్ద ఇండస్ట్రీయల్ ఎస్టేట్ పనిని చేపట్టడమయిందని మంత్రి తెలిపారు.

తెలుగు రాష్ట్రాల్లో తిరిగే పలు రైళ్లు నెలాఖరు వరకు రద్దు

గుంతకల్లు రైల్వే,మార్చి 5,ప్రభాతవార్త మహా కుంభమేళా-2025పేరిట తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచి రద్దు చేసిన పలు పాసింజర్ రైలు సర్వీసుల రద్దును పొడిగించినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. తిరుపతి- కదిరిదేవరపల్లి- తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 57405/06పాసింజర్, తిరుపతి- గుంతకల్లు- తిరుపతి నెంబర్ 57404/03పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 30/31వరకు, తిరుపతి-హుబ్లీ-తిరుపతి నెంబర్ 57401/02ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌లను ఈ నెల 15/16వరకు రద్దు చేశారు. అలాగే రాజమండ్రి-విశాఖపట్నం-రాజమండ్రి, తిరుపతి- కాట్పాడి-తిరుపతి, కాచిగూడ-మహబూబ్ నగర్-కాచిగూడ, కాచిగూడ-మిర్యాల గూడ- కాచిగూడ, కాచిగూడ- నడికూడి- కాచిగూడ, కాచిగూడ-డోర్నకల్- కాచిగూడ, డోర్నకల్-విజయవాడ-డోర్నకల్, విజయవాడ-గుంటూరు-విజయవాడ మధ్య తిరిగే రైలు సర్వీసులను కూడా ఈ నెల 15/16వరకు రద్దు చేసినట్లు పేర్కొంది.

అసెంబ్లీ ప్రాంగణంలో తక్షశిల ఐఏఎస్ అకాడమీ, తక్షశిల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ పాలసీ విద్యార్థులు

శాసనసభ సమావేశాలను వీక్షించిన తక్షశిల ఐఎఎస్ అకాడమీ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ పాలసీ విద్యార్థులు

విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ , డిప్యూటీ స్పీకర్ కార్యాలయ పర్యవేక్షణలో తక్షశిల ఐఏఎస్ అకాడమీ, తక్షశిల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ పాలసీ విద్యార్థులకు శాసనసభ కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశాన్ని కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు బుధవారం శాసనసభ సమావేశాల్లో ప్రత్యక్షంగా పాల్గొని ప్రశ్నోత్తర సమయం,జీరో అవర్ వంటి కీలక అంశాలను గమనించారు. ప్రజాప్రాతినిధ్య వ్యవస్థలో జరుగుతున్న చర్చలు, మంత్రుల సమాధానాలు, సభ్యుల వాదోపవాదాలు ప్రత్యక్షంగా వీక్షించేందుకు విద్యార్థులకు ఈ అవకాశం లభించింది. ఈ సందర్భంగా విద్యార్థిని అనన్య తన అనుభూతిని వ్యక్తం చేస్తూ, ' నారా లోకేష్ సమాధానాలను ప్రత్యక్షంగా విన్నాను. శాసనసభ సమావేశాన్ని వీక్షించడం చాలా ప్రత్యేకమైన అనుభూతి" అని పేర్కొన్నారు. ఈ అవకాశం కల్పించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడికి కృతజ్ఞతలు తెలిపారు. మరో విద్యార్థి హర్షిత్ మాట్లాడుతూ, "ఇది నా జీవితాన్ని మార్చిన అనుభవం. భవిష్యత్తులో మా కెరీర్ ఎదుగుదలకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది" అని అన్నారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు విద్యార్థులకు పార్లమెంటరీ వ్యవస్థ, శాసన పరిపాలన, పాలసీ మేకింగ్ పై అవగాహన పెంచేలా ఇలాంటి అవకాశం కల్పించారు. భవిష్యత్తు నాయకులుగా ఎదగబోయే యువతకు ప్రజాస్వామిక వ్యవస్థపై చైతన్యం కల్పించేలా విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి శాసనసభ ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటుందన్నారు.

ఆ ఇద్దరి వాంగ్మూలాలే కీలకం!

- కల్తీనెయ్యి కేసులో లోతుగా ఆధారాలు సేకరణ

తిరుమల,మార్చి 5ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో కీలకంగా ఇద్దరి నిందితుల వాంగ్మూలాలే కీలకం కానుంది. ఇప్పటికే ఆ ఇద్దరినీ నిందితులు ఫౌమిల్‌జైన్, అపూర్వవినయ్‌కాంత్‌చావ్డాలను మూడురోజులుపాటు సిబిఐ సిట్ కస్టడీకి తీసుకుని ప్రత్యేక కార్యాలయంలో విచారణ చేస్తున్నారు. విచారణలో గతంలో లక్షలాది రూపాయలు లావాదేవీలపై ప్రత్యేకంగా ఆరా తీసినట్లు, దీనికి వారినుండి తగిన సమాధానాలు రాలేదని సమాచారం. అయితే లడ్డూల తయారీకి టెండర్లు దక్కించుకుని సరఫరా చేసిన నెయ్యిలో కల్తీజరిగింది వాస్తవమేనని ఇద్దరు ప్రధాన నిందితులు వాంగ్మూలం ఇవ్వడం నెక్స్ట్ సిట్ ఏ కోణంలో ,ఎవరినీ అదుపులోకి తీసుకోనుందనేది పెద్ద హాట్‌టాపిక్‌గా మారింది. ఈ కేసులో గతంలోనే సిబిఐ సిట్ అధికారులు అరెస్టుచేసిన నలుగురు నిందితుల్లో ఫౌమిన్‌జైన్, చావ్డాలు సిట్ కస్టడీలో ఉన్నారు. నేటితో వారి విచారణ కూడా ముగియనుంది. ఆ తరువాత గురువారం సాయంత్రం తిరిగి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిస్తే మళ్ళీ రిమాండ్ ఆదేశిస్తారా లేక వారికి బెయిల్ మంజూరవుతుందా అనేది సంచలనంగా ఉంది. ఈ కేసులో ఇప్పటికే సిబిఐ సిట్ అధికారులు సిబిఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, డిఐజి మురలీరాంభా నేతృత్వంలోని తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు, సిఐలు అనేక కీలక ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. దాని ఆధారంగా కల్తీనెయ్యి సరఫరాలో ప్రధాన సూత్రధారులు ఎవరనేది తేల్చే పనిలో ఉన్నారు. టిటిడికి తిరుమలలో లడ్డూల తయారీకి స్వచ్ఛమైన ఆవునెయ్యి సరఫరా చేస్తామని టెండర్లు విధానంలో మూడేళ్ళ క్రిందట ఒప్పందం కుదుర్చుకున్నారు. టెండర్లు దక్కించుకున్న డైరీలు,కాంట్రాక్టర్‌లు కమీషన్లకు కక్కుర్తిపడి కల్తీనెయ్యి పంపారు. కల్తీనెయ్యి సరఫరాకు సంబంధించి పక్కా ఆధారాలు,రికార్డులు సేకరించిన సిబిఐ సిట్ అధికారులు వేగంగా కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ సమయంలో టిటిడికి సరఫరా చేసిన నెయ్యిలో పలు రసాయనాలు కలిపింది వాస్తవమేనని కీలక పాత్రధారి అయిన అపూర్వవినయ్‌కాంత్‌ఛావ్డా సిట్ విచారణలో వెల్లడించటం తెలిసిందే. అసలు సూత్రధారుల పేర్లు వెల్లడైతేగానీ కల్తీనెయ్యి బాగోతం దొంగలు ఎవరనేది తేల్చాల్సి ఉంది.

గండికోట నుంచి కుప్పానికి మంచినీరు.. శాశ్వత పైపులైను

- కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్

కుప్పం, మార్చి 5 ప్రభాతవార్త సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పంలో ప్రజలకు మంచినీరు అందించేందుకు కడపజిల్లా గండికోట జలాశయం నుంచి శాశ్వత పైపులైను ఏర్పాటుకు మరో నెలరోజుల్లో టెండర్లు పిలవడం జరుగుతుందని కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ప్రాజెక్ట్ డైరెక్టర్, ఐఎఎస్ అధికారి వికాస్ మర్మత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కడ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాదిన్నరకాలంలోగా కుప్పంలో ఇంటింటికీ కొళాయిల ద్వారా మంచినీటి సరఫరా చేపడ్తామన్నారు. హంద్రీ-నీవా సుజల స్రవంతి కుప్పం బ్రాంచ్ కెనాల్ పనుల్లో భాగంగా ప్రస్తుతం కాలువల్లో లైనింగ్ పనులు జరుగుతున్నాయని మరో ఆరేడు నెలల్లో ఈ పనులు పూర్తవుతాయన్నారు. సిఎం ఆదేశాలతో కుప్పం సిటీ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు చెప్పారు. కుప్పాన్ని మోడల్ సిటీగా చేసేందుకు ఈఏడాది జూలై నుంచి పనులు మొదలుపెడతామన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సహా పట్టణ సుందరీకరణ పనులు చేపట్టడంతో పాటు వందచోట్ల సిసి టివిలు ఏర్పాటుచేస్తామన్నారు.

కుప్పంలో ఎయిర్‌పోర్టు నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని రెండేళ్లలో ఎయిర్‌పోర్టు నిర్మాణపనులు పూర్తవుతాయన్నారు. కుప్పంలో 2027ఆగస్టు కల్లా ప్రపంచస్థాయి బస్‌స్టేషన్ ఏర్పాటుచేయడంతో పాటు ఏడాదిలోగా ఆర్టీసీలో ఇ - బస్సులు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. సిఎం ఆదేశాలతో టాటా హెల్త్ సంస్థ ద్వారా డిజిటల్‌నెర్వ్ సెంటర్ సైతం కుప్పంలో ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. కుప్పం మీదుగా పలమనేరు - కృష్ణగిరి జాతీయ రహదారిని నాలుగులైన్ల రహదారిగా మార్చేందుకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్) సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 53కోట్లతో ఆర్‌అండ్‌బి రహదారుల నిర్మాణంకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు.

దుర్గమ్మ ఆలయంలో వైభవంగా శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య కళ్యాణం

ఇంద్రకీలాద్రి, మార్చి 5, ప్రభాత'వార్త' : అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారి ఆలయంలో బుధవారం శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివార్ల కళ్యాణోత్సవం వైభవోపేతంగా జరిగింది. ముందుగా శ్రీ స్వామి అమ్మవార్లను ప్రత్యేక పల్లకీలో కళ్యాణ వేదికపైకి తీసుకొచ్చి అక్కడ శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తుల జయజయ నాదాల నడుమ కళ్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తనపై సభా హక్కుల కమిటీకి ఫిర్యాదు చేయాలి: మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి: సభా సంప్రదాయాలను ఏ మాత్రం గౌరవించలేని అజ్ఞానంతో విపక్షం ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.శాసన సభా హుందాతనాన్ని కాపాడే బాధ్యత సభ్యులందరిపైనా ఉంది. ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తనపై సభా హక్కుల కమిటీకి ఫిర్యాదు చేయాలని శాసనసభలో మంత్రి నాదెండ్ల మనోహర్ స్పీకరును అభ్యర్థించారు.బుధవారం శాసనసభలో మంత్రి మాట్లాడుతూ... ప్రతిపక్ష సభ్యులు సభ హుందాతనాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు.సభా హక్కులను విస్మరించి, ప్రజలను తప్పుదారి పట్టించేలా దుష్ప్రచారం చేయడాన్ని ఖండిస్తూ, సభా హక్కుల కమిటీకి ఈ అంశాన్ని రిఫర్ చేయాలని ఆయన సభాపతిని కోరారు.

తిరుమల సమాచారం

ప్రజలందరూ దైవభక్తితో సుఖసంతోషాలతో ఉండాలి

- సుజయనిధితీర్థశ్రీపాదుల స్వామి

తిరుమల,మార్చి 5ప్రభాతవార్తప్రతినిధి: కలియుగంలో భగవంతుని నామస్మరణ, భక్తితత్వంతోనే మోక్షం కలుగుతుందని, ప్రజలు దైవనామాన్ని ఉచ్చరించడంతో సుఖసంతోషాలు లభిస్తాయని ముళబాగలు శ్రీపాద రాజమఠం పీఠాధిపతి సుజయనిధితీర్థశ్రీపాదుల స్వామి తెలిపారు. గత 18 సంవత్సరాలుగా తిరుమలకు కాలినడకన శిష్యబృందంతో కలసి భజనలు, ప్రవచనాలతో రావడం జరుగుతుందన్నారు. అన్నదానం కార్యక్రమం జరుపుకుంటూ పేదల ఆకలితీర్చడమే భగవంతుని సేవగా భావిస్తామన్నారు. బుధవారం ఉదయం స్వామివారు శిష్యులతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. ఆలయ అధికారులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

తిరుమల లోయలో గుర్తుతెలియని వ్యక్తంటూ పుకార్లు

- విజిలెన్స్, పోలీసు రెస్క్యూటీమ్ ఆపరేషన్

తిరుమల,మార్చి 5ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతి అలిపిరి నుండి కాలినడక మెట్లమార్గానికి అనుసంధానంగా ఉన్న మొదటిఘాట్‌లో అక్కగార్ల గుడి వద్ద ఓ వ్యక్తి లోయలో దిగేశాడని సమాచారం హడలెత్తించింది. బుధవారం మధ్యాహ్నం ఈ సంఘటన జరిగిందని కొందరు భక్తులు చూసి టిటిడి విజిలెన్స్‌కు సమాచారం అందించారు. దీంతో తిరుమల ఏవిఎస్ఒ, తిరుమల 2టౌన్ సిఐ రాముడు,విజిలెన్స్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది సుమారుగా పదిమందికి పైగా త్రాళ్ళతో అక్కగార్లగుడి ప్రాంతంలో గోడదూకి లోయలోకి చేరుకున్నారు. దాదాపు గంటకుపైగా లోయలో గాలించారు. అయితే ఎలాంటి ఆనవాళ్ళుగానీ, వ్యక్తుల జాడలేదని తేల్చారు. ఎవరో తప్పుడు సమాచారం అందించారని నిర్ధారించారు. చివరకు పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది వెనుదిరిగారు.

స్వామివారి అనుగ్రహంతో శుభాలు కలగాలి

- తెలంగాణ మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి

తిరుమల,మార్చి 5ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వకస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు. బుధవారం ఉదయం ఆమె కుటుంబంతో కలసి శ్రీవారిని దర్శించు కున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

జులై 4నుండి ఉత్తర అమెరికాలో తెలుగు సంబరాలు

తిరుమల,మార్చి 5ప్రభాతవార్త ప్రతినిధి: ప్రవాసభారతీయులు స్థిరపడిన ఉత్తర అమెరికాలో తెలుగుసంఘం ఆధ్వర్యంలో 8వ అమెరికా తెలుగు సంబరాలు జరుపుకుంటున్నట్లు సదస్సు కన్వీనర్ శ్రీనివాస్ గుత్తికొండ, ఛైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని తెలిపారు. బుధవారం ఉదయం ఈ సంఘం నాయకులు తిరుమలకు చేరుకున్నారు. దేవదేవుడిని దర్శనం చేసుకున్నారు. నాటా తెలుగు సంబరాలు కరపత్రాన్ని ఆవిష్కరించారు. స్వామివారి దయతో ఈ సంబరాలు మూడురోజులు జులైలో నిర్వహిస్తున్నామని, విజయవంతం కావాలని వేడుకున్నట్లు తెలిపారు. అక్కడ తాంపా కన్వెన్షన్ సెంటర్‌లో ఈ ఉత్సవాలు జరుగుతాయన్నారు. ప్రవాస భారతీయులు అందరూ విచ్చేయాలని కోరారు.

9నుండి ఐదురోజులు మలయప్పకు ఉత్సవాలు - ఆర్జితసేవలు రద్దు

తిరుమల, మార్చి 5ప్రభాత వార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలకు తెప్ప సర్వాంగసుందరంగా రూపొందించారు. ఆలయానికి పక్కనే ఉన్న పవిత్రమైన స్వామివారి పుష్కరిణిలో ఐదురోజులు జరిగే ఈ తెప్పోత్సవాలకు టిటిడి యంత్రాంగం సిద్ధమైంది. రానున్న 9నుండి 13వతేదీ వరకు ఐదురోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 9వతేదీ ఆదివారం సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి భక్తులకు అభయమిస్తారు.

రెండవరోజు మార్చి 10వతేదీ సోమవారం సాయంత్రం రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి తెప్పపై మూడు ప్రదక్షణలు విహరిస్తారు. మూడవరోజు 11వతేదీ నుండి 13వరకు స్వామివారు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి పుష్కరిణిలో భక్తులకు అనుగ్రహిస్తారు. చివరిరోజు 13వతేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరిస్తారు. ఈనెల 9,10తేదీల్లో రెండురోజులు సహస్ర దీపాలంకారసేవ, 11,12,13తేదీల్లో ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి. భద్రత పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

నడకమార్గాల్లో పాములు

తిరుమల,మార్చి 5ప్రభాతవార్తప్రతినిధి: శేషాచలంకొండల్లో అరుదైన వన్యప్రాణులు, సరీసృపాలు,విషసర్పాల్లో తరచూ జనవాసాల్లోకి, నడకమార్గాల్లో దర్శనమిస్తున్నాయి. అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం వద్ద 7అడుగుల నాగుపాము బుధవారం మధ్యాహ్నం భక్తులకు కనిపించి భయపెట్టింది. సమాచారం అందుకున్న స్నేక్‌క్యాచర్ భాస్కర్‌నాయుడు అక్కడకు చేరుకుని పామును ఒడిసి పట్టుకున్నాడు. మళ్ళీ అడవిలోనే వదలిపెట్టాడు. అలాగే తిరుమలలో శ్రీవారిసేవకులు బసచేసే సేవాసదన్ ప్రాంతంలో జెర్రిపోతు కనిపించడంతో సేవకులు భయంతో పరుగులుతీశారు. దాన్ని పట్టుకుని అడవిలో వదలిపెట్టాడు.

06-03pg6exHMNWJQE.qxd:06-03pg6exHMNWJQE.qxd 1/1/02 6:39 AM Page 1

ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితంతో జగన్‌కు భయం పట్టుకుంది: మంత్రి లోకేష్

విజయవాడ మార్చి 05 ప్రభాతవార్త ప్రతినిధి: అహంకారానికి ప్యాంటు షర్టు వేస్తే జగన్ లాగే ఉంటుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అధికారంలో ఉన్నా, కోల్పోయినా జగన్ ప్రజలకు దూరంగానే ఉన్నారని మండిపడ్డారు. పరదాల ప్రభుత్వం పోయాక రాష్ట్రంలో పరదాల అమ్మకాలు తగ్గాయని వ్యాఖ్యానించారు. వైకాంగ్రెస్‌పార్టీ ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వకూడదని నిర్ణయించారు. ఆ విషయం జగన్‌కు ఎందుకు అర్థం కావట్లేదు? ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదాగురించి సీఎంను కింపచరిచేలా మాట్లాడుతారా? ప్రతిపక్ష హోదా రావాలంటే 10శాతం సభ్యులుండాలి. 11 సీట్లు ఎందుకు వచ్చాయో ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిది. తల్లి, చెల్లి కూడా నమ్మట్లేదని ఇంకా గ్రహించట్లేదు. పవన్ కల్యాణ్‌కు వచ్చిన మెజారిటీ ఎంత? జగన్‌కు వచ్చింది ఎంత? సీఎం డిప్యూటీ సీఎంపై జగన్‌వి దిగజారుడు మాటలు, గతంలో లేని విధంగా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుందని ఎన్నికల ముందు చెప్పారు. ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకున్నాం. గత ప్రభుత్వం విధ్వంసం వల్ల ఆదాయం పడిపోయింది. గాడి తప్పిన రాష్ట్రాన్ని సరైన మార్గంలో పెడుతున్నాం అని లోకేశ్ వివరించారు. జగన్‌కు చట్టాలు ఉల్లంఘించడం అలవాటు కాబట్టి మేము కూడా చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని అంటున్నారు. ఎమ్మెల్యేగా గెలవకుండా సభకు వస్తా అన్నట్టుగా వితండవాదం ఉంది. ఎమ్మెల్యే ఎన్నికల్లో కూటమి మెజారిటీకి భయపడి హడావుడి బెంగళూరు నుంచి వచ్చి ప్రెస్‌మీట్ పెట్టి మళ్లీ బెంగళూరురుతిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యారు. జగన్ 40 లక్షల ఉద్యోగాలు ఎవరికి కల్పించారు. ఎక్కడ ఇచ్చారో సమాధానం చెప్పాలి 40 లక్షల ఉద్యోగాల కల్పన జరిగి ఉంటే ఇక నిరుద్యోగ సమస్య ఎక్కడుంది. జగన్ చేసిన విధ్వంసం వల్ల పడిపోయిన రాష్ట్ర ఆదాయన్ని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నాం. సజ్జల స్క్రిప్ట్ పంపిస్తుంటే మండలిలో అది చదవటం తప్ప బొత్స చేతుల్లో ఏముంది. మూడు రాజధానులపై జగన్ స్టాండ్ ఏంటో బొత్స ఏం చెప్పగలరు అని ఆక్షేపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితంతో జగన్ కు భయం పట్టుకుంది. హడావుడిగా బెంగళూరు నుంచి హెలికాప్టర్ లో వచ్చారు. జగన్ రెండు రోజుల్లో మళ్లీ బెంగళూరు వెళ్లిపోతారు. డిప్యూటీ సీఎం పవన్ ను కించపరిచేలా జగన్ మాట్లాడారు. పవన్ కల్యాణ్ జోలికి వస్తే ఊరుకునేది లేదని పవన్ హెచ్చరించారు. గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలి. సొంత కార్యకర్తలను కూడా జగన్ కలవడం లేదు. వైసీపీ హయాంలో ఉద్యోగ కల్పన జరగలేదు. చట్టాన్ని ఉల్లంఘించడం జగన్ కు అలవాటే.. అందుకే ఆయనపై అన్ని కేసులు ఉన్నాయి. బెంగళూరులో కూర్చుని ఇక్కడి ఎన్నికల గురించి మాట్లాడతారు" అంటూ జగన్ పై నారా లోకేశ్ ధ్వజమెత్తారు.

జగన్ కోడి కత్తికి ఎక్కువ, గొడ్డలికి తక్కువ

- మంత్రి నాదెండ్ల మనోహర్

గన్‌పై విమర్శలు గుప్పిస్తున్నజనసేన నేత,మంత్రి నాదెండ్ల మనోహర్,ఆ పార్టీ ఎంఎల్ఎలు

విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి: మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయి ప్రజాస్వామ్య విరుద్ధంగా చేసిన వ్యాఖ్యలను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. వై నాట్ 175 కాస్త 11కి పడిపోయి ఆ అక్కసుతో మతిస్థిమితం కోల్పోయారన్నారు. "ఓటమిని జీర్ణించుకోలేని స్థితిలో నోరుంది కదా అని ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు. మేమూ అనగలమన్నారు. జగన్ కోడి కత్తికి ఎక్కువ, గొడ్డలికి తక్కువ అని. ప్రజా జీవితంలో ఉండి ఒక్క రూపాయి కూడా సాటివారికి ఖర్చు చేయని జగన్ కు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత లేదు. అధికారంలో ఉండగా వర్క్ ఫ్రం హోం ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న జగన్ ఇప్పుడు వర్క్ ఫ్రం బెంగళూరు శాసన సభ్యుడయ్యారు. ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసమైనా శాసన సభకు వచ్చి మాట్లాడాలి కదా? అని నిలదీశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు నూటికి నూరు శాతం అమలు చేస్తుందని.. మీలా బటన్లు నొక్కామని మోసం చేయదని అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద జనసేన పార్టీ శాసన సభ్యులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... "జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేత హోదా కావాలి అని డిమాండ్ చేయడం ఎంత హాస్యాస్పదమో గౌరవ సభాపతి గారు ప్రజలందరికీ అర్థం అయ్యే విధంగా తెలియపర్చారు. అయితే జగన్ నోరుంది కదా అని కనీసం ఇంగితం లేకుండా మాట్లాడుతున్నారు. పవన్ కళ్యాణ్ పై జగన్ చేసిన వ్యాఖ్యలు అందర్నీ బాధించాయి. పవన్ కళ్యాణ్ ప్రజలు ఏం తీర్పు ఇచ్చారో అదే విషయాన్ని చెప్పారు. మీకు ప్రతిపక్ష హోదా రాదు. అది డిమాండ్ చేసే స్థాయిలో లేరు. మన స్థానం ఏంటో అంతిమంగా నిర్ణయించేది ప్రజలే. ప్రతిపక్ష హోదాను మీరు డిమాండ్ చేయలేరు. ఐదేళ్లు దాని గురించి మర్చిపోండి. శాసన సభకు వచ్చి చర్చల్లో పాల్గొని మీకు ఓట్లు వేసిన ప్రజల సమస్యల మీద మాట్లాడమని పవన్ కళ్యాణ్ సూచించారు. వైసీపీకి వచ్చిన 39 శాతం ఓట్ షేర్ వచ్చిందన్న ప్రస్తావన వచ్చినప్పుడు ఆ సంస్కృతి దేశంలో లేదు. జర్మనీ లాంటి దేశంలో అవకాశం ఉంటుంది కాబట్టి అది కోరుకుంటే జర్మనీకి వెళ్లి పోటీ చేయమని తెలియచెప్పారు. వైసీపీ ఒక తాడూ బొంగరం లేని పార్టీ. ఒక సభ ఏర్పాటు చేసి తనకు తానుగా ఆ పార్టీకి జీవిత కాల అధ్యక్షుడిగా ప్రకటించుకున్నాడు. కేంద్ర ఎన్నికల సంఘం దాన్ని ఖండించింది. చురకలు కూడా వేసింది. జగన్ కనీసం ఇంగిత జ్ఞానం లేని వ్యక్తి. రూల్స్ పాటించని వ్యక్తి. తన పార్టీకి అధ్యక్షుడు ఎవరో తేల్చుకోలేని పరిస్థితుల్లో జగన్ పవన్ కళ్యాణ్ పై చేస్తున్న వ్యాఖ్యలు విచిత్రంగా అనిపిస్తున్నాయి. పవన్ కళ్యాణ్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా ప్రభుత్వంలో ఒకలా ప్రవర్తించే వ్యక్తి కాదు. జగన్ రెడ్డి పాలనలో కౌలు రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతుంటే వారి కుటుంబాలను ఆదుకునేందుకు స్వయంగా రూ. 5 కోట్ల విరాళం ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతు భరోసా సభలు నిర్వహించి ఒక్కొ కుటుంబానికి రూ. లక్ష చొప్పున సాయం అందించారు. చివరికి నీ సొంత నియోజకవర్గం పులివెందుల ప్రాంతానికి చెందిన 24మంది రైతులకు కూడా పవన్ కల్యాణ్ ం అండగా నిలిచారు.

స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమావేశం

- 18 నుంచి 20 వరకు ఎమ్మెల్యేలకు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు

విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడుతో ఆయన చాంబర్‌లో క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు, ఎండి గిరీషాలు గార్లు గౌరవ స్పీకర్ సమావేశమయ్యారు. ఈ 18 నుంచి 20 వరకు ఎమ్మెల్యేలకు ప్రత్యేక క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఏపీ స్పీకరు అయ్యన్న పాత్రుడు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు, ఎండి గిరీషాలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్పీకరు మాట్లాడుతూ శాసనసభ్యుల కోసం క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలనే ఉద్దేశంతో పాత సంప్రదాయాన్ని పునరుద్ధరించనున్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ పోటీలు రాజకీయ ఒత్తిడిని తగ్గించడంతో పాటు సభ్యుల్లో స్నేహభావాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడతాయన్నారు. పురుష ఎమ్మెల్యేల కోసం క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలు, మహిళా ఎమ్మెల్యేల కోసం బ్యాడ్మింటన్, త్రో బాల్, టెన్నీ కాయిట్, టగ్ ఆఫ్ వార్, వంద మీటర్ల పరుగు పందెం వంటి క్రీడలను ప్రవేశపెట్టనున్నారు. అలాగే, పాటలు, నాటకాలు, స్కిట్లు, నృత్యం, సోలో అభినయం వంటి సాంస్కృతిక కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. మార్చి 20న సీఎం చంద్రబాబు గారి చేతుల మీదుగా బహుమతుల ప్రదానంఈ పోటీలు ఉత్సాహభరితంగా సాగాలని, ప్రతి ఒక్క ఎమ్మెల్యే ప్రోత్సాహంగా పాల్గొనాలని గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు కోరారు. ఈ కార్యక్రమాల ముగింపు సందర్భంగా మార్చి 20న రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో, విప్ గణబాబు గారు, శాసనసభ్యులు కె ఎస్ ఎన్ ఎస్ రాజు గారు, ఆదిరెడ్డి శ్రీనివాస్ గారు పాల్గొన్నారు.

ప్రేమించిన నేరానికి ప్రాణం తీశాడు! కన్న కూతురని చూడకుండ కడతేర్చాడు

గుంతకల్లు, మార్చి 5 ప్రభాతవార్త కూతురి ప్రేమను సహించలేని ఓ తండ్రి కసాయిగా మారాడు. ప్రేమించిన నేరానికి ప్రాణం తీశాడు. పేగు బంధాన్ని సైతం మరిచి కన్న కూతురని చూడకుండ కడచేర్చాడు. మృతదేహాన్ని పట్టణ శివారు ప్రాంతానికి తీసుకెళ్లి పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ అమానవీయ ఘటన బుధవారం గుంతకల్లులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు.. పట్టణంలోని తిలక్ నగర్ కు చెందిన రామాంజనేయులు, పుణ్యవతి దంపతులకు నలుగురు కూతుళ్లు. ముగ్గురికి పెళ్లిళ్లు కాగా, ఆఖరి అమ్మాయి భారతి కర్నూలు లో డిగ్రీ రెండో ఏడాది చదువుతోంది. పట్టణానికి చెందిన ఓ యువకుడిని గత కొన్నేళ్లు గా ప్రేమిస్తోంది. ఈ విషయం ఇరువురి కుటుంబాలకు ఇష్టం లేక ఎవరి పిల్లలను వారి హద్దుల్లో ఉంచుకోవాలని నిబంధనలు పెట్టుకున్నారు. అయితే ప్రేమికులు మాత్రం ఒకరిని విడిచి ఒకరు ఉండలేకపోయారు. దీన్ని సహించలేని తండ్రి మార్చి 1న కూతురిని చంపేశాడు. ఎవరికి అనుమానం రాకుండా మృతదేహాన్ని పట్టణ శివారులోని తిక్కస్వామి దర్గా ప్రాంతానికి తీసికెళ్లి పెట్రోల్ పోసి నిప్పంటించాడు.

ఐటీబీ బెర్లిన్ 2025 సదస్సులో కందుల దుర్గేష్

ప్రపంచపర్యాటకులు చూడాల్సిన సుందర ప్రదేశం ఎపి

- రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్

విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి: చారిత్రక వారసత్వ సంపద, సుందరమైన తీర ప్రాంత సమ్మేళనంతో కూడిన ఏపీ పర్యాటకులకు అనుకూలమని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు యూరోపియన్, ప్రపంచ పర్యాటకులు చూడాల్సిన ప్రాంతమన్నారుజ. జర్మనీలో రెండవ రోజున దుర్గేష్ పర్యటన కొనసాగుతుంది. ఈ సందర్భంగా పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పర్యటపలువురు పెట్టుబడిదారులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వారికి ఏపీ పర్యాటకాభివృద్ధి అవకాశాలు, వనరులు వివరించారు. ఏపీ పర్యాటక రంగంలో ఉన్న పెట్టుబడి అవకాశాలపై మంత్రి దుర్గేష్ఐటీబీ బెర్లిన్ 2025 సదస్సుకు హాజరుకావడం సంతోషంగా ఉందన్న మంత్రి దుర్గేష్వరల్డ్ మీడియా ప్రతినిధులకు వివరించారు. అంతర్జాతీయ పర్యాటక పెట్టు బడులకు గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దేందుకు బెర్లిన్ సదస్సు ఉఁ కరిస్తుందని భావిస్తున్నామన్న మంత్రి దుర్గేష్దక్షిణ భారతదేశ పర్యాటకానికి ఏపీ ముఖద్వారమని పేర్కొన్న మంత్రి దుర్గేష్ఏపీలో దాదాపు 1000 కి.మీల సుదీర్ఘ విశాల సముద్రతీరం, అందమైన బీచ్ లు, ఎత్తైన హిల్ ప్రదేశాలు, ప్రకృతి రమణీయ ప్రాంతాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నాయన్న మంత్రి దుర్గేష్సాహస పర్యాటకం, మంత్రి దుర్గేష్ఏపీలో ప్రపంచ ప్రఖ్యాత తిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉందని, అత్యధిక పర్యాటకులు సందర్శించిన ప్రదేశంగా నిలిచిందని తెలిపిన మంత్రి దుర్గేష్ఏపీలో అమరావతి, నాగార్జున కొండ లాంటి బుద్ధిజానికి ప్రతీకగా నిలిచిన అనేక ప్రదేశాలున్నాయని పేర్కొన్న మంత్రి దుర్గేష్ప్రపంచ పర్యాటకుల గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దేందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారని తెలిపిన మంత్రి దుర్గేష్అంతర్జాతీయ మౌలిక వసతుల కల్పన, సుస్థిర వృద్ధిరేటు, యువతకు ఉపాధి కల్పన, స్థానిక జన సమూహాల భాగస్వామ్యంతో పర్యాటకం అభివృద్ధి, అంతర్జాతీయ పెట్టుబడులపై దృష్టి సారించామన్న మంత్రి దుర్గేష్ఏపీలో రుషికొండ, రామకృష్ణ, మైపాడు, సూర్యలంక తదితర అందమైన బీచ్ లున్నాయని వివరించిన మంత్రి దుర్గేష్లగ్జరీ రిసార్ట్స్, వెల్ నెస్ కేంద్రాలు, సాహస, ఎకో పర్యాటక అభివృద్ధికి ఏపీలో అద్భుతమైన వనరులున్నాయన్న మంత్రి దుర్గేష్గ్రామీణ పర్యాటకాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించామని తెలిపారు. గిరిజనుల జీవన విధానానికి కళ్లకు కట్టినట్లు చూపించే అరకు వ్యాలీ ప్రధాన పర్యాటక కేంద్రంగా ఉందని తెలిపారు. ఐటీబీ బెర్లిన్ 2025 సదస్సుకు ఏపీ ప్రభుత్వ ప్రతినిధిగా హాజరుకావడం సంతోషంగా ఉందన్నారు. స్థిరమైన, సాంకేతికత ఆధారిత పర్యాటక అభివృద్ధికి అపారమైన సామర్థంతో అభివృద్ధి చెందుతున్న పర్యాటక కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను హైలైట్ చేశారు. అంతర్జాతీయ పర్యాటకులకు కీలకమైన ఆకర్షణలుగా ఉన్న1000 కి.మీల సుదీర్ఘ విశాల సముద్రతీరం, అందమైన బీచ్ లు, ఎత్తైన హిల్ ప్రదేశాలు, విభిన్న ప్రకృతి రమణీయ ప్రాంతాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, చారిత్రాత్మక కట్టడాలు ఉన్నాయి.

విఆర్‌ఒకు సచివాలయ బాధ్యతలు మాత్రమే కేటాయించాలి

విజయవాడ, మార్చి 5, ప్రభాతవార్త : ఒక విఆర్‌ఓకు ఒక సచివాలయ బాధ్యతలు మాత్రమే అప్పగించాలని, ప్రస్తుతం వున్న ఒక పంచాయితీ సెక్రటరీ, ఒక డిజిటల్ అసిస్టెంట్, ఒక వెల్ఫేర్ అసిస్టెంట్, ఒక మహిళా పోలీస్‌ను అలాగే వుంచాలని ఏపి విఆర్‌ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. గత ప్రభుత్వం సచివాలయాలలోనే విఆర్‌ఓలు వుండాలని నిర్ణయం తీసుకుని అమలు చేశారని, ఇప్పటి కూటమి ప్రభుత్వం గ్రామవార్డు సచివాలయాల రేషనలైజేషన్ పేరుతో రెండు/మూడు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్‌గా విభజించడం వల్ల తమపై పనిభారం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రెవెన్యూ, ఇతర శాఖల విధులు నిర్వహిస్తు ఇబ్బంది పడుతుంటే రెండు/మూడు సచివాలయాలు విఆర్‌వోలకు అప్పగిస్తే రెవెన్యూ వ్యవస్థ మూలన పడే పరిస్థితి వస్తుందన్నారు. టైంతో సంబంధం లేకుండా పనిచేసే తమపై పనిఒత్తిడి పెంచవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రిని, రెవెన్యూమంత్రిని, గ్రామవార్డు సచివాలయ మంత్రిని కోరారు. రేషనలైజ్ చేసే ముందు మిగిలిపోయిన 7500 మంది విఆర్‌ఓలకు రెవెన్యూ శాఖకు సంబంధిత శాఖల్లో సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లతో భర్తి చేయాలని వినతించారు.

భోగాపురం ఎయిర్ పోర్ట్‌కు గాజువాక నుంచి ట్రాఫిక్ రద్దీ తగ్గింపు: మంత్రి నారాయణ

విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో భారీ నగరాలు ఉన్న విజయవాడ, విశాఖలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రభుత్వం కీలక కార్యచరణ చేపట్టిందని ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణ ప్రతిపాదన, స్టలసేకరణ, అంచనా, ఇతరంశాలుపై ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకున్నారు. కొత్త రోడ్ల నిర్మాణంపై అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు, జీరో అవర్‌లో శాసనసభ్యుల సమాధానం ఇచ్చిన మంత్రి నారాయణ. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానం ఇస్తూ విశాఖలో భోగాపురం ఎయిర్ పోర్ట్ కు వెళ్లేందుకు ట్రాఫిక్ రద్దీ తగ్గింపునకు మెట్రో తో పాటు కొత్త రోడ్ల ప్రతిపాదనలున్నాయి. ట్రాఫిక్ నివారణకు విశాఖ మెట్రో ప్రతిపాదన ఉంది. గాజువాక నుంచి భోగాపురం వరకూ మద్దిలపాలెం, మధురవాడ మీదుగా 34.6 కిలోమీటర్లు మెట్రో నిర్మాణం. మెట్రో ప్రతిపాదనలు కేంద్రానికి పంపించాం... కేంద్రం నుంచి ఖచ్చితంగా ఆమోదం పొందేలా చూస్తాం. ఆమోదం రాగానే పనులు ప్రారంభిస్తాం. విశాఖలో మెట్రో రైలు వస్తే ట్రాఫిక్ కొంతమేర తగ్గుతుంది. కానీ మెట్రో ప్రాజెక్ట్ పూర్తికి నాలుగేళ్లు పడుతుంది. ఏహెచ్ 45 రోడ్డుపై ట్రాఫిక్ తగ్గించడానికి 15 అంతర్గత రోడ్లు ఏడాదిన్నరలోగా పూర్తయ్యేలా అధికారులను ఆదేశించాను. పాత హైవే ఏహెచ్ 47 నుంచి ఎన్ హెచ్ 16 కు ఆరు రోడ్లు ప్రతిపాదన ఉంది. విశాఖలోని ఎమ్మెల్యేలు, అధికారులతో మీటింగ్ పెట్టాలని మంత్రిని స్పీకర్ కోరారు. ఆయన సూచించినట వారమే మీటింగ్ పెడతానని మంత్రి నారాయణ సభలో చెప్పారు.

రాష్ట్రంలో అంతర్యుద్ధం రాబోతోంది:

మాజీ ఎంపి గోరంట్ల మాధవ్

అనంతపురం, మార్చి 5, (ప్రభాతవార్త బ్యూరో) రాష్ట్రంలో వైసిపి వారిని కూటమి ప్రభుత్వం వేధిస్తోందని కూర్చుంటే కేసు లేస్తే కేసు పెడుతోందని హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అరాచకాలను కొనసాగిస్తే అంతర్యుద్ధం రావడం ఖాయం అన్నారు. బుధవారం అనంతపురంలో విలేఖలతో ఆయన మాట్లాడారు.. పొక్సో కేసులో హాజరయ్యేందుకు విజయవాడకు తన అనుచరులతో బయలుదేరి పోతూ విలేకరులతో మాట్లాడారు. చట్టాన్ని గౌరవిస్తానని, చట్టం పరిధిలో కేసు విచారణకు తప్పక హాజరవుతారని మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వెల్లడించారు.. విజయవాడకు బయలుదేరి ముందుగా మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ఇంటి వద్ద హంగామా చోటు చేసుకుంది. మాజీ ఎంపీ రంగయ్య, తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తదితరులు మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ఇంటి వద్దకు వెళ్లి వచ్చి కలిసి వెళ్ళారు.. వలు వాహనాల్లో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ విజయవాడకు బయలుదేరినప్పటికీ కర్నూలు జిల్లా రుద్రవరం , కర్నూల్ లో బుధవారం ఉండిపోయినట్లు తెలియ వచ్చింది.. గురువారం ఉదయం అక్కడి నుంచి విజయవాడకు బయల్దేరే అవకాశం కనిపిస్తోంది.. ఒక ఫోక్సో కేసులో అమ్మాయి పేరు బహిర్గతం చేరాదనే నిబంధన ఉన్నప్పటికీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ నిబంధన ఉల్లంఘించారని మహిళా నేత వాసిరెడ్డి పద్మ ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే.. ఆ కేసు విషయంలో ఇటీవల పోలీసులు గోరంట్ల మాధవి ఇంటి వద్దకు వచ్చి నోటీసులు అందజేశారు.

ఎమ్మెల్యేకు సైబర్ నేరగాళ్ల బెదరింపులు

నకిరేకల్, ప్రభాతవార్త మార్చి 5: సైబర్ నేరగాళ్ల దాడులు రోజు రోజుకి దాడులు శృతిమించి పోతున్నాయి. సైబర్ నేరగాళ్లపై ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు అలెర్ట్ చేస్తూ ప్రమాదాలు అనేక మార్గాలలో ప్రచారం చేస్తున్నప్పటికీ ఏదో మార్గంలో సైబర్ నేరగాళ్లు తమ దాడులు మరింత ముమ్మరం చేస్తున్నారు కు సంబంధించిన వీడియో ఒకటి సాక్షాత్తు నల్గొండజిల్లా నకిరేకల్ శాసనసభ్యులు వీరే శంకి న్యూడ్‌కాల్స్‌తో సైబర్ నేరగాళ్లు అటాక్ చేసిన సంఘటన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోషల్ మీడి యా అకౌంట్లో నుండి ఫోటోలను సేకరిస్తారు.

గోదావరి, కృష్ణ,పెన్నా డెల్టాల ఆధునీకరణతోనే ముంపునకు పరిష్కారం:మంత్రి నిమ్మల రామానాయుడు

విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి: ఏనాడో బ్రిటిష్ కాలంలో ఏర్పాటైన రాష్ట్రంలోని డెల్టాల ఆధునీకరణ ద్వారానే రాష్ట్రంలోని జల వనరులను సద్వినియోగం చేసుకోగలమని ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఇలా చేయడం వలన ముంపు సమస్యలను పరిష్కరించుకోగలమని చెప్పారు. కాలువల్లో కలుపు, ఆక్రమణలు, శివారు భూములకు నీరు అందకపోవడం, పైనున్న భూములు ముంపుకు గురవటం వంటి సమస్యలను బుధవారం నాటి అసెంబ్లీ సమావేశంలో పలువురు సభ్యులు ప్రస్తావించిన ప్రశ్నలకు మంత్రి రామానాయుడు సుస్పష్టమైన సమాధానం ఇచ్చారు. కృష్ణ, గోదావరి బేసిన్లలోని మురుగు కాలువలు, పంట కాలువలు ఇంచుమించు అన్ని కూడా కొల్లేరు లోకే వస్తున్నాయి. ఈ నీరంతా కూడా ఉప్పుటేరు ద్వారా సముద్రంలోకి కలవాల్సి ఉంది. అయితే కాలువలు ఆక్రమణలతో కుంచించుకుపోవడం, కలుపు మొక్కలతో నిండిపోవడం వంటి కారణాలు మూలంగా ప్రవాహం ముందుకు సాగటం లేదు. అందువల్ల కృష్ణ గోదావరి, కొల్లేరు బేసిన్ల లోనే కాకుండా రాష్ట్రంలోని అన్ని డెల్టాల పరిధిలో కాలువలు, డ్రైన్లు డ్రెజ్జింగ్ చేయాల్సిన అవసరం ఉంది. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా సలహా ఇచ్చినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేయమని కూడా ఆయన తమకు సూచించారు. కాలువల్లో కలుపు తొలగింపు, లాకులు, షట్టర్లు డోర్లు మరమ్మత్తు పనులు, గ్రీజు పెట్టడం వంటి పనుల నిర్వహణకు సంబంధించి ప్రతి ఏటా మార్చిలో ప్రతిపాదనలు తయారు చేయడం, ఏప్రిల్ లో టెండర్లు పిలవడం, మే నెలలో పనులు చేయటం అనాదిగా వస్తున్న సాంప్రదాయం. దీనిని గత జగన్ ప్రభుత్వం గాలికి వదిలేసింది. ఓ అండ్ ఎం పనులు అంటే ఏంటో వాళ్ళకి అర్థం కాని దుస్థితి లోకి వెళ్ళిపోయారు. అలాగే నీటిపారుదల వ్యవస్థ నిర్వహణలో లష్కర్ల పాత్ర చాలా కీలకం. ఒకప్పుడు ఎనిమిది వేల మంది ఉండే లష్కర్లు నేడు 600 మంది కి చేరిపోయారంటే జగన్ అరాచక పాలనకు అద్దం పడుతుంది. నేడు లాకులు షట్టర్లు ఎత్తాలన్నా దింపాలన్నా, లాకుల్లో గ్రీజ్ పెట్టాలన్నా ఆ పనులు ఏఇలు చేయాల్సి వస్తుంది. ప్రతి కిలోమీటర్ కాలువకు ఒక లస్కర్ ఉండాలనే పాత సాంప్రదాయ పద్ధతిని కొనసాగిస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. సాగునీటి సంఘాలతో సత్ఫలితాలు వస్తూనట్లు మంత్రి నిమ్మల రామానాయుడు సభకు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి సంఘాలకు సంబంధించి 60 వేల మంది ఆయకట్టు రైతులకు ప్రాతినిధ్యం కల్పించామన్నారు. వీరంతా ఎక్కడికక్కడ చాలా చురుగ్గా పనిచేస్తూ కాల్వల సమర్థ నిర్వహణకు సాయపడుతున్నారని మంత్రి చెప్పారు. కొన్ని నియోజకవర్గాలలో నీటి సంఘాల చైర్మన్లు, సభ్యులు వాళ్ళ సొంత నిధులతో అత్యవసర పనులు చేసుకోవడం ఎంతో ముదావహ మన్నారు. సాగునీటి సంఘాల గొప్ప వ్యవస్థను జగన్ ప్రభుత్వం గత ఐదేళ్లలో నీరు కార్చింది అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు యుద్ధ ప్రాతిపదికన సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించి నీటిపారుదల రంగంలో రైతులకు భాగస్వామ్యం కల్పించామని మంత్రి స్పష్టం చేశారు. ఓ అండ్ ఎం పనులు కాంట్రాక్టర్లకు అప్పగించడం వల్ల అనేక అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్య

6-3Pg5.qxd:6-3Pg5.qxd 1/1/02 5:50 AM Page 1

భూమి మీదికి ఎప్పుడు వస్తామో చెప్పలేం

అంతరిక్షంనుంచి సునీత, విల్మోర్‌లు వెల్లడి

న్యూయార్క్, మార్చి 5: రోదసిలోకి మూడోసారి వెళ్లిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ సుమారు తొమ్మిదినెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయారు. ఆమెతోపాటు వెళ్లిన బచ్‌విల్మోర్‌కూడా అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. అలాగే వారిని భూమిపైకి తెచ్చేందుకు బైడెన్‌ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నంచేయలేదని, దాంతో వ్యోమగాములు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తోందని గతంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా వ్యాఖ్యలుచేసారు. మేం భూమిమీదకు తిరిగి వచ్చే విషయంలో నెలకొన్న అనిశ్చితి చాలా కష్టమైన అంశం అని అంతరిక్ష కేంద్రంనుంచి సునీత మీడియాతో మాట్లాడారు. సుదీర్ఘంగా తాము అంతరిక్షంలో ఉండిపోవడం వల్ల వ్యక్తం అవుతున్న ఆందోళనలను తోసి పుచ్చినప్పటికీ భూమిపై ఉన్న ప్రజలపై ఈ ప్రభావం ఉంటుందని విలియమ్స్, విల్మోర్‌లు అంగీకరించారు. 2030లో అంతరిక్షకేంద్రం జీవితకాలం పూర్తయిన తర్వాత నాసా అంతర్జాతీయ భాగస్వామ్యదేశాలు దాన్ని కక్ష్యనుంచి వేరుచేస్తాయి. అప్పటికంటే ముందే ఐఎస్ఎస్‌ను రిటైర్‌చేయాలని మస్క్‌ప్రతిపాదించారు. ఇపుడు అత్యున్నత దశలోఉన్నాం విషమించడానికి సరైన సమయంకాదని భావిస్తున్నట్లు సునీత అన్నారు. ఐఎస్ఎస్‌లో చిక్కుకుపోయినవారిని బైడెన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్న వ్యాఖ్యలపై విల్మోర్ మాట్లాడుతూ రాజకీయ సంబంధమైన వ్యాఖ్యలని అవి జీవితంలో ఒక భాగమని ఈ వ్యవహారంలో రాజకీయాలకు ఎంతమాత్రం జోక్యంలేదని ఆయన అన్నారు. అందరికీ ట్రంప్, మస్క్‌పట్ల గౌరవం ఉంది, మేం మాదేశానికి మా నాయకులకు మద్దతిస్తాం. వారికి మా కృతజ్ఞత లని అన్నారు. 2024జూన్ ఐదున ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక స్టార్‌లైనర్‌లో వారు ఎస్ఎస్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. ప్రణాళికప్రకారం ఐఎస్ఎస్‌లో ఉన్న వ్యోమగాములు సునీతా విలియమ్స్ బచ్ విల్మోర్‌లు వారం రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. కానీ ఇప్పటికీ అంతరిక్షంలోనే కొనసాగుతుండటంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వీరిద్దరినీ తీసుకురావాలంటే ముందుకొందరిని ఐఎస్ఎస్‌కు పంపించాలి.

ఈప్రయోగం చేపేట్టందుకు స్పేస్ ఎక్స్ సమయం కావాలనడంతో ఆలశ్యం జరిగిం దని అధికారులు తెలిపారు. ఇక సునీత విలియమ్స్,విల్మోర్‌లు కొన్నిరోజులక్రితం స్పేస్ ఎక్స్‌నుంచి మీడియాతో మాట్లాడారు. తమకోసం మార్చి 12న స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ10 అంతరిక్ష నౌకవస్తుందని, నౌకలో కొత్తగా ఐఎస్ఎస్‌లోకి వచ్చే వ్యోమగాములు తమ బాధ్యతలు తీసుకుంటారని మార్చి 19న అదే నౌకలో తిరిగిభూమికి వస్తామని తెలిపారు,

యుఎస్ సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌గా

13 యేళ్ల బాలుడు!

వాషింగ్టన్, మార్చి 5: అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ సంయుక్త సమావేశంలోప్రసంగించిన డొనాల్డ్‌ట్రంప్ అందరినీ ఆశ్చర్యపరిచారు. యుఎస్ సీక్రెట్‌సర్వీస్ ఏజెంట్‌గా 13 ఏళ్ల బాలుడిని నియమించి ట్రంప్ విస్మయానికి గురిచేసాడు. కొన్నేళ్లపాటు క్యాన్సర్‌తో పోరాడి మహమ్మారిని జయించిన ఆ టెక్సాస్ కుర్రాడి కథను అధ్యక్షుడు పంచుకున్నారు. 13 ఏళ్ల డీజే డేనియల్ ఇపుడు మన గ్యాలరీలో కూర్చున్నాడు. 2018లో ఈ బాలుడు అరుదైన కేన్సర్ వ్యాధిబారిన పడ్డాడు. కేవలం ఐదునెలలు మాత్రమే బతుకుతాడని అప్పట్లో వైద్యులు తేల్చారు. కానీ డేనియల్ కుంగిపోలేదు. ఎన్ని కష్టాలు ఎదురైనా వ్యాధితో ధైర్యంగా పోరాడాడు. పోలీస్ అధికారి కావాలన్న ఆతడి కలను ఎన్నడూ వదులుకోలేదు. అందుకే ఇప్పుడు మేం ఆతడికి గొప్ప గౌరవం ఇవ్వబోతున్నాం. యుఎస్ సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌గా ఆబాలుడిని తీసుకోవాలని ఆసంస్థ డైరెక్టర్ సీన్ కారన్‌ను కోరుతున్నట్లు ట్రంప్ ప్రకటించారు. రిపబ్లికన్ సభ్యులంతా లేచి నిలబడి చప్పట్లతో బాలుడిని అభినందించారు. చాలామంది డెమొక్రాట్ సభ్యులు కూడా ఈ నిర్ణయానికి మద్దతివ్వడం విశేషం. ట్రంప్ మాటలు వినగానే డేనియల్ తండ్రిని ఆతడిని ఎత్తుకుని సభలో చూపించారు. సీక్రెట్‌సర్వీస్ డైరెక్టర్ కారన్ బాలుడి దగ్గరకు వెళ్లి అధికారిక ఐడి కార్డును అందచేసారు. ఆ ఐడిని చూసుకుని డేనియల్ మురిసిపోయాడు. అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

రాహుల్ గాంధీకి రూ.200 జరిమానా

లక్నో, మార్చి 5: కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీకి ఉత్తరప్రదేశ్‌లోని న్యాయస్థానం రూ.200 జరిమానా విధించింది. పదేపదే విచారణకు గైర్హాజరవుతున్న నేపథ్యంలో ఈనిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 14న తదుపరి విచారణకు హాజరుకాకుంటే మాత్రం తీవ్రచర్య లుంటాయని రాహుల్‌గాంధీని హెచ్చరించింది. మహారాష్ట్రలో 2022లోమీడియా సమావేశంలో మాట్లాడిన రాహుల్‌గాంధీ వీర్‌సావర్కర్ బ్రిటిష్ సేవకుడని, వారినుంచి పింఛన్‌కూడా తీసుకున్నారన్నారు. ఈ వ్యాఖ్యలు స్వాతంత్ర్య సమర యోదుడైన వీర్‌సావర్కర్‌ను కించపరిచేవిధంగా ఉన్నాయని ఆరోపిస్తూ నృపేంద్ర పాండే అనే వ్యక్తి యూపీ కోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా రాహుల్ వ్యాఖ్యలున్నాయయని అందులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌కు సంబందించి తాజాగా మరోసారి విచారణ జరిగింది. రాహుల్‌గాంధీ తరపున న్యాయవాది ప్రన్షు అగర్వాల్ హాజరయి ప్రస్తుతం లోక్‌సభలో ప్రతిపక్షనేతగా ఉన్న రాహుల్‌గాంధీ బిజీగా ఉన్నారని, వ్యక్తిగత హాజరుకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. పదేపదే విచారణకు గైర్హాజరవుతున్న క్రమంలో ఆయనకు రూ.200 జరిమానా విధించిన అప్పర్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం తదుపరి విచారణకు రాహుల్ విధిగా హాజరుకావాలని ఆదేశించింది. లేకుంటే నాన్‌బెయిలబుల్ వారంట్ జారీ చేస్తామని హెచ్చరించింది.

'కుంభ్'లో పడవ నడిపి

రూ. 30 కోట్లు సంపాదన

విపక్షాల విమర్శలపై స్పందించిన సిఎం ఆదిత్యనాథ్

లక్నో, మార్చి 5: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా ఘనంగా ముగిసింది. అయితే దీని నిర్వహణపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గట్టిగా బదులిచ్చారు. కుంభమేళా వల్ల ఎంతోమంది ఆర్థికంగా లాభపడ్డారని తెలిపారు. ఓ కుటుంబం 130 పడవలు నడిపిస్తూ ఏకంగా దాదాపు రూ.30 కోట్లు ఆర్జించిందని తెలిపారు. రాష్ట్రబడ్జెట్ సమావేశాలసందర్భంగా యోగి ఆదిత్యనాథ్ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ప్రయాగ్‌రాజ్‌లో పడవలు నడిపేవారు దోపిడీకి గురయ్యారని సమాజ్‌వాది పార్టీ చేసిన ఆరోపణలపై సిఎం సభలో స్పందించారు. 'పడవ నడిపే ఓ వ్యక్తి విజయగాథను నేను పంచుకోవాలని అనుకుంటున్నా. అతడి కుటుంబానికి 130 పడవలు ఉన్నాయి. కుంభమేళా సమయంలో ఒక్కో పడవతో రోజుకు రూ.50 వేల నుంచి రూ.52 వేల వరకు సంపాదించారు. అంటే 45 రోజులకు ఒక్కో పడవతో దాదాపు రూ.23 లక్షల చొప్పున ఆదాయం సమకూరింది. అలా మొత్తంగా 130 పడవలతో రూ.30 కోట్లు ఆర్జించారు అని యోగి వివరించారు. ఈ మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి కోట్లాది మంది భక్తులు ప్రయాగ్‌రాజ్ చేరుకుని త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారని సిఎం తెలిపారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా కుంభమేళా నిర్వహించాలని పేర్కొన్నారు. 45 రోజుల్లో ఒక్క నేరం కూడాచోటు చేసుకోలేదని వ్యాఖ్యానించారు. కుంభమేళా నిర్వహణ కోసం

రూ.7500 కోట్ల పెట్టుబడులు పెట్టగా దాదాపు రూ.3లక్షల కోట్ల వ్యాపారం జరిగిందని వెల్లడించారు. హోటల్ పరిశ్రమకు రూ.40 వేల కోట్లు, ఆహారం, ఇతర నిత్యావసరాల రంగానికి రూ.33 వేల కోట్లు, రవాణాకు రూ.1.5 లక్షల కోట్ల మేర ఆదాయం లభించిందన్నారు. ఆర్థికంగా చూస్తే కుంభమేళా నిర్వహణ ఈ ఏడాది దేశ జిడిపి 6.5 శాతం వృద్ధికి ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు మహా కుంభమేళా జరిగిన సంగతి తెలిసిందే.

తమిళనాడులోని కేంద్ర కార్యాలయాల నుంచి

హిందీని తొలగించండి

సిఎం స్టాలిన్ డిమాండ్

చెన్నై, మార్చి 5: కేంద్రం, తమిళనాడు రాష్ట్రాల మధ్య జాతీయ విద్యావిధానం అమలు విషయంలో నెలకొన్న వివాదం కొనసాగుతూనే ఉంది. త్రిభాషా విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మరోసారి కేంద్రంపై విరుచుకుపడ్డారు. తమిళనాడులోని అన్ని కేంద్ర కార్యాలయాల నుంచి హిందీని తొలగించాలన్నారు. తమిళంపై ప్రేమ ఉంటే చేతల్లో చూపించాలన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీకి తమిళం అంటే అపారమైన ప్రేమ అని బిజెపి చెబుతోంది. అదే నిజమైతే దాన్ని ఆయన చేతల్లో చూపించడం లేదు. పార్లమెంటులో సెంగోల్‌ను ఏర్పాటు చేయడం కంటే రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాల నుంచి హిందీని తొలగిస్తే బాగుంటుంది. హిందీకి బదులుగా తమిళాన్ని అధికార భాషగా చేసి మరిన్ని నిధులు కేటాయించండి. కేంద్ర బడ్జెట్‌లో తిరుక్కురల్‌ను ఉటంకిస్తే సరిపోదు. రాష్ట్రానికి ప్రత్యేక పథకాలు, సత్వర విపత్తు సహాయ నిధి, కొత్త రైల్వే ప్రాజెక్టులను అందించాలి. రైళ్లకు అంత్యోదయ, తేజస్, వందేభారత్ వంటి పేర్లు పెట్టడం ఆపండి. దానికి బదులు తమిళ పేర్లను పెట్టండి. తమిళభాషపై ప్రేమను మాటల్లో కాకుండా చేతల్లో చూపించండి అని స్టాలిన్ పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై జరిగిన అఖిలపక్ష సమావేశంలో స్టాలిన్ మాట్లాడారు.

1971 జనాభాల లెక్కల ఆధారంగానే విభజన ప్రక్రియ చేపట్టాలని ప్రధాని మోడీని స్టాలిన్ అభ్యర్థించారు. ప్రస్తుత జనాభా ప్రకారం పార్లమెంట్‌లో తాము 12 సీట్లు కోల్పోయి 10 సీట్లు మాత్రమే వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది తమిళ రాజకీయాలపై ప్రత్యక్షంగా దాడి చేయడమేనన్నారు. ఈ చర్య రాష్ట్ర గొంతును నొక్కేస్తుందన్నారు. తాము విభజనకు వ్యతిరేకం కాదని కానీ గత 50 ఏళ్లుగా సామాజిక, ఆర్థిక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసిన తమకు ఇది శిక్ష కాకూడదన్నారు. ఈ సందర్భంగా 2026 జనాభా లెక్కల ఆధారంగా విభజన ప్రక్రియ చేపట్టరాదని అఖిలపక్ష సమావేశం డిమాండ్ చేసింది.

రెండుసార్లు ఫెయిల్ అయిన రాజీవ్ ప్రధాని ఎలా అయ్యారో?

మరోసారి కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టిన మణిశంకర్ అయ్యర్

న్యూఢిల్లీ,మార్చి 5: కాంగ్రెస్ నాయకుడు మణిశంకర్ అయ్యర్ మరోసారి ఆపార్టీని ఇరకాటంలో పెట్టారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అకడమిక్ రికార్డును ఉద్దేశించి కీలకవ్యాఖ్యలుచేసారు. రెండుసార్లు పరీక్షల్లో ఫెయిలయిన ఆయన దేశప్రధాని ఎలా అయ్యారోనని ప్రముఖ మీడియాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రశ్నించారు. రాజీవ్ తానూ కేంబ్రిడ్జి యూనివర్సిటీలో కలిసి చదువుకున్నామని, అప్పటి పరీక్షల్లో ఆయన ఫెయిల్ అయ్యారని మణిశంకర్ చెప్పారు. సహజంగా విశ్వవిద్యాలయం తమ రెప్యుటేషన్‌ను దృష్టిలో ఉంచుకుని అందరినీ ఉత్తీర్ణులను చేయాలనిచూస్తుందని అయితే రాజీవ్ ఫెయిల్ అయ్యారని తెలిపారు. ఆ తర్వాత లండన్‌లోని ఇంపీరియల్ కళాశాలలో కూడా రాజీవ్‌గాంధీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయారన్నారు. రెండుసార్లు పరీక్షల్లో ఫెయిల్ అయి, పైలట్‌గా పనిచేసిన వ్యక్తి దేశ ప్రధాని అవుతారని నేను ఊహించలేదని ఇదెలా సాధ్యం అయిందో అని మణిశంకర్ ఇంటర్వ్యూలో విస్మయం వ్యక్తంచేసారు. కాంగ్రెస్‌లో చిన్ననేతలకు అంత గుర్తింపు ఉండదని రాహుల్‌ప్రియాంక గాంధీలతో తాను ఒకటి రెండుసార్లు మాట్లాడానని ప్రియాంక అప్పుడప్పుడు ఫోన్‌చేసితన క్షేమసమాచారం తెలుసుకుంటారని అన్నారు.అయితే మణిశంకర్ చేసిన వ్యాఖ్యలను బిజెపి నేత అమిత్ మాలవీయ సోషల్‌మీడియా ఎక్స్‌లో షేర్ చేసారు. ఆయనను ముసుగు తొలగించనివ్వండి అంటూ వ్యాఖ్యలుచేసారు.

భద్రత పేరుతో సమాచారహక్కు చట్టాన్ని

బలహీనపరుస్తోన్న కేంద్రం

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ, మార్చి 5: ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. భద్రత పేరుతో సమాచారహక్కు చట్టాన్ని కేంద్రం బలహీనపరుస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే మండిపడ్డారు. దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. ప్రజా హక్కులను కాపాడటం కోసం నియంతృత్వ పాలనపై తమపార్టీ పోరాడుతుందని అవసరమైతే గల్లీ నుంచి పార్లమెంట్ వరకు కాంగ్రెస్ తన గొంతును వినిపిస్తుంది అని స్పష్టంచేశారు. ప్రజా సంక్షేమ పథకాల అంశంలో గోప్యత కంటే సమాచారం అందించడానికే ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలని రాసుకొచ్చారు. దేశంలో బంగారం రుణాలు పెరిగిపోతున్నాయని, ప్రధాని మోడీ సృష్టించిన సంక్షోభంలో దేశ ఆర్థిక వ్యవస్థ కూరుకుపోయి ఉందని కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేష్ ఎక్స్‌లో ధ్వజమెత్తారు. 2024 నాటికి ఏర్పడిన ఆర్థిక స్థబ్దత ఫలితంగా కేవలం అయిదు సంవత్సరాల్లో బంగారు రుణాలు 300శాతం పెరిగి తొలిసారిగా రూ.లక్ష కోట్లకు చేరుకున్నాయని గత నెలలో ఆర్బీఐ విడుదల చేసిన ప్రకటనను ఉటంకించారు.

2025 ఫిబ్రవరి నాటికి దేశంలో బంగారు రుణాలు 71.3 శాతానికి పెరిగిపోయా యని అన్నారు. కేంద్ర మంత్రి కుమార్తెను మహారాష్ట్రలో కొందరు యువకులు వేధింపులకు గురిచేసిన ఘటనపై కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అల్కాలాంబా స్పందించారు. మహిళలకు, కుమార్తెలకు భద్రత అంశంలో మహారాష్ట్ర శాపంగా మారిందని తన ఎక్స్ ఖాతాలో విమర్శలు గుప్పించారు.

జమ్ము సోన్‌మార్గ్‌లో హిమపాతం

జమ్ము, మార్చి 5: జమ్ముకాశ్మీర్‌లోని సోన్‌మార్గ్‌లో బుధవారం భారీ హిమపాతం సంభవించింది. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో కూడా వైరల్ అయ్యాయి. అయితే ఈఘటనలో ఎలాంటి ప్రాణనష్టంజరగలేదని అధికారులు వెల్లడించారు. భారీ ఎత్తున మంచు దూసుకువస్తున్న దృశ్యాలను చూసినవెంటనే స్థానికులు అప్రమత్తం అయి సురక్షిత ప్రాంతాలకు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని ఛమోలి జిల్లాలోని మనా గ్రామం వద్ద భారీ హిమపాతం కురవడంతో అక్కడ పనులుచేస్తున్న కార్మికుల్లో 55 మంది వాటికింద చిక్కుకుపోయారు. వారిలో 47మందిని రక్షించగా ఎనిమిది మంది మంచుచరియలకింద చిక్కుకుని మరణించారని అధికారులు కూడా చెప్పారు. ఏటా శీతాకాలంలో హిమాలయ పర్వత ప్రాంతాల్లో మంచు చరియలు విరిగిపడుతుంటాయి. ఈ చరియలు

ఐదు సెకన్ల కాలంలోనే గంటకు 80 మైళ్ల వేగంతో కిందకు జారుకుంటాయి. ఇలాంటి ఘటనల్లో 2.3 లక్షల ఘనపు మీటర్లవరకూ మంచు విడుదలవుతూ ఉంటుంది. అంటే 20 ఫుట్‌బాల్‌మైదానాలను 3 మీటర్ల మందం వరకూ కప్పిన హిమంతో సమానం. దీనిలే మంచుచరియలు అని పిలుస్తాం.

అమెరికాకు విద్యుత్ కట్‌చేస్తాం..

ఒంటారియో ప్రీమియర్ డగ్ ఫోర్డ్

టొరంటో, మార్చి 5: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి మిత్రులు, శత్రువులు అని చూడకుండా అన్నిదేశాలపైనా సుంకాలమోత మోగిస్తున్నారు. పొరుగుదేశం కెనడాపైనా 25శాతం ట్యారిఫ్‌లు విధించారు. దీనితో ఆదేశంనుంచి మంచి స్పందన వచ్చింది. యుఎస్‌పై ఒంటారియో ప్రీమియర్ డగ్‌ఫోర్డ్ తీవ్ర హెచ్చరికలుచేసారు. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్‌లింక్‌తో ఉన్న 100 మిలియన్ డాలర్ల డీల్‌ను రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. కెనడాపై ట్రంప్ విధించిన 25 శాతం సుంకాలు మంగళవారంనుంచి అమలులోకి వచ్చాయి. కెనడా ఇంధన ఎగుమతులపై 10శాతం సుంకంఉంది. కెనడానేతలు ఈ సుంకాలపై ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తున్నారు. వారు ఒంటారియోను ధ్వంసంచేస్తుంటే చూస్తూ ఊరుకోను. చిరునవ్వుతోనే చేయాల్సిందంతా చేస్తాను. కరెంట్‌కోతలు విధిస్తాను. ఒంటారియోతో స్టార్‌లింక్‌కుఉన్న 100 మిలియన్‌డాలర్ల ఒప్పందాన్ని రద్దుచేస్తున్నాను. అది పూర్తయింది. ఆయన కెనడా ప్రజలను తక్కువ అంచనావేస్తున్నారు. మా స్టోర్లనుంచి యుఎస్ ఆల్కహాల్‌ను తొలగించాలని చూస్తున్నామని అన్నారు. అమెరికాకు అత్యధిక ఇంధన ఎగుమతులు కెనడానుంచే ఉన్నాయి. కెనడాకుచెందిన ముడిచమురు, పెట్రోలియం ఉత్పత్తులు, హైడ్రోపవర్, సహజ వాయువు, విద్యుత్‌పై యుఎస్ ఆధారపడింది. వారు మాఇంధనంపై ఆధారపడ్డారు.వాళ్లు కూడా ఈనొప్పిని భరించాలని ఫోర్డ్ వ్యాఖ్యలు చేసారు. చిరకాల మిత్రదేశంపై ట్రంప్ అసలు సుంకాలు ఎందుకు విధిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. సన్నిహిత మిత్రులు పొరుగువారిపై ఎందుకు దాడి చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదన్నారు.

ట్రంప్ ప్రసంగానికి అడ్డుతగిలిన డెమొక్రాట్ సభ్యుడు!

వాషింగ్టన్, మార్చి 5: అమెరికా అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో డొనాల్డ్‌ట్రంప్ తొలిసారి ప్రసంగించారు. ఈనేపథ్యంలో అక్కడ ఒక కీలక పరిణామం కనిపించింది ట్రంప్ ప్రసంగిస్తుండగా డెమొక్రటిక్ సభ్యుడు అంతరాయం కలిగించారు. దీనితో కొంతసేపు సభలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. టెక్సాస్‌క చెందిన కాంగ్రెస్‌సభ్యుడు ఆల్‌గ్రీన్‌ట్రంప్‌నకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.

మీకు ఆదేశించే హక్కులేదు. వైద్య సాయాన్ని తగ్గించమని ఆదేశాలివ్వలేరు అంటూ ఆయన చేతిలోని స్టిక్‌చూపిస్తూ పెద్ద పెట్టున నిరసన తెలిపారు. ఆ వెంటనే కాంగ్రెస్ రిపబ్లికన్ సభ్యులు అమెరికా, అమెరికా అంటూ నినాదాలు చేసారు. దీనితో సభలో ఉద్రిక్తవాతావరణం చోటుచేసుకుంది. ఈక్రమంలో హౌస్ స్పీకర్ మైక్‌జాన్సన్ స్పందించారు. గ్రీన్‌ను ఛాంబర్ నుంచి తరలించాలని అధికారులను ఆదేశించారు. ట్రంప్ ప్రసంగిస్తుండగా డెమొక్రాట్‌సభ్యులు ఆయనకు వ్యతిరేకంగా ప్లకార్డులుప్రదర్శించారు.

అసెంబ్లీలో గుట్కా పాన్ నమలడంపై నిషేధం

ఉల్లంఘిస్తే రూ.1000 జరిమానా

యుపి స్పీకర్ ఆదేశాలు

లక్నో, మార్చి 5: యూపి అసెంబ్లీ సమావేశాల్లోనే ఒక ఎమ్మెల్యే గుట్కా తిని కార్పెట్‌పై ఉమ్మివేయడంపై స్పీకర్ సతీష్ మహానా ఆగ్రహం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఇకపై అసెంబ్లీ ప్రాంగణంలో గుట్కా తినడంపై నిషేధం విధించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. మంగళవారం బడ్జెట్ సమావేశం జరగడానికి ముందు అసెంబ్లీలోకి వస్తున్న సమయంలో కార్పెట్‌పై గుట్కా గుర్తులను స్పీకర్ గమనించారు. ఈ నిర్వాకంచేసిన ఎమ్మెల్యే ఎవరో కూడా తనకు తెలుసునని విడియోలో అంతా చూసానని కానీ ఎవరినీ కించపరచాలని అనుకోవడంలేదని అంటూ ఇకపై ఎవరైనా ఇలాంటిపని చేస్తున్నట్లయితే మిగిలిన సభ్యులు అడ్డుకోవాలని ఆయన కోరారు. ఆతర్వాత దగ్గరుండి కార్పెట్‌ను శుభ్రంచేయించారు. ఒక వ్యక్తిచేసిన పనికి మిగిలిన వారి గౌరవం ఎందుకు దెబ్బతినాలంటూస్పీకర్ ప్రశ్నించారు. అసెంబ్లీ ప్రజలకు చెందినదని, ఇదేమీ వ్యక్తిగత ఆస్తికాదంటూ మండిపడ్డారు అయితే మరోసారి ఇలాంటి తప్పిదాలు జరగకుండా అసెంబ్లీ ప్రాంగణంలో గుట్కా పాన్‌మసాలా వినియోగించడంపై ఆయన నిషేధం విదించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.1000 జరిమానా విధిస్తామని కూడా హెచ్చరించారు.

భోగాపురం- విశాఖ మధ్య సమాంతరంగా పనులు చేపట్టాలి

అసెంబ్లీలో భీమిలి ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త :

భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చే నాటికి రోడ్లు, ఫ్లయి ఓవర్లు వంటి మౌలిక సౌకర్యాలను సమాంతరంగా అందుబాటులోకి తీసుకురావాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ పీక్ అవర్స్ లో హనుమంతవాక జంక్షన్, మధురవాడ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ నిత్యం ప్రజలకు నరకప్రాయంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అనుకున్న సమయానికంటే ముందుగానే భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి కానున్న నేపథ్యంలో 15 ఫ్లయి ఓవర్లు, రోడ్ల విస్తరణ, కనెక్టింగ్ రోడ్లు సహా బీచ్ వెంబడి ఎలివేటెడ్ ఎక్స్ ప్రెస్ కారిడార్ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. విశాఖకు అత్యావశ్యకమైన మెట్రో కు బడ్జెట్ లో నిధులు కేటాయించలేదన్నారు. మెట్రోతో పాటు రోడ్లు, ఫ్లైఓవర్ల వంటి ప్రతిపాదనలకు అవసరమైన భూ సేకరణ, వాటిని ఎప్పుడు మొదలు పెట్టి, ఎప్పటికి పూర్తి చేస్తారు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని మున్సిపల్ మంత్రి పి.నారాయణను కోరారు. ఉత్తరాంధ్ర కు గ్రోత్ ఇంజన్ గా నిలిచే భోగాపురం ఎయిర్ పోర్టు నుంచి విశాఖకు సమాంతర మౌలిక సౌకర్యాల కల్పన పనులు తక్షణమే ప్రారంభించకపోతే ట్రాఫిక్ సమస్యలు మరింత క్లిష్టంగా మారిపోతాయని తెలిపారు.

సీఎం చంద్రబాబును కలిసిన ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీనివాసులు

సీఎంను కలిసిన వారిలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, పీఆర్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య, ఏపీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలజీ, ఆప్టా రాష్ట్ర అధ్యక్షులు ఏజీఎస్ గణపతి రావు, ఎస్టీయు విశాఖ జిల్లాకార్యదర్శి ఇ.పైడి రాజు, ఏపీటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎష్.సదాశివరావు, ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్, గుంటూరు జిల్లా పీఆర్‌టీయు అధ్యక్షులు జీవీఎస్ రామకృష్ణ, రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాశీ విశ్వేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

పేదల ఇంటిస్థలాల క్రమబద్ధీకరణ వేగవంతం చేయాలి

భూములలోతేది15.10.2019 నాటికి ఇళ్లు కట్టుకొని, ప్రస్తుతం నివాసముంటూ, ఇంటికి సంబంధించిన ఆధార పత్రాలు కలిగి, ఎక్కడా ఇళ్లు లేని వారు మాత్రమే ఈ పథకానికి అర్హులని తెలిపారు. 150గజాల లోపు స్థలంలో ఇళ్లు కట్టుకున్న పేదవారికి ఉచితంగా గాను, అంతకంటే ఎక్కువ స్థలం కలిగిన వారికి ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రుసుము వసూలు చేసి క్రమబద్ధీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను నిబంధనల మేరకు అర్హులైన లబ్దిదారులకు మాత్రమే అందించాలని, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలనుండి ఐ.వి.ఆర్.ఎస్. ద్వారా ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నదని, దానిద్వారా పిర్యాదులు వస్తే విచారణ అనంతరం సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి మాట్లాడుతూ రీ-సర్వే, గ్రామసభలలో వచ్చిన అర్జీలనన్నింటిని రెండు రోజులలో పరిష్కారం చేయాలని తెలిపారు. వెబ్ లాండులో మార్పులు కోసం వచ్చే ప్రతిపాదనలు సర్వేనంబరు, సబ్ డివిజను పూర్తి వివరాలతో పంపించాలన్నారు. వివాదాస్పద భూములు వివరాలు నమోదు చేయునపుడు మొత్తం సర్వేనంబరు కాకుండా సంబంధిత భాగం వివరాలు మాత్రమే నమోదు చేయాలన్నారు. ఇండ్ల స్థలాల రీ-వెరిఫికేషను, షెడ్యూలు కులాలవారికి పరిహారం చెల్లింపు, కోర్టు కేసులకు సంబందించి కౌంటర్లు దాఖలు చేయడం సంబంధిత పనులు వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. వ్యవసాయేతర భూ వినియోగం గుర్తించి నాలా పన్నులు వసూలుచేయాలని తెలిపారు. పౌరసరఫరాల శాఖకు సంబంధించి చౌకధరల దుకాణాలు, గొడౌన్లు, బియ్యం మిల్లులను తనిఖీచేసి నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదుచేయాలని తెలిపారు. పత్రికలలో వచ్చిన వ్యతిరేక వార్తలపై వెంటనే చర్యలు తీసుకొని, నివేదికలను అందజేయాలని జాయింటు కలెక్టరు తెలిపారు. రికార్డు రూం లను సక్రమంగా నిర్వహించాలని, భద్రతకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో పేదలు నిర్మించుకున్న స్థలాల క్రమబద్ధీకరణకు సంబంధించి పూర్తి వివరాలకు, సందేహాల నివృత్తికై వారి మండల తహశీల్దారు కార్యాలయంలో ప్రజలు సంప్రదించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, కె.కె.ఆర్.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి, బి.జె.ఆర్.యు.ఎస్.ఎస్. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.రమామణి, రెవిన్యూ డివిజినల్ అధికారులు వి.వి.రమణ, షేక్ ఆయిషా, కలెక్టరుకార్యాలయ పరిపాలనాధికారి బి.వి.రాణి, సెక్షను సూపరింటెండ్‌ంట్ లు, సర్వేశాఖ సహాయ సంచాలకులు గోపాలరాజ, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

విశాఖ నుంచి భోగాపురం ఎయిర్పోర్ట్ వరకు మెట్రో

పడుతుందని మంత్రి నారాయణ వివరించారు. ఏహెచ్ 45 రోడ్డుపై ట్రాఫిక్ తగ్గించడానికి 15 అంతర్గత రోడ్లు ఏడాదిన్నరలోగా పూర్తయ్యేలా అధికారులను ఆదేశించామని మంత్రి నారాయణ తెలియజేశారు. పాత హైవే ఏహెచ్ 47 నుంచి ఎన్ హెచ్ 16 కు ఆరు రోడ్లు ప్రతిపాదన కూడా ఉందని ఆయన చెప్పారు. ఈ అంశాలపై విశాఖలో ఎమ్మెల్యేలు,అధికారులతో మీటింగ్ పెట్టాలని మంత్రిని ఎమ్మెల్యే లోకం మాధవి విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి నారాయణ స్పందిస్తూ వచ్చే వారమే సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

బెన్నవరం గ్రామపంచాయతీలో విచారణ చేపట్టిన ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు.

చింతపల్లి మార్చి 5 ప్రభాతవార్త.

మండలంలోని బెన్నవరం పంచాయతీ కార్యాలయాన్ని ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ధ్రువపత్రాల కొరకు తిప్పించుకోవడాన్ని సహించలేక కంప్యూటర్ ఎత్తుకు వెళ్లే ప్రయత్నం చేసి వినూత్న నిరసన తెలిపిన సంఘటనపై విచారణ జరిపి నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపించడం జరిగిందన్నారు. అలాగే ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ ను తనిఖీ చేసి గ్రామంలో ఇంటింటికి తిరిగి తడి చెత్త ,పొడి చెత్త సేకరించి వేరు చేయాలని చెప్పడం జరిగిందన్నారు. తడి చెత్త వర్మి కంపోస్ట్ తయారు చేయవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 282 మంది హాజరు

రాజవొమ్మంగి, మార్చి 05, ప్రభాత వార్త

బుధవారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇంటర్ పరీక్ష కేంద్రంలో జరిగిన ఇంటర్ రెండో సంవత్సర ఇంగ్లిష్, ఒకేషనల్ పరీక్షలకు 286 మందికి 282 మంది విద్యార్థులు హాజరు అయ్యారని చీఫ్ సూపరిండెంట్ సంతోషి కుమారి తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ప్రత్యేక స్క్వాడ్ తనిఖీలు చేశారు. తహసీల్దారు ఏ. సత్యనారాయణ, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, యం. ఇ. ఓ 2 టి. సూరయ్యరెడ్డి తనిఖీలు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ప్రిన్సిపాల్ సుబ్రమ ణ్యం అన్నారు

యువత డిగ్రీతో పాటు నైపుణ్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

నాస్కామ్ కెరీర్ ఫెయిర్‌లో పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్

ఎరోలా డిసౌజా గీతం విశ్వవిద్యాలయం ప్రగతిని వివరించారు. నాస్కామ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఉప్‌మిత్ సింగ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో స్కెపుణ్యాలను యువతలో పెంచడానికి తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ఎమ్.గంగాధరరావు, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ బాలాకుమార్ తదితరులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కెరీర్ ఫెయిర్‌లో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుంచి 33,682 మంది యువత తమ పేర్లను నమోదు చేయించుకున్నారు. ఉదయం నుంచే యువత పెద్ద ఎత్తున గీతం ప్రాంగణానికి తరలివచ్చారు. దాదాపు 50 కంపెనీలలో ఇంటర్వ్యూల నిర్వహణకు గీతంలోని వివిధ విభాగాలలో ఏర్పాట్లు చేశారు. ఎక్కడికక్కడ సహాయ కేంద్రాలను, రిజిస్ట్రేషన్ డస్కులను ఏర్పాటు చేశారు.

(7వ పేజీ నుంచి తరువాయి)

ఉపాధి కోసం యువత ఇతర రాష్ట్రాలకు, దేశాలకు వలస వెళ్ళకుండా స్థానికంగా ఉద్యోగాలు లభించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. విశాఖ జిల్లా కలక్టర్ ఎమ్.ఎన్. హరేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ తరహా కెరీర్ ఫెయిర్ నిర్వహణ ఆంధ్రప్రదేశ్‌లో ఇదే ప్రథమం అని పేర్కొన్నారు. కృత్రిమ మేధ వంటివి భవిష్యత్తులో యువత అవకాశాలను నిర్దేశించేవిగా ఉన్నాయని ఆన్‌లైన్ మాధ్యమాల ద్వారా స్కెపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జి.పి.రాజశేఖర్ మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకునే అంశాలతో పాటు సీనియర్ విద్యార్థుల మార్గదర్శకం, పరిశ్రమల అవసరాలను గుర్తించడం కీలకం అన్నారు. పరిశ్రమలకు విద్యా సంస్థలకు మధ్య అంతరాన్ని నాస్కామ్ వంటి సంస్థలు తగ్గించాలన్నారు. గీతం వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్

కొత్తూరు ఉప సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి, జి సి సి చైర్మన్ కిడారీ

పాడేరు,మార్చ్5,ప్రభాతవార్త:

అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ కొత్తూరు ఉప సర్పంచ్ గాలి నర్సింహ మూర్తి కి అనారోగ్యంతో బాధపడుతిన్నారని తెలుసుకున్న రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారీ శ్రావణ్ కుమార్ కొత్తూరు గ్రామానికి వెళ్లి ఉప సర్పంచ్ ను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు బుజ్జి బాబు, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, క్లస్టర్ ఇన్చార్జిలు నిర్మల, జోగులు ,యూనిట్ ఇంచార్జిలు సుందరరావు, లక్ష్మణ్ ,హరి ,దోన్ను ,టీడీపీ నాయకులు వీరమల్లు, శివ, మహేష్ ,రవీంద్ర ప్రసాద్ ,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలను సందర్శించిన ఎంపీడీవో

ఉద్యోగులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు :ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి మార్చి 5 ప్రభాతవార్త :

సచివాలయ ఉద్యోగులు విధులలో నిర్లక్ష్య వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు.కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం రింతాడ లక్కవరపుపేట సంకాడ సచివాలయాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. సచివాలయంలో ఉద్యోగులు విధులకు డుమ్మా కొట్టకుండా తమ బాధ్యతను నిర్వర్తించాలని సచివాలయ సిబ్బందిపై ఎటువంటి ఫిర్యాదులు అందిన తక్షణమే చర్యలు చేపడతామన్నారు. ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో నిర్లక్ష్యం లేకుండా చూడాలన్నారు.ప్రజలు ఇచ్చిన అర్జీలను తక్షణమే పరిశీలించి వెంటనే జారీ చేయాలన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి వేగవంతంగా నిర్మాణం పూర్తి చేయాలని గుత్తేదారునికి సూచించారు.ఈవోపీఆర్డి పాపారావు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంజాయి జోలికి వెళ్లి భవిష్యత్తు పాడు చేసుకోవద్దు.. ఎస్. ఐ చిన్న బాబు

రాజవొమ్మంగి, మార్చి 05, ప్రభాత వార్త

గంజాయి జోలికి వెళ్లి భవిష్యత్తు పాడు చేసుకోవద్దని యువతకు జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు సూచించారు. బుధవారం రాత్రి దోనెలపాలెం గ్రామంలో పోలీస్ జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్. ఐ చిన్నబాబు మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా, అమ్మడం, ప్రోత్సాహించడం నేరమని అన్నారు. గంజాయి సమాచారాన్ని ఫోన్ నెంబర్ సి ఐ 9440900764, ఎస్. ఐ జడ్డంగి 9440900766కు తెలుప వచ్చునని తెలిపారు. సమాచారం తెలిపే వారి వివరాలను గొప్పంగా ఉంచుతామన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 981123100 కు తెలుపవచ్చునని ఎస్. ఐ వివరించారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ చిన్నబాబు, హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు.. ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, మార్చి 05, ప్రభాత వార్త

రాబోయే వేసవిలో గ్రామాల్లో త్రాగునీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. ఇప్పటికే మండల రూరల్ వాటర్ సప్లైస్ ఏ. ఇ. సీతారాంనాయక్ అందించిన వివరాలను ఎంపిడిఓ వెల్లడించారు. మండలంలో 640 చేతిపంపులు ఉండగా 594 పని చేస్తున్నాయని అన్నారు. 55 పని చేయడం లేదన్నారు. 22 చేతిపంపులు పూర్తిగా పనిచేయవని అన్నారు. 55 చేతిపంపులు వినియోగం లోకి తేవడానికి సామాగ్రి తెప్పిస్తున్నామని వివరించారు. 110 త్రాగునీటి పథకాలు ఉన్నాయన్నారు. వేసవిలో ప్రత్యేక వాహనం ఏర్పాటు చేయించి సిబ్బంది ద్వారా నీటి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని ఎంపిడిఓ వివరించారు.

పిల్లలకు పోషణపై పడేలా తల్లుల శ్రద్ధ అవసరం

ఐసిడిఎస్ సిడిపిఓ విజయకుమారి

కొయ్యూరు, మార్చి 5, ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్యంపై తల్లులు సక్రమ ఆహార నియమాలు, పోషణ అందిస్తూ వారి ఎదుగుదల మెరుగు పడేలా శ్రద్ధ చూపాలని ఐసీడిఎస్ ప్రాజెక్టు అధికారిణి విజయకుమారి అన్నారు. మండలంలోని సురేంద్రపాలెం అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం పి ఓ సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితి, ప్రస్తుతం ఉన్న బరువు లను తనిఖీ చేశారు. బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి అందించే ఆహార నియమాలను, పోషణ స్థాయి మెరుగు పడేందుకు తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారం పై పి ఓ ఈ తల్లులు సమావేశంలో అవగాహన కల్పించారు. అనంతరం పి ఓ మాట్లాడుతూ ప్రతి నెల విధిగా కేంద్రాల్లో పిల్లలకు ఉన్న బరువు స్థాయి నీగమనిస్తూ తగిన ఆరోగ్య , ఆహార పద్ధతులను మరింత పెంపొందించాలని తెలిపారు. ఈ తల్లులు సమావేశంలో సూపర్వైజర్లు సునీతా బాలమణి, కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

15 తేదీ నుండి ఒంటి పూట బడులు

రాజవొమ్మంగి, మార్చి 05, ప్రభాత వార్త

ఈనెల 15 తేదీ నుండి ఒక పూట పాఠశాలలు కొనసాగుతాయని యం. ఇ. ఓ కె. వి. వి. సత్యనారాయణదొర అన్నారు. బుధవారం మండలంలో అమీ నాబాద్ ఆశ్రమోన్నత పాఠశాల, అమినాబాద్, దోనెలపాలెం, గొబ్బిలమడుగు గ్రామాల్లో ఉన్న ఎంపిపి పాఠశాలలను తనిఖీలు చేశారు. విద్యార్థులు హాజరు, రికార్డులను తనిఖీలు చేయడం జరిగింది. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో యం. ఇ. ఓ కె. వి. వి. సత్యనారాయణదొర, ప్రధానోపాధ్యాయులు కొప్పు విక్టోరియా ప్రమీలారాణి, చదల సత్యనారాయణ, గొలగాని శ్రీను, ఈకా గోపి, సిఆర్పీలు చవల సతీష్, కొప్పిలి ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం 06 మార్చి 2025

ప్రముఖ పారిశ్రమిక వేత్త ఉత్తరాంధ్ర హేచరీస్ అసోసియేషన్ ట్రెజరర్ ప్రముఖ ఆర్య వైశ్య నాయకులు సేవా తత్పరులు గోగుల రామారావు జన్మదినం సందర్భంగా హేచరీస్ అధిపతులు సన్మానించిన దృశ్యం.

ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మల సీతారామన్

పర్యటన సాగేదిలా!

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 5వ తేదీ అనగా బుధవారం రాత్రి 9.30 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరి 11.45కి విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా నగరంలోని ఎన్టీఆర్ భవన్ కు చేరుకొని రాత్రికి అక్కడే బస చేస్తారు. 6వ తేదీ గురువారం ఉదయం 10.15 గంటలకు ఎన్టీఆర్ భవన్ వద్ద బయలుదేరి గీతం యూనివర్శిటీకి 10.30కి చేరుకుంటారు. మధ్యాహ్నం 1.00 గంటల వరకు అక్కడ జరిగే పుస్తక ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతారు. అనంతరం అక్కడ నుంచి నేరుగా విశాఖ విమానాశ్రయం చేరుకుంటారు. తర్వాత ఢిల్లీ వెళతారు. అదేవిధంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం రాత్రి 8.30 గంటలకు వాయు మార్గం ద్వారా విశాఖ విమానాశ్ర యానికి చేరుకుంటారు. రాత్రికి స్థానిక నోవోటెల్ హోటల్ లో బస చేస్తారు. గురువారం ఉదయం గీతం యూనివర్శిటీలో జరిగే పుస్తక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత బడ్జెట్ అంశాలపై నోవాటెల్ హోటల్లో మధ్యాహ్నం నిర్వహించే సదస్సులో కీలకమైన అధికారులు, పారిశ్రామిక వేత్తలు, నిపుణులతో భేటీ అవుతారు. బడ్జెట్ కు సంబంధించిన వివిధ అంశాలపై చర్చిస్తారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జరిగే కాన్ఫరెన్స్లో పాల్గొంటారు.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఘన స్వాగతం

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త:

రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం విశాఖ చేరుకున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు విమానాశ్రయంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్వాగతం పలికారు. అలాగే జిల్లా కలెక్టర్, నగర్ పోలీస్ కమిషనర్ నిర్మల సీతారామన్ కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. . గురువారం విశాఖలో జరిగే బడ్జెట్ అనంతర చర్చలలో పాల్గొననున్న నిర్మలాసీతారామాన్ పాల్గొంటారు. అలాగే గీతం కాలేజీలో జరిగే పుస్తకావిష్కరణ కార్యక్రమంలో నిర్మల సీతారామన్ పాల్గొననున్నారు.

సీఎం చంద్రబాబును కలిసిన ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీనివాసులు

విశాఖపట్నం మార్చి 5, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీగా విజయం సాధించిన గాదె శ్రీనివాసులు నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. ఉండవల్లి నివాసంలో సీఎంను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తన విజయానికి అన్ని విధాలా సహకరించినందుకు సీఎంకు, కూటమికి శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసులును సీఎం అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంతో పాటు, వారిని అన్ని వేళలా గౌరవిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. టీచర్ల సమస్యల పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారని, ప్రభుత్వ పాలసీల రూపకల్పన విషయంలో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాకే నిర్ణయాలు తీసుకుంటున్నామని సీఎం అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, నాణ్యమైన బోధనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు.

తరువాయి 6లో..

యువత డిగ్రీతో పాటు నైపుణ్యాలకు

ప్రాధాన్యత ఇవ్వాలి

నాస్కామ్ కెరీర్ ఫెయిర్‌లో పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త:

నైపుణ్యాలు లేకపోతే చేతిలో డిగ్రీ పట్టా ఉన్నా గౌరవ ప్రధమైన ఉద్యోగాలు సాధించడం ప్రస్తుత రోజులలో యువతకు అవరోధంగా మారుతుందని గీతం అధ్యక్షుడు, విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థలతో కలిసి నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్కామ్) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేధికగా నిర్వహిస్తున్న కెరీర్ ఫెయిర్‌ను ఆయన బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. దేశంలోని ఇంజనీరింగ్ కళాశాలల నుంచి ఏటా లక్షలాది మంది యువత బయటకు వస్తున్న వారిలో సరైన నైపుణ్యాలు లేక నిరుద్యోగులుగా మిగులుతున్నారని పేర్కొన్నారు. కెరీర్ ఫెయిర్‌ల ద్వారా యువత తాము ఏవిధమైన నైపుణ్యాలను పెంచుకోవాలో గ్రహించాలని తద్వారా తమను తాము మెరుగు పరచుకుని విజయం సాధించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు

తరువాయి 6లో..

భోగాపురం- విశాఖ మధ్య సమాంతరంగా

పనులు చేపట్టాలి

అసెంబ్లీలో భీమిలి ఎమ్మెల్యే గంటా

పేజీ 9లో..

గీతం యూనివర్శిటీలో గురువారం జరగనున్న పుస్తకావిష్కరణ కార్యక్రమానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ హాజరవుతున్నారు. వీరి పర్యటన నేపథ్యంలో యూనివర్శిటీలోని ఏర్పాట్లను స్థానిక ఎంపీ శ్రీ భరత్, దగ్గుబాటి వేంకటేశ్వర రావు, ఇతర అధికారులతో కలిసి పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్

పేదల ఇంటిస్థలాల క్రమబద్ధీకరణ

వేగవంతం చేయాలి

- ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా రెవిన్యూ సేవలు అందించాలి
- జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి, మార్చి 5, ప్రభాత వార్త :

ప్రభుత్వం పేదలకు కల్పిస్తున్న ఇంటిస్థలాల క్రమబద్ధీకరణ పథకాన్ని అర్హులైన వారందరికీ అమలు చేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో తహశీల్దార్లు, మండల కేంద్ర డిప్యూటీ తహశీల్దార్లతో పి.జి.ఆర్.ఎస్., రీసర్వే, అర్జీల పరిష్కారం, గ్రామసభలు, వెబ్ ల్యాండు, ఇళ్ల స్థలాల రీ-వెరిఫికేషను, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ, రికార్డు రూంల నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎమ్.జాహ్నవి సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల వారీగా తహశీల్దార్లు, మండల కేంద్ర డిప్యూటీ తహశీల్దార్లను వారు నిర్వహిస్తున్న విధులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ కార్యాలయంనకు వచ్చే ధరఖాస్తులు, అర్జీలు నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అధికారులు ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా పనిచేయాలని, మెరుగైన సేవలు సకాలంలో అందించాలని, మండల కార్యాలయాల నిర్వహణలో డిప్యూటీ తహశీల్దారులది కీలకభాద్యతని, వారు బాధ్యతగా విధులు నిర్వహించాలని తెలిపారు. అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో పేదలు నిర్మించుకున్న స్థలాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం తీసుకువచ్చిన పథకం గూర్చి ప్రజలకు తెలియజేయాలని, విస్తృత ప్రచారం కల్పించాలని, అర్హులైన వారందరూ ఈ పథకానికి ధరఖాస్తు చేసుకొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అభ్యంతరం లేని ప్రభుత్వ

తరువాయి 6లో..

విశాఖ నుంచి భోగాపురం

ఎయిర్పోర్ట్ వరకు మెట్రో

ఎమ్మెల్యే లోకం మాధవి అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానం

విశాఖపట్నం మార్చి 5 ప్రభాతవార్త:

భోగాపురం ఎయిర్ పోర్ట్ కు వెళ్లేందుకు ట్రాఫిక్ రద్దీ తగ్గింపునకు మెట్రో తోపాటు కొత్త రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి నారాయణ అసెంబ్లీలో తెలియజేశారు.భోగాపురం ఎయిర్ పోర్ట్ కు గాజువాక నుంచి ట్రాఫిక్ రద్దీ తగ్గింపు,కొత్త రోడ్ల నిర్మాణంపై అసెంబ్లీలో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానంగా చెప్పారు. ట్రాఫిక్ నివారణకు విశాఖ మెట్రో ప్రతిపాదన ఉంది. గాజువాక నుంచి భోగాపురం వరకూ మద్దిలపాలెం,మధురవాడ మీదుగా 34.6 కిలోమీటర్లు మెట్రో నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. మెట్రో ప్రతిపాదనలు కేంద్రానికి పంపించాం...కేంద్రం నుంచి ఖచ్చితంగా ఆమోదం పొందేలా చూస్తాం.ఆమోదం రాగానే పనులు ప్రారంభిస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. విశాఖలో మెట్రో రైలు వస్తే ట్రాఫిక్ కొంతమేర ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది అని ఆయన చెప్పారు. అయితే మెట్రో ప్రాజెక్ట్ పూర్తికి నాలుగేళ్లు

తరువాయి 6లో..

పారిశుద్ధ్య పనుల నిర్వహణను నిత్యం పర్యవేక్షించండి..

-జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ఎన్ హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

నగర పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పారిశుద్ధ్య పనుల నిర్వహణను నిత్యం పర్యవేక్షించాలని జీవీఎంసీ అధికారులను జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్, జిల్లా విశాఖ కలెక్టర్ ఎమ్ఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు విశాఖ పర్యటనలో భాగంగా జోన్ 2 పరిధిలో జోడుగుళ్ళ పాలెం నుండి నుండి గీతం కాలేజీ ,ఋషికొండ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోడుగుళ్ళ పాలెం నుండి ఋషికొండ వెళ్లే మార్గంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, రోడ్లపై వ్యర్థాలు లేకుండా చూడాలని, రోడ్డుపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలని, కేబుల్ వైర్ల కొరకు తీసిన గోతులను పూడ్చేందుకు కొంతకాలం పట్టినట్లయితే ఆ ప్రాంతంలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, సెంటర్ మీడియన్‌లలో ఒరిగిన గ్రిల్స్ నకు మరమ్మత్తులు చేపట్టి వాటిని సరిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ ముగిసినందున కూడళ్ళలో పలునాయకుల విగ్రహాలకు ఉన్న ముసుగులను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ హైలాండ్లలో, ప్రధాన జంక్షన్‌లలో ఉన్న మొక్కలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, సెంటర్ మీడియన్‌లలో ఎండిపోయిన మొక్కలను తొలగించి వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అలాగే మొక్కలను ఆకర్షణీయంగా ట్రిమ్మింగ్ చేయాలని డిడిహెచ్ దామోదర రావుకు ఆదేశించారు. నగర పరిశుభ్రత, సుందరీకరణ దృష్ట్యా పారిశుధ్య పనుల నిర్వహణలో నిరంతరం పర్యవేక్షించాలని, ఇంటింటి నుండి విభజించిన వ్యర్థాల సేకరణ, తరలింపు, తడి వ్యర్థాలనుండి ఎరువు తయారీ వాటిపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రత్యేక దృష్టిని సారించాలని తద్వారా బహిరంగ ప్రదేశాలు, రోడ్లు నిత్యం పరిశుభ్రత కలిగి ఉంటాయని జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి కు కమిషనర్ ఆదేశించారు. ప్రధాన ఇంజనీర్ శివప్రసాద్ రాజు, 2,3,4 జోనల్ కమిషనర్లు, ప్రధాన వైద్యాధికారి డా.ఈఎన్ వి.నరేష్ కుమార్, డిడిహెచ్ ఎమ్.దామోదర రావు, పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజు, ఏసిపి తిరుపతిరావు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సకాలంలో పన్నులు చెల్లించండి.. జోన్ -5 కమిషనర్ బొడ్డేపల్లి రాము

మాధవధార, మార్చి 5, ప్రభాతవార్త

సకాలంలో పన్నులు చెల్లించి జీవీఎంసీ అభివృద్ధికి దోహదపడాలని జోన్ -5 కమిషనరు బొడ్డేపల్లి. రాము పేర్కొన్నారు. బుధవారం 50 వార్డు మురళి నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా గెడ్డలలో పూడికలను తీసివేసే పనులను పరిశీలించారు. అనంతరం పారిశుద్ధ కార్మికులతో మాట్లాడుతూ రోజువారి సేకరించే చెత్తలో ఎటువంటి ఆటంకం ప్రజలు కలగోడదని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు అధ్యక్షుడు సనపల వరప్రసాద్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

ఈ నెల 5, 6వ తేదీల్లో జిల్లాలో జరగబోయే రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. 5వ తేదీ రాత్రికి ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నగరానికి చేరుకుంటారని, మరుసటి రోజు 6న గీతం యూనివర్శిటీలో జరిగే పుస్తక ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలు సెక్యూరిటీ పరమైన అంశాల్లో పోలీసు శాఖ తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

దేశాభివృద్ధిలో సైంటిస్టుల పాత్ర అమోఘం

గోపాలపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

భారతదేశం ప్రగతి పథంలో పయనించడానికి శాస్త్రవేత్తలు చేపట్టిన అనేక పరిశోధనలు కీలకంగా వ్యవహరించాయని డిఆర్‌డిఓ మాజీ చైర్మన్ డాక్టర్ అవినాష్ చందర్ అన్నారు. స్థానిక ఎన్ఏడి దరి నావిక సమరశాస్త్ర సాంకేతిక ప్రయోగశాల (ఎన్ఎస్‌టిఎల్)లోని మహాపాత్రో మానసి ఆడిటోరియంలో జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ వందల ఏళ్ల క్రితం తమ పరిశోధనలతో అబ్బురపరిచిన శాస్త్రవేత్తలు చరక, శత్రుత, వరాహ మిహిర, ఆర్యభట్ట తదితరులు నేటి శాస్త్రవేత్తలకు మార్గదర్శకంగా నిలిచారన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన అకాడమిక్ ఇన్స్టిట్యూషన్ లకు భారతీయ శాస్త్రవేత్తలు వెన్నుముకగా నిలవడం గర్వకారణం అన్నారు. ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ ప్రసంగిస్తూ జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఎన్ఎస్‌టిఎల్‌లో నిర్వహించడం పరిపాటి అన్నారు. వికసిత భారత్‌లో భాగంగా యువ భారతీయ శాస్త్రవేత్తలు ప్రపంచ నాయకత్వ లక్షణాలను పునికి పుచ్చుకోవడం హర్షనీయమన్నారు. ముందుగా డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వేడుకల సందర్భంగా అత్యుత్తమ పరిశోధనలు చేపట్టిన సైంటిస్ట్ కె ఉదయానందుకు సిలికాన్ మెడల్ అందజేశారు. క్విజ్ పోటీలలో మొదటి రెండు స్థానాలను సాధించిన నరవ జిల్లా పరిషత్ హై స్కూల్, ఎన్ఎస్‌టిఎల్ రాంనాథ్ సెకండ్ హై స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ హెచ్ ఎం దాస్, రాజేశ్వరి దేవి, జీవీ కృష్ణకుమార్, ఎస్.కె పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.

బ్లూఫ్లాగ్ పునరుద్ధరణకు యుద్ధప్రాతిపదిక చర్యలు చేపట్టాలి

రుషికొండ బీచ్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేలా సమష్టి కృషి చేయాలి

-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

బ్లూఫ్లాగ్ పునరుద్ధరణ జరిగేలా రుషికొండ బీచ్‌లో యుద్ధప్రాతిపాదికన చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సమష్టి కృషి చేసి బీచ్ కు పూర్వ వైభవం తీసుకురావాలని, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా, సంఖ్య పెరిగేలా తగిన ప్రణాళికలతో పనులు చేయాలని సూచించారు. పర్యాటకులకు అనుకూలించే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. రుషికొండ బీచ్ కు ఇటీవల బ్లూఫ్లాగ్ రద్దైన క్రమంలో బుధవారం ఆయన రుషికొండ బీచ్ ను సందర్శించారు. పరిశసరాల్లో కలియతిరిగిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. పర్యాటకుల వాహనాల పార్కింగ్, కూర్చొని సేదతీరేందుకు ఏర్పాటు చేసిన ప్రాంతాలను పరిశీలించారు. పరిశుభ్రతా చర్యలను చూశారు. దుకాణాల సముదాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ, గ్రీనరీ తదితర అంశాలను పరిశీలించిన ఆయన అధికారులకు వివిధ అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల వసతులను సమకూర్చాలని, ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్ కు ఇబ్బంది లేకుండా చూడాలని, భద్రతా ప్రమాణాలను పాటించాలని పోలీస్ అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో మెరుగైన చర్యలు చేపట్టాలని, దుకాణాల సముదాయాల నిర్వహణ, ఆహార పదార్థాల తయారీ, ధరల నియంత్రణ తదితర అంశాలపై పూర్తి పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. పర్యాటక శాఖ అధికారులు మిగిలిన శాఖల అధికారులతో సమన్వయం వహించి పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. పర్యటనలో ఆయన వెంట టూరిజం శాఖ ఇన్చార్జి ఆర్డీ జగదీశ్, టూరిజం అధికారి దాస్, వీఎంఆర్డీఏ, టూరిజం, పోలీస్, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

జూనియర్ వైద్యులకు దిశా విద్యార్థుల మద్దతు

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

వెటర్నరీ జూనియర్ డాక్టర్ల పోరాటానికి దిశ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా దిశ సభ్యులు మాట్లాడుతూ గత నెల రోజులుగా స్టైపెండ్ పెంపు కోసం గత నెల రోజులుగా పోరాడుతున్న వెటర్నరీ జూనియర్ డాక్టర్లకు బుధవారం మార్చి 5న దిశ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రా యూనిర్సిటీ విద్యార్థులు మద్దతు తెలిపారు. వెటర్నరీ జూనియర్ డాక్టర్లకు నెలకి కేవలం రూ.7వేలు మాత్రమే స్టైపెండ్ వస్తుంది. పెరుగుతున్న అద్దెలు, సరుకుల ధరలను బట్టి ఈ స్టైపెండ్ కనీస అవసరాలకు కూడా సరిపోదన్నారు. ఎంబీబీఎస్, హెూమియోపతి వంటి ఇతర వైద్య విద్యా కోర్సుల్లో ఉన్న జూనియర్ డాక్టర్లకు నెలకు రూ. 25000 వరకు స్టైపెండ్ వస్తుండగా వెటర్నరీ జూనియర్ డాక్టర్లకు ఇంత తక్కువ వస్తుంది. ఇతర రాష్ట్రాల్లో 14వేల వరకు స్టైపెండ్ ఇస్తున్నారు. కానీ మన రాష్ట్రంలో పరిస్థితి ఇంత దారుణంగా ఉంది. విద్యార్థులందరి సమస్యలతో పాటు సమాజంలోని సమస్యలన్నింటినీ లింక్ చేసినప్పుడే ఈ సమస్యలకు మూల కారణాలు కనుక్కోగలమని, దానికి వ్యతిరేకంగా పోరాడగలమని, శాశ్వత పరిష్కారాలు సాధించగలమని దిశ సభ్యులు అన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రా యూనివర్సిటీ దిశ విద్యార్థి సంఘం యూనిట్ తరపున వెటర్నరీ జూనియర్ డాక్టర్ల న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలి

గాజువాక,మార్చి 5,ప్రభాతవార్త

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలను, పట్టాలను ఇవ్వాలని, ఇళ్ళను నిర్మించు కునేందుకు స్కీమ్‌లకు అనుమతులు ఇవ్వాలని మల్కాపురం సిపిఐ జోన్ డిమాండ్ చేసింది. బుధవారం జీవీఎంసీ 63వ వార్డు కాకరలోవ కూడలిలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇళ్ల పట్టాలు సొంతగా నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు స్కీం ఇవ్వాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న దరఖాస్తు చేసుకున్న వారందరూ 2025 మార్చి 10వ తేదీన ఉదయం 10 గంటలకు ములగాడ తహసీల్దార్ కార్యాలయానికి రావాలని సిపిఐ పార్టీ విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు గుడాల రాంబాబు పిలుపునిచ్చారు. స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం మండల గ్రామీణ వైద్యులకు పలు వ్యాధులపై వైద్య విజ్ఞాన సదస్సు

పద్మనాభం, మార్చి 5, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో ఉన్న కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో బుధవారం మండల ఆర్.ఎం.పి.వైద్యుల అధ్యక్షుడు ఆర్.అప్పారావు ఆధ్వర్యంలో విజయ నగరం మహీంద్రా ఆసుపత్రి యాజమాన్యం గ్రామీణ వైద్యులకు పలు వ్యాధులపై వైద్య, విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రముఖ వైద్యులు మహీంద్రగిరి మాట్లాడుతూ గ్యాస్ట్రిక్, క్యాన్సర్, స్త్రీల వ్యాధులు, కడుపు నొప్పి,చిన్నప్రేగు వరుపు తదితర వ్యాధులపై ఆయన క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. దీంతో గ్రామీణ వైద్యులు ఆయనను అభినందించారు. అయితే గ్రామాలలో సెల ఫోన్ ద్వారా వైద్యం చెప్పకుండా రోగిని చూసి పరిశీలించి వైద్యచికిత్సలు చేయాలని ఆయన సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యుడు కనకల జయశంకరకృష్ణ, విజయనగరం జిల్లా గ్రామీణ వైద్య సంఘ అధ్యక్షుడు గెద్ద చిరంజీవి, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

డాక్టర్ ఖాన్ శాస్త్రీయ కథనాలకు అరుదైన గౌరవం

ఆరిలోవ, మార్చి 5, ప్రభాతవార్త

ఈ ఏడాది జూన్ నెలలో ఫ్రాన్స్‌లోని లియోన్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక ఎఫర్ట్ (యూరోపియన్ ఫెడరేషన్ ఆఫ్ నేషనల్ ఆర్థోపెడిక్ అసోసియేషన్స్ ఇన్ ఆర్థోపెడిక్స్ అండ్ ప్రోమోటాలజీ) వార్షిక సదస్సులో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్, ప్రొఫెసర్ అండ్ హెచ్ఓ డి డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ సమర్పించిన మూడు శాస్త్రీయ కథనాలకు అరుదైన గౌరవం దక్కింది. యూరోపియన్ సదస్సులో 3 శాస్త్రీయ కథనాలు మౌఖిక ప్రదర్శన కోసం ఆమోదించడం ఇక్కడ పనిచేస్తున్న వ్యక్తికి దక్కిన అరుదైన గౌరవం అని అపోలో యాజమాన్యం తెలిపారు. ఈ కథనాలలో మోకాలి, తుంటి ఆస్టియో అర్థరైటీస్ యొక్క ప్రారంభ దశకు పిఆర్పి మరియు హెచ్ఎ ఇంజక్షన్లు యొక్క రెండు సంవత్సరాల ఫాలో ఆఫ్ ఫంక్షన్ లో ఫలితాలు చూపించాయని తెలిపారు.

పల్లా చిన తల్లి ఆధ్వర్యంలో ఘనంగా తిప్పల దేవన్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుక

గాజువాక,మార్చి 5,ప్రభాతవార్త

గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పలదేవన్ రెడ్డి ఏమిలీ జ్వాలా దంపతుల పెళ్లి రోజు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహిం చారు. నియోజకవర్గం వైకాపా మహిళ విభాగం అధ్యక్షురాలు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో బుధవారం తిప్పల దేవన్ రెడ్డి నివాసంలో జరిగిన వేడుకల్లో నియోజకవర్గం వైకాపా శ్రేణులు, బంధువులు,మిత్రులు భారీ సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. దంపతులు ఇద్దరు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో జీవించాలని, రాజకీయంగా ఉన్నత శిఖరాలను అందుకోవాలని భగవంతుడు వారికి శక్తిని ప్రసాదించా లని శ్రేణులు కోరినట్లు తెలిపారు. దేవన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో లాగే తనపై ఇదే ప్రేమను కొనసాగించాలని, పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైకాపా నాయకులు పల్లా పెంటరావు, మహిళా నాయకులు లక్ష్మి, అన్నపూర్ణ, లావణ్య, కనకలక్ష్మి, కొయ్య భారతి,మహిళల కార్యకర్తలు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

పునః ప్రతిష్టా మహోత్సవానికి సిద్ధమైన బింద్రానగర్ శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయం

7 నుండి 10 వరకు ప్రత్యేక కార్యక్రమాలు -10న యంత్ర విగ్రహ పూర్ణకలశ ప్రతిష్ఠ, విగ్రహ ఆవిష్కరణ, ప్రాణ ప్రతిష్ఠ, మహా పూర్ణాహుతి, అమ్మవారి దర్శనం

మధురవాడ, మార్చి 5, ప్రభాతవార్త

విశాఖ నగరంలోని మధురవాడ, మిథిలాపురి ఉడా కోలని, బింద్రానగర్, షిప్ యార్డు లే అవుట్‌లో ఈ నెల 7 నుండి 10 వరకు శ్రీశ్రీశ్రీ విజయగణపతి, ఏకశిల నాగాభరణ, శివలింగం, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ సంతాన నాగేంద్ర స్వామి, శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ పునఃప్రతిష్టా మహోత్సవములు శాస్త్రోక్తముగా నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపారు. బ్రహ్మశ్రీ దార్లపూడి సీతారామ శర్మ,బ్రహ్మశ్రీ ఇప్పిలి సాయికిరణ్ శర్మ, బ్రహ్మశ్రీ అర్జింగి జగదీశ్వర్‌ల పర్యవేక్షణ, నిర్వహణలో బ్రహ్మశ్రీ దార్లపూడి సీతారామ శర్మగారి ఆధ్వర్యములో 12 మంది వేద పండితులతో పునః ప్రతిష్టా మహోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిష్టా మహోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఈ నెల 7వ తేదీ శుక్రవారం సాయంత్రం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పరిషత్, కృచ్ఛ్రత్రయం, పంచగవ్యారాధన, రక్షాసూత్ర పూజధారణ, రుత్విక్ వరుణ,దీక్షాధారణ, యాగశాల ప్రవేశం, అఖండ దీప స్థాపన, యాగశాల సంస్కారం, వాస్తు యోగిని క్షేత్రపాలక నవగ్రహ సర్వతోభద్ర మండల మండప ఆవాహనలు, అర్చనలు, అగ్నిప్రతిష్ఠ నీరాజన మంత్రపుష్పం, వేదస్వస్తి, ప్రసాద వితరణతో ఆ రోజు కార్యక్రమం ముగుస్తుంది అని తెలిపారు. రెండవ రోజు శనివారం ఉదయం సుప్రభాతసేవ, వేదపారాయణ, మండవ అర్చనలు, వివిధ హెూమములు, వేదపారాయణలతో, మేళతాలములతో, వివిధ సాంస్కృతి కార్యక్రమములతో, బాణాసంచాతో గ్రామ ప్రదక్షిణ అనంతరం క్షీరాదివాసం, ప్రసాద వితరణ జరుపుతారని తెలిపారు. అదే రోజు సాయంత్రం నుండి విశేష అర్చనలు, హెూమాలు, శ్రీ మహాలింగార్చన, భేరీ మూర్తులకు అభిషేకం, ధాన్యాదివాసం, పుష్పాదివాసం, అష్టదిగ్బలి,వేదస్వస్తి, తీర్థ ప్రసాద వితరణతో ఆ రోజు కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. మూడవ రోజు ఆదివారం ఉదయం సుప్రభాతసేవ, వేదపారాయణ, హెూమములు, సౌర, అరుణ, మంత్రాహ నాలు, ఆదివాస హవనములు, సూర్య నమస్కారములు అనంతరం అష్టబంధన కార్యక్రమం, కన్నెపిల్లలచే డాక్టర్ మల్లంపల్లి భద్రకాళీ ఆధ్వర్యంలో మర్దన కార్యక్రమం తదుపరి తీర్థ ప్రసాద వితరణ జరుపుతారని తెలిపారు. అదే రోజు సాయంత్రం అర్చనలు, విశేష హెూమములు, కళా హెూమములు, శేష హెూమములు, పంచశయ్యాదివాసం, చతుర్వేద పారాయణ, అష్టదిగ్బలి, వేదస్వస్తి, తీర్థ ప్రసాద వితరణతో ఆ రోజు కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. నాల్గవ రోజు ఈ నెల 10వ తేదీ సోమవారం సుప్రభాతసేవ, వేదపారాయణ, దీక్షాదారులచే యంత్ర విగ్రహ పూర్ణకలశ ప్రతిష్ఠ, విగ్రహ ఆవిష్కరణ, ప్రాణ ప్రతిష్ఠ, మహా పూర్ణాహుతి, అమ్మవారి దర్శనం, అవబృత స్నానం,వేద ఆశీర్వచనం, పండిత సత్కారం జరుగునని తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో మహా అన్న సమారాధ జరుపుతారని తెలిపారు. అదే రోజు సాయంత్రం 5లకు తిరుపతి వాస్తవ్యులు డాక్టర్ మల్లంపల్లి భద్రకాళీచే "దేవి వైభవము" ప్రవచన కార్యక్రమం తదుపరి సాంస్కృత కార్యక్రమము పిల్లలచే జరుపబడునని తెలిపారు. కావున భక్తులు యావన్మంది ఈ విశేష కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలను పొందుతారని ఆలయ అభివృద్ధి కమిటీ కోరారు.

70వ వార్డులో స్వచ్ఛత కరువు

గాజువాక, మార్చి 5, ప్రభాతవార్త

జీవీఎంసీ 70 వ వార్డులో ఎక్కడబడితేఅక్కడ చెత్తదర్శనమిస్తుంది. పాత గాజువాక డ్రైన్ మొత్తం మురుగు చెత్తతో నిండిపోయింది. దీంతో దోమల బెడద ఎక్కువైందని, దుర్వాసన వలన రోగాలు బారినపడుతున్నామని స్థానికులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. పిర్యాదులిచ్చిన పట్టించుకునే నాథుడే కరు వైయ్యాడని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటి కైనా అధికారులు పట్టించుకొని డ్రైనేజీ లను శుభ్రం చేయాలని,అలాగే ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి స్వచ్ఛతగా వార్డ్‌ను తీర్చి దిద్దాలని స్థానికులు కోరుతున్నారు. కాగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సానిటరీ ఇన్స్పెక్టర్ విధులకు డుమ్మా కొడుతూ పై అధికారులకు మద్య వర్తిగా ఉంటూ నాలుగు రాళ్లు వెనుకేసుకుంటున్నాడని ఆరోపణలు వ్యక్తంవుతున్నాయి. ఎప్పుడు జీవీఎంసీ గాజువాక జోన్ 6 కార్యాలయంలో తప్ప వార్డును పట్టించుకునే దాఖలాలు లేవని, అప్పుడప్పుడు వార్డ్‌లో చుట్టపు చూపుకు వస్తుంటాడని పలువురు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా కింద స్థాయి ఉద్యోగులు సైతం విధులను సక్రమంగా నిర్వహిం చకుండా డుమ్మా కడుతున్నారని, అలాంటి సిబ్బంది ఐదుగురు ఆరుగురు ఉంటారని అయితే మస్తరు మాత్రం ఫుల్‌గా ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. అలా డుమ్మా కొట్టి సాలరీ పూర్తిగా తీసుకుంటున్నవారి వద్ద సానిటరీ ఇన్స్పెక్టర్ భారీగా గుంజుతూ జేబులు నింపుకుంటున్నాడని వాదన గట్టిగా విన బడుతుంది. సానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బందిపై నిఘా పెట్టాలని ఈ తంతుపై సిఎంహెచ్ఓ ద్రుష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని వార్డ్‌ను శుభ్రంగా ఉంచే విదంగా చర్యలు చేపట్టాలని వార్డ్ ప్రజలు కోరుతున్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీలో ఫ్రెండ్సు రిథీమ్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు చలనచిత్ర గీతాలు, హిందీ చలనచిత్ర గీతాలతో నిర్వహించిన సినీ సంగీత అందర్నీ అలరించింది. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్, కొలతాలరాజు, భయ్యా శ్రీనివాస్, ఫణిస్వామి నగరానికి చెందిన వివిధ సాంస్కృతిక సంస్థల అధినేతలు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. వక్తలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఇటువంటి సంగీత కార్యక్రమాలతోనే స్వాంతన చేకూరడమే కాకుండా మానసిక చైతన్యం కలుగుతుందన్నారు. ప్రధాన గాయకులుగా ఎంఎస్ మాధవ్ పీవీఎస్ వి ప్రసాద్ వి ప్రభాకర్ సిహెచ్వి సత్యనారాయణ వ్యవహరించగా సత్య శ్రీ, సివి రాజేశ్వరి, పావని, భూమిక, అభినయ్ తదితరులు పలు సినిగీతాలు అలపించి అందరినీ ఆకట్టుకున్నారు. అధిక సంఖ్యలో కళాభిమానులు వివిధ సాంస్కృతిక సంస్థల అధినేతలు పాల్గొన్నారు.

భీమిలి మండలం అవనాం సమీపంలో గల బసవపాలెం

అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలజికల్ అకాడమీలో నేషనల్ లెవెల్ టెక్ ఫెస్ట్ 2025 సదస్సు ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలజీ అకాడమీలో నేషనల్ లెవెల్ టెక్ ఫెస్ట్ టెక్ విశిష్టత2025 అనే వైజ్ఞానిక కార్యక్రమం రెండు రోజులపాటు జరగనున్నాయి. ఈ కార్యక్రమాన్ని అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అనేక రంగాలలో ఉద్యోగ అవకాశములు విస్తృత స్థాయిలో అందుబాటులో ఉన్నాయి. పాఠ్య పుస్తకాల్లోని మూల సిద్ధాంతాలు వాటి ప్రయోగాత్మక నైపుణ్యంపై అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగ సాధన కోసము ప్రాక్టికల్ నాలెడ్జ్ ముఖ్యమైనది అని ఉద్ఘాటించారు. విద్యార్థులకు తరగతి గదిలో చెప్పే పాఠాలతో పాటు ప్రయోగశాల పరిజ్ఞానం కూడా కీలకం. ఈ ఉత్సవానికి వివిధ కళాశాలలు నుండి సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొని, సుమారు 82 ప్రాజెక్ట్‌లను ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టును వాటి ఉపయోగం గురించి అడిగి తెలుసుకు న్నారు. మొదలగు విషయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సాంకేతిక ఉత్సవంలో టెక్నికల్ క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్పో, పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రిజంటేషన్స్, ఎక్స్పర్ట్ టాక్ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార

గాదె గెలుపు సామాజిక కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు

నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో అద్భుత విజయాన్ని సాధించిన గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించడం పట్ల పిఆర్‌టియు ఎస్. రాయవరం మండలంలో గల ఉపాధ్యాయులందరికీ మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టారు పట్నంలో విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. అనంతరం మండలంలో పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలో గల రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు . మండలంలో వివిధ ప్రాంతాల్లో గల అనాథలకు ఆహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు భద్రరావు మాట్లాడుతూ శ్రీనివాసులు నాయుడు పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో దీక్షతో ముందుకి పయనించి, సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించగలరని అటువంటి సత్తా ఉన్న నాయకుడని అన్నారు. సమాజంలో గల అన్ని వర్గాలకు సహాయం చేయడంలో పిఆర్‌టియు ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, సమన్వయకర్త సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలపై చర్చ..!

విజయవంతంగా నిర్వహించేందుకు అందరిని భాగస్వాములు చేద్దాం : అధికారులు, ప్రజాప్రతినిధులు

నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

ఎన్నడు ఊహించిన విధంగా ఈ సారీ ఉత్తరాంధ్ర కలియుగ దైవం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేద్దామని అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించారు . తొమ్మిదో తేదీ రాత్రి నుంచి జరిగే ఉత్సవాల విజయవంతం పై ఆలయ అధికారులు ప్రధాన పూజారి గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు, సీఐ కే. కుమార్ స్వామి, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఎస్సై సన్నీ బాబు, ఇన్చార్జి ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ దేవస్థానం చైర్మన్లు కొప్పిశెట్టి కొండబాబు, బుజ్జి, ఆకేటి గోవిందరావు, సర్పంచ్ ప్రగడ వీరబాబు, బిజెపి జిల్లా నాయకులు కోసూరి శ్రీనివాసరావు తదితరులు చర్చించారు. ప్రధానంగా భక్తులు దర్శనాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని చర్చించారు. అందుకు అనుగుణంగా అందరితో మాట్లాడి అందరిని ఉత్సవాల విజయవంతం పై భాగస్వాములు చేద్దామని నిర్ణయించారు. ప్రధానంగా శానిటేషన్ ,వాహనాల పార్కింగ్ ,ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకునే విషయం, క్యూ లైన్ లో దర్శనాలు విషయంలో చిన్నపిల్లలకు ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోనేటట్లు అందరి దృష్టి ఉండాలని మాట్లాడారు. ప్రధానంగా త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని, ఇదే కాకుండా పుణ్యస్నానాలు ఆచరించే ప్రదేశంలో ప్రత్యేక దృష్టితో ఉండేటట్లు చూసుకోవాలని పోలీసులకు సూచించారు. గజ ఈతగాళ్లు సిద్ధం చేసే విషయంలో కూడా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఉత్సవాల ప్రాంగణాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు విషయం పైన వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అన్నదానం తోపాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పంపిణీ చేసే పలు సేవా కార్యక్రమాలపై మాట్లాడారు. ఏది ఏమైనాప్పటికీ ఉత్సవాలను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సారధ్యంలో ఊహించిన విధంగా ఈ ఏడాది జరగాలని ముందడుగు వేయాలని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,బుజ్జి తదితరులు పిలుపునిచ్చారు. ముందుగా ఇప్పటికే జరుగుతున్న ఏర్పాట్లు విషయమై ఈవో తో పాటు ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు వివరించారు. దర్శనాలకు వచ్చే వీఐపీలు విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొని వారికి దర్శనాలు చేయించి పంపించేటట్లు చూసుకోవాలని మాట్లాడారు. ఈ సమావేశంలో ఎలక్ట్రికల్ ఏఈ కృష్ణ, గ్రామ కార్యదర్శి ప్రకాష్, తోపాటు జనసేన మండల శాఖ అధ్యక్షులు వెలగా సుధాకర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కక్కిరాల సురేష్, తోట అప్పారావు, పిక్కి గంగరాజు, కొప్పిశెట్టి జగదీష్ ,తోలేటి శ్రీను, కొప్పిశెట్టి వాసు, పల్లా రాంబాబు, కొంకు పూడి దొరబాబు తదితరులు ఉన్నారు.

ఉపమాక వెంకటేశ్వర స్వామి ముస్తాబు అవుతున్న ఆలయ ప్రాంగణం .!

నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

మార్చి 9వ తేదీ నుంచి పెద్ద ఎత్తున జరిగే ఉపమాక వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవా లకు సంబంధించిన అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్వహించేందుకు ఊహించిన విధంగా ఏర్పాట్లు ప్రత్యర్థన చేస్తున్నారు. ఊహించని రీతిలో ఈ ఏడాది సుమారు రెండు లక్షల మంది వరకు భక్తులు వస్తారని అంచనాలతో ఏర్పాట్లు అందుకు అనుగుణంగా ఆలయ అధికారులు చేస్తున్నారు. లోపల షామియానాలతో సహా టెంట్లు బయట భక్తులకు ఇబ్బందులు ఎదుర్కాకుండా క్యూలైన్స్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఉపమాక

జంక్షన్ మొదలుకొని పెద్ద చెరువు బంధుర సరస్సు తోపాటు అన్ని ప్రాంతాల్లో ఉత్సవాలకు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. బందు సరస్ వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు లోతు ప్రాంతానికి వెళ్లకుండా నిర్దేశించిన స్థలంలోనే పుణ్య స్థానాలు ఆచరించే విధంగా ఏర్పాటు చేశారు. ఆలయానికి రంగురంగుల అలంకరణతో తీర్చిదిద్దుతున్నారు. ఈ ఏడాది ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక శ్రద్ధతో ముందడుగు వేస్తున్నారు. ఎప్పటికప్పుడు ఉత్సవాల విషయంలో అటు అధికారులతోని ఇటు పార్టీ శ్రేణులతోని మాట్లాడుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఉత్సవాలకు రాష్ట్ర మంత్రులను, జిల్లా అధికారులను ఆహ్వానిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ ఏడాది ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్మించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంకా నాలుగు రోజులు ఉండడంతో ఉత్సవంలో వచ్చే భక్తుల కోసం వ్యాపార రంగాలు అన్ని సిద్ధం చేసుకుంటున్నారు అన్ని సిద్ధం చేసుకుంటున్నారు. ప్రాముఖ్యం కలిగిన మసాలా దినుసులు వ్యాపారులు ఇప్పటికే ఆలయ ప్రాంగాన్ని చేరుకుంటున్నారు.

విద్యార్థులకు పోటీలు

నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాస్ పర్యవేక్షణలో సీఐకే. కుమార స్వామి నేతృత్వంలో స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సమాజంలో స్త్రీలు, పురుషులు పాత్ర పైన వివిధ పోటీలను నిర్వహించారు. పెద్ద ఎత్తున విద్యార్థినిలు ఆసక్తి చూపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు ఎనిమిదో తేదీన బహుమతులు అందజేస్తామని ఎస్సై సన్నీ బాబు తెలిపారు. ప్రిన్సిపాల్ సువర్ణ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక సబ్ స్టేషన్ పరిధిలో గురువారం విద్యుత్ సౌకర్యానికి కొంత అసౌకర్యం కలగనున్నదని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కృష్ణ బుధవారం ప్రకటనలో తెలిపారు. డి ఈ రాజశేఖర్ సూచన మేరకు ఉపమాక పరిధిలో పలు మరమ్మత్తులు కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ఇదే కాకుండా ఫీడర్ నుంచి ఆర్డీఎస్ పనుల నిమిత్తం ఈ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని చెప్పారు. వినియోగదారులు గమనించి ఉపమాక తోపాటు రాజయ్యపేట, బోయపాడు, తమ్మయ్యపేట గ్రామస్తులు సహకరించాలని కోరారు.

మానసిక ఒత్తిడి జయిస్తే మంచి భవిష్యత్తు సాధిస్తాం: వక్తలు

నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

ఎవరైనా మానసిక ఒత్తిడి కి గురికాకుండా దాన్ని జయించేందుకు ప్రయత్నిస్తే తప్పని సరిగా జీవితంలో అనుకున్న స్థానానికి చేరుకోగలుగుతామని పలువురు నిపుణులు తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నక్కపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పిఓ శ్రీవిద్య ఆధ్వర్యంలో సూపర్వైజర్ లలిత పర్యవేక్షణలో నక్కపల్లి డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు మానసిక ఒత్తిడి జయించి దాన్ని ఏ విధంగా అధిగమించవచ్చు అనే విషయం పైన అవగాహన కార్యక్రమాన్ని స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ శివయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఎన్.బి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ మాట్లాడుతూ మానసిక ఒత్తిడి గురవడం వలన ఎటువంటి ఉపయోగం లేదని, దాన్ని ఏ విధంగా దాటవేయవచ్చు అనేది మన చేతిలోనే ఉందని అన్నారు. ఒక్క అడుగు వెనుకకు వేసి ఆలోచిస్తే మానసిక ఒత్తిడి నుంచి జయించగలుగుతామని, ముందుగానే మన తాలూకా రోజువారి విధానంలో సక్రమమైన మార్గంలో నిర్ణయించుకుంటే ఏ ఒత్తిడికి గురికామని, అప్పుడే మనం అనుకున్నది జయించగలు గుతామని అన్నారు. రామకృష్ణ మిషన్ నుంచి వచ్చిన శిక్షణాన నిపుణులు రామకృష్ణ పలు విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జాన్ కిరణ్, సీడ్ ఆర్గనైజర్ అమ్మాజీ, రాజబాబు, అమరావతి, అంగన్వాడి టీచర్లు దుర్గారాణి, జయ, అపర్ణ తదితరులు ఉన్నారు.

చిన్నారులకు పౌష్టికరమైన ఆహారం అందించాలి : సూపర్వైజర్ 'లలిత'

నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న వయసును బట్టి చిన్నారులు బరువు తక్కువ ఉందని గమనించి ఆ పిల్లల తల్లులకు పిల్లలకి ఎటువంటి ఆహారం అందించాలనే దానిపైన సూపర్వైజర్ లలిత పలు ఆహార నియమాలను తెలియజేశారు. బుధవారం స్థానిక వీవర్స్ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో ప్రతినెల 5వ తేదీన జరిగే ఈసీసీఈ కార్యక్రమంలో భాగంగా తల్లులకు ఈ కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్తలు దుర్గారాణి, జయలక్ష్మి, మహిళా పోలీసులు పద్మ, ఆశ కార్యకర్త వీసం దేవి తో పాటు వైద్య సిబ్బంది తల్లులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

పిఠాపురం అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటాయించిన ఎన్టిపిసి..

అగనంపూడి, మార్చి 5, ప్రభాతవార్త

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గానికి సిఎస్ఆర్ నిధుల కింద రెండు కోట్ల రూపాయలను ఎన్టిపిసి కేటాయించింది, ఈ నిధులు ఆ నియోజకవర్గంలో హాస్పి టల్ అభివృద్ధికి, స్కూలులో కాలేజీలో ల్యాబ్, గ్రామాల్లో సిసి రోడ్లుకి, మౌలిక సదు పాయాలకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఎన్‌టిసిఎన్‌టి పిసి అధికారులు కాకినాడ చీఫ్ ప్లానింగ్ అధికారుల మధ్య ఒప్పందం జరిగింది. రానా రోజుల్లో కూడా మరిన్ని అభివృద్ధి పనుల వివిధ జిల్లాల్లో కేటాయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ కోసం ఏర్పాట్లు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ కోసం, జిల్లా, మండల స్థాయిలో ఏర్పాట్లు చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 8న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాట్లపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో వీడియో కాన్ఫరన్స్ ద్వారా ఎంపిడిఓలు, మునిసిపల్ కమీషనర్లు, సి.డి.పి.ఓ.లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8న జరగ నున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని సంబం ధిత అధికారులు సమన్వయం చేసుకొని విజయవంతం చెయ్యాలన్నారు. అదే రోజున మహిళల భద్రత కోసం మహిళా శక్తి యాప్ ను మరియు ప్రత్యేకంగా జిల్లా స్థాయిలో స్త్రీలు మరియు పిల్లల విభాగాన్ని ప్రారంభించడం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో కార్యక్రమం జరిగే ప్రదే శాలలో శక్తి యాప్ లోగో ఏర్పాటు చెయ్యాలని యాప్ గురించి మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు ఎస్పీ ఎమ్. దేవ ప్రసాద్ ను ఆదేశించారు. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొంటుండగా జిల్లా, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఈ కార్యక్రమనికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలకు హెల్త్ చెకప్ చేయాలని, మెడికల్ క్యాంపులు పెట్టాలని, న్యూట్రిషన్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని, ప్రతి మండలం మరియు యలమంచలి, నర్సీపట్నం మున్సిపాలిటీలలో ఈ కార్యక్రమన్ని నిర్వహించలని తెలిపారు. ప్రతి మండలా నికి ఒక స్వయం సహాయక బృందం సభ్యులకు సన్మానం చెయ్యాలని, జిల్లా స్థాయిలో వివిధ రంగాల్లో విజయవంతమైన మహిళలను సన్మానించాలన్నారు. మహిళా అధికారులు కూడా హాజరుకావాలని, ఈ కార్యక్రమం కోసం మినిట్ టు మినిట్ తయారు చేయాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బ్యాంకర్లు స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు ఇవ్వాలని, పీఎంఈజిపి, ఎంఎస్ఎంఈ రుణాలు, పీఎం విశ్వకర్మ, ముద్ర లోన్స్ మంజూరు చేయాలని, ప్రతి పథకం కింద ఆయా బ్యాంకుల పరిధిలో మహిళలకు రుణాలు ఇవ్వాలని, ప్రతి బ్యాంకు కూడా రుణాలు మంజూరు చేయాలని, మంజూరైన రుణాలనుఅంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా లబ్ధిదారులకు అందించాలన్నారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, జిల్లా అదనపు ఎస్పీ ఎమ్. దేవా ప్రసాద్, ఐసిడిఎస్ పిడి కె.అనంత లక్ష్మి, డిఆర్డిఏ పి.డి. శాచిదేవి, డిఎంహెచ్ఓ డా.పి.రవి కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగ రాజారావు, మెప్మా పిడి ఎన్ సరోజినీ, ఎస్సీ, బిసి కార్పొరేషన్ ఇడిలు పెంటోజీరావు, కె.పద్మ, ఎంపిడిఓలు, సి.డి.పి.ఓ.లు మునిసిపల్ కమీషనర్లు, ఇతర జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఇసిఎస్ రాజీవ్ గాంధీ పాలిటెక్నిక్ కాలేజీలో గ్లోబల్ కెరియర్ కార్యక్రమం

కసింకోట, మార్చి 5, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వారం రోజుల వేడుకల్లో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు బుధవారం కశింకోటలో గల రాజీవ్ గాంధీ ఆర్ఇసి ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో గ్లోబల్ ఛాలెంజ్ – కెరీర్ అవకాశాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.ఉమా శంకర్ "పాలిటెక్నిక్ విద్యతో ఉజ్జ్వల భవిష్యత్తు మరియు స్త్రీ శక్తి" అనే అంశంపై మాట్లాడుతూ డిప్లొమా చేసిన విద్యార్థినులకు పరిశ్రమలలో మరియు ప్రభుత్వ రంగ సంస్థల్లో అద్భుత అవకాశాలు వున్నాయని, స్త్రీలు స్వతహాగా శక్తి, యుక్తి, సహణాలను కలిగి ఉంటారని, ఏ రంగంలో అయినా పురుషులకు ధీటుగా రాణించగలరు అన్నారు. ప్రపంచంలో ఎంతో మంది మహిళలు ఉదాహరణలుగా నిలుస్తారని చెప్పారు. వారిని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలబడేలా కృషి చేయాలని సూచనలు చేసారు. సూపర్వైజర్ సుచరిత పౌష్టిక ఆహారం తీసుకోవాల్సిన అవసరం గూర్చి సలహాలు, సూచనలు చేసారు. కళాశాల అసోసియేట్ ప్రిన్సిపల్ కె.శివ, విభాగాధిపతులు రమణకుమార్, గణేష్, జగన్మోహినిలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి

అనకాపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

ఉపాధి హామీ కార్మికులు బకాయి పడ్డ ఆరు వారాల వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం గని శెట్టి మునగపాక మండలం, వెంకటాపురం గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో పని ప్రాంతంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గనిశెట్టి మాట్లాడుతూ ఆరువారాలుగా పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికులకు వేతనాలు చెల్లించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి వారం వేతనాలు చెల్లించాలని, పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని, తట్టకీ పారకి గుణపాంకి డబ్బులు చెల్లించాలని, మంచినీరు, టెంట్లు, మెడికల్ కిట్లు ఉంచాలని డిమాండ్ చేశారు. రోజుకి వేతనం 600 రూపాయలు చెల్లించాలని అన్నారు. 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 12న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గని శెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు పసుపు రెడ్డి నర్సింగరావు, కడియం పద్మ, పి గోవిందమ్మ, జి నాగమణి, ఎస్ రాము, సిహెచ్. ఆదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ ఆంజనేయస్వామి 21వ ఆలయ వార్షికోత్సవం

కసింకోట, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని ఉగ్గినపాలెం గ్రామ శివారు జాతీయ రహదారి వద్ద గల ఉగినపాలెం మాజీ సర్పంచ్ స్వర్గీయ కలగా రామ్ నాయుడు కలగా రామునాయుడు నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ 21వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జనసేన నేత కలగా గోవిందు ఆధ్వర్యంలో స్వామివారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోలాటాలు, భజనలు, డ్యాన్స్ బేబీ డ్యాన్స్ బేబీ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనకాపల్లి జనసేన ఇన్చార్జ్ బీమర్శెట్టి రాంకీ, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు కాయల మురళి, గొంతెన శ్రీనివాసరావు, వేవి గోపికృష్ణ, అసిరెడ్డి శ్రీనివాసరావు, దొడ్డి నాగేశ్వరరావు, దాడి నాగరాజు, కర్రి సత్యనారాయణ, తదితర నాయకులు పాల్గొని శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం, సాయంత్రం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కలగా అప్పారావు, కలగా రమేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా రక్షణ.. డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక చర్యలు... ఎస్పీ తుహిన్ సిన్హా

గొలుగొండ, మార్చి 5, ప్రభాతవార్త

మహిళలపై జరుగుతున్న దాడులను నియంత్రణకు... డ్రగ్స్ అక్రమ రవాణా పై కూడా ప్రత్యేకంగా ఉంచి నియంత్రణ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. బుధవారం గొలుగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శిం చారు. ఈ సందర్భంగా స్టేషన్లో రికార్డుల ను పరిశీలించి నమోదు అవుతున్న కేసుల వివరాలను ఆరా తీశారు. మహిళా రక్షణ, గంజాయి అక్రమ రవాణా, లా అండ్ ఆర్డర్‌తో పాటు ట్రాఫిక్ నియంత్రణతో పాటు ఆచరణ పై కూడా పలు సూచనలు సలహాలు అందజేశారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దాడులపై ఉపేక్షించేది లేదని తక్షణ చర్యలకు కేసులు నమోదు చేస్తామని అన్నారు. నమోదవుతున్న కేసు పరిష్కారంపై ఆరా తీశారు. గంజాయి అక్రమ రవాణా జరుగుతున్న మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మైదాన ప్రాంతాల మీదుగా అక్రమ రవాణా జరుగుతున్న గంజాయి నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. ఎస్పి వెంట నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు, సిఐ రేవతమ్మ, ఎస్ఐలు పి.రామారావు సిబ్బంది పాల్గొన్నారు.

జి.కోడూరులో శరవేగంగా జరుగుతున్న పారిశుధ్య పనులు

మాకవరపాలెం, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలో జి.కోడూరు పంచాయతీలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతు న్నాయి. పారిశుద్యం అడ్వానంగా ఉన్న గ్రామంలో పంచాయతీ సెక్రటరీ చొరవతో ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు జి. కోడూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మళ్ల జైబాబు (జగన్నాధరావు) తెలిపారు. కోడూరు పంచా యతీలో ఇంతవరకు పంచాయతీ పాలకులు నిర్లక్ష్యంతో పారిశుద్యం మరుగున పడిందన్నారు. కోడూరు ప్రజలు సహకారంతో గ్రామంలో అవసరమై న అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు జైబాబు అన్నారు. జేసీపీ సహకారం పారిశుద్యం పూర్తి స్థాయిలో చేపట్టడం జరిగిందని జైబాబు తెలిపారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలి

కసింకోట, మార్చి 5, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జేఏసీ పిలుపు మేరకు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాలు, పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్లుకు మినిమం టైం స్కేలు వర్తింపచేయాలని బుధవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ అధ్యక్షుడు తట్టా కృష్ణ మాట్లా డుతూ సమ్మె కాలపు ఒప్పందాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గత 13 సంవత్సరాల నుండి పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు ఈ ఉద్యోగులపై నీత కన్ను వేస్తున్నాయని వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ ఉద్యోగాలను ప్రభుత్వం గుర్తించి మినిమం స్కేలు వర్తింపచేయాలని ప్రభుత్వా న్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు ఝాన్సీ. వసంత, రామలక్ష్మి, లక్ష్మణ, రవి తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరణ

ఐటిడి ఏ ఇన్చార్జి పి ఓ, జె.సి డా. ఎం.జె. అభిషేక్ గౌడ

పాడేరు,మార్చి5, ప్రభాతవార్త:

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగ యువతకు సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఐటిడి ఏ ఇన్చార్జి పి. ఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 100 మంది గిరిజన యువతకు వేపగుంట యూత్ శిక్షణా కేంద్రంలో శిక్షణ అందిస్తామన్నారు. ఈ నెల 6వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఐటిడి ఏ కార్యాలయంలో దరఖాస్తులు పంపిణీచేసి స్వీకరిస్తమన్నారు. 13వ తేదీన దరఖాస్తులు స్వీకరణ గడువు ముగిస్తుందన్నారు 14,15 35 హాలుటికెట్లు జారీ చేస్తారన్నారు. 16 వతేదీన దరఖాస్తు చేసిన అభ్యర్థులకు మొదటి స్క్రీనింగ్ టెస్టు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి స్క్రీనింగ్ టెస్టులో అర్హత సాధించిన అభ్యర్థులకు 20వ తేదీ నుండి 22 వరకు రెండవ స్క్రీనింగ్ టెస్టుకు హాలు టికెట్లు జారీ చేస్తారని పేర్కొన్నారు.పాడేరు ఐటిడి ఏ పరిధిలోని డిగ్రీ ఉత్తీర్ణులైనజె.సి నిరుద్యోగ గిరిజన యువతకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సివిల్స్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాడేరు గిరి కైలాస క్షేత్రంలో ఉగాది ఆధ్యాత్మిక సామాజిక సేవ పురస్కారాలు- 2025

ప్రఖ్యాత కూచిపూడి నాట్య ప్రదర్శన..సాంస్కృతిక కార్యక్రమాలు:

పాడేరు,మార్చ్5,ప్రభాతవార్త:

తెలుగు సంవత్సరాది, ఉగాది శ్రీ విశ్వవసునామ సంవత్సర ఉగాది వేడుకలు గిరి కైలాస క్షేత్రంలో పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం లో ఈనెల 30 వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గం నుంచి 7-30 వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నామనీ ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు పేర్కొన్నారు.ఉగాది సందర్భగా ఆలయంలో ప్రధాన ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామని అయన తెలిపారు. ఇందులో భాగంగా రుపంచాంగ శ్రావణం, ఉగాది ఆధ్యాత్మిక సేవ పురస్కారాలు. ప్రఖ్యాత కూచిపూడి నాట్య ప్రదర్శన, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి, శివ ఆశీర్వచన కార్యక్రమం,ఉగాది పచ్చడి (ప్రసాదం) పంపిణీ,భక్తులకు అల్పాహారం.శ్రీ భగవద్గీత- శ్లోక పఠన పోటీలు చిన్నారులతో నిర్వహించనున్నామనీ ధర్మకర్త సింహాచలం నాయుడు తెలిపారు.ఉగాది ఆధ్యాత్మిక సామాజిక సేవ పురస్కారాలు- 2025 కార్యక్రమం ఆధ్యాత్మిక సేవా బృందం - ఆలయ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించనున్నామనీ ధర్మకర్త తెలిపారు..ఉగాది ఆధ్యాత్మిక సామాజిక సేవ పురస్కారాలు కార్యక్రమంలో అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, కొట్టగుల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాల్లో ఫీడింగ్ గదులు

డుంబ్రిగుడ, రూరల్, మార్చి 05ప్రభాత వార్త :

ప్రభుత్వ కార్యాలయాల్లో శిశువుకు పాలిచ్చే గదులను మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, ఐసీడీఎస్ ఆధ్వర్యాన ఏర్పాటు చేశారు. స్థానిక సీడీపీవో నీలిమ సిబ్బందితో మండల పరిషత్తు, తహసీల్దార్ కార్యాలయాల్లో పీడింగ్ గదులను ఏర్పాటు చేశారు ప్రభుత్వ శాఖల మహిళా ఉద్యోగులు, కార్యాలయ పనుల నిమిత్తం వచ్చే బాలింతలకు ప్రత్యేకంగా పీడింగ్ గదులను ప్రభుత్వం ఆదేశాలతో కేటాయించారు. ఇన్చార్జి తహసీల్దార్ ముజీబ్, ఎంపీడీవో ప్రేమ్సాగర్, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

41వ రోజుకు చేరిన దీక్ష

డుంబ్రిగుడ, రూరల్,మార్చి 05ప్రభాత వార్త :

ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయానికి భూములిచ్చిన గిరిజనులు చేపట్టిన ఆందోళన దీక్ష 41వ రోజుకు చేరుకుంది. బాధితగిరిజనులు రాంచందర్, డొంబు మాట్లాడుతూ నెల రోజులుగా ఉపాధి కల్పించాలని దీక్ష చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో భూములిచ్చి రోడ్డున పడ్డామని ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత గిరిజనులు దీక్షకు మాజీ ఎంపీటీసీ రాందాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరాశురాం సంఘీభావాన్ని ప్రకటించారు.

అంగన్వాడి కేంద్రంలో ఘనంగా ఈసీసీఈ దినోత్సవం

అరకులోయ, మార్చి 5, ప్రభాత వార్త :-

అరకలోయ కొండవీధి అంగన్వాడి కేంద్రంలో బుధవారం పూర్వ బాల్య దశ సంరక్షణ విద్య (ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్) దినోత్సవం ఘనంగా జరిగింది. ఈసీసీఈ దినోత్సవ సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి విచ్చేసిన తల్లిదండ్రులకు చిన్నారుల ప్రతిభ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసీడీఎస్ పిఓ శారద మాట్లాడుతూ 2030 నాటికి దేశవ్యాప్తంగా నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య, పిల్లల సమగ్ర అభివృద్ధి, సంరక్షణ అందరికీ సాధ్యమైనంత తొందరగా అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రం చిన్నారులను ఆకర్షించేలా రకరకాల బొమ్మలు, వస్తువులతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ అరుణశ్రీ,, అంగన్వాడి కార్యకర్త దురియా నిర్మల తదితరులు పాల్గొన్నారు.

దిశ చూపించారు.. దూరం మరిచారు..!

అన్నవరంలో సిగ్నల్ బోర్డు తీరుపై ప్రయాణికుల ఎద్దేవా ...

చింతపల్లి,మార్చి 5 ప్రభాతవార్త.

'దిశ చూపించారు, కానీ దూరం మరిచారు ' అంటూ మండలంలోని అన్నవరంలో ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేసిన గ్రామాలకు వెళ్లే మార్గం, కిలోమీటర్లు చూపించే బోర్డు తీరుపై ప్రయాణికులు ఎద్దేవా చేస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేసిన ఈ బోర్డులో దిశ చూపించారు కానీ, ఏ గ్రామం ఎంతెంత దూరంలో ఉందో తెలిపే విధంగా కిలోమీటర్లు రాయడం మరిచారు. దీంతోఅధికారుల తీరుపై వాహన చోధకులు సెటైర్లు వేస్తున్నారు.

జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకాన్ని

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

చింతపల్లి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు పి. చంద్రశేఖర్.

చింతపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.

జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు పి .చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక పశుసంవర్ధక కార్యాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, బ్రుసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఈనెల ఒకటి నుండి ప్రారంభించామన్నారు. ఈ రెండు టీకాలను ఉచితంగా రైతుల పశువులకు వేయడం జరుగుతుందన్నారు. అలాగే 75% సబ్సిడీతో పశు బీమా పథకం నిధులను ప్రతి కేంద్రానికి మంజూరు చేయడం జరిగిందనిఅన్నారు. రైతులందరూ పశువులకు భీమా చేయించుకోవాలని సూచించారు. ఈ భీమా పథకంలో భాగంగా ఆడ, మగ నాటు పశువులకు 15 వేల రూపాయలు, శంకర్ జాతి కి చెందిన పశువులకు 30 వేల రూపాయలు బీమా చేయడం జరుగుతుందన్నారు. భీమా విలువలను 75% ప్రభుత్వం చెల్లిస్తుందని, 25% రైతులు భరించాలన్నారు. సకాలంలో పశువులకు టీకాలు వేయించి వ్యాధులను నిర్మూలన చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే గాలికుంటు వ్యాధి, బ్రూస్ ఎల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలు పూర్తి ఉచితంగా చేయడం జరుగుతుందని దీనిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. శాలిని, డాక్టర్. దమయంతి, సచివాలయ సహాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

8న ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

వర్చువల్ లో జిల్లా అధికారులను ఆదేశించిన మంత్రి సంధ్యారాణి:

పాడేరు,మార్చ్5, ప్రభాతవార్త:

ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురష్కరించుకుని జిల్లాలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ డా. ఎం జే అభిషేక్ గౌడ ఆదేశించారు. బుధవారం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో జేసి మాట్లాడుతూ నియోజకవర్గం ఫరిధిలో ప్రతి ఐటిడిఎలో, అదేవిధంగా మండల స్థాయిలో కూడా నిర్వహించాలని అయన సూచించారు.జిల్లా ప్రధాన కేంద్రంలో కనీసం మూడు వేల మందితో సమావేశం ఏర్పాటు చేయాలని, వివిధ రంగాలలో నిష్ణాతులను, ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి వారిని సత్కరించాలని జెసి సూచించారు.వివిధ పథకాల లబ్ధిని అందజేసేందుకు లబ్ధిదారులను గుర్తించి వారికి బ్యాంక్ లింకేజ్, రుణాల మంజూరు ఉత్తర్వులు, చెక్కులు అందజేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న కార్యక్రమం ముఖ్యమంత్రి ప్రసంగాన్ని లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాటు చేయాలన్నారు. మండల స్థాయిలో ఎంపిడిఓలు మండల సమావేశ మందిరాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయా కార్యక్రమాలలో పెద్ద ఎత్తున మహిళలను భాగస్వామ్యం చేయాలన్నారు. ముఖ్యంగా ప్రజా ప్రతినిధులను,మహిళా ప్రజా ప్రతినిధులను,వివిధ రంగాలలో విధులు నిర్వహిస్తున్న మహిళలు, ఎస్ హెచ్ జి మహిళలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో పని చేస్తున్న మహిళలు మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని, వారి విజయగాధలు వినిపించి అందర్నీ చైతన్య పరిచి మహిళా సాధికారత వైపు ప్రోత్సహించాలని జేసి అభిషేక్ గౌడ కోరారు.
ముందుగా అమరావతి నుండి రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి వర్చువల్ విధానంలో మాట్లాడుతూ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగానిర్వహించాలని, మహిళా రక్షణ, భద్రత, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారికి తెలియజేయాలని మంత్రి సంధ్యారాణి సూచించారు. గత ఐదేళ్లుగా మహిళలు నిర్లక్ష్యానికి గురయ్యారని ఆమె తెలిపారు. అదేవిధంగా మార్చి 8వ తేదీ నుండి ఫైలట్ ప్రాజెక్ట్ గా ప్రారంభ%శీ% కానున్న టైలరింగ్ శిక్షణపై అవగాహన కల్పించాలని, భవిష్యత్తులో వారికి అందించబోయే లబ్ధిని తెలియజేయాలని మంత్రి సూచిచారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే. పద్మలత, ఐసిడిఎస్, డిఆర్ డిఎల పిడిలు ఎన్.సూర్యలక్ష్మి, వి. మురళి, గిరిజన సంక్షేమ ఇంచార్జి డీ డీ ఎల్. రజని, డిఎంహెచ్ఓ డా. జమాల్ బాషా, ఎల్ డి ఎం. మోతు నాయుడు, పరిశ్రమల అధికారి జి. రవి శంకర్, డిపిఆర్ఓ పి. గోవింద రాజులు, తదితరులు పాల్గొన్నారు.

శహభాష్ ఎంవివి.. వెల్ పికప్,కీప్ ఇట్ అప్..!

జిసిసి మాజీచైర్మన్ ఎంవివి ప్రసాద్ కు మంత్రి లోకేష్ బాబు కితాబు

కొయ్యూరు మార్చి 5 ప్రభాతవార్త

మంచి పనితీరు కనబరిచి ఎమ్మెల్సీ గెలుపుకై చేసారంటూ, ఇదే పనితీరును ఇలాగే కొనసాగించి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని జిసిసి మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్ ను ఉద్దేశించి రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు అభినందించినట్టు తెలియ వచ్చింది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో కూటమి అభ్యర్థి యైన పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు కోసం రాజనగరం నియోజవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అబ్జర్వర్ గా నియమితులైన జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్ విశేష కృషి చేయడంతో ఈ మేరకు రాష్ట్ర విద్య ,ఐటీశాఖామాత్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యైన నారా లోకేష్ బాబు అభినందించినట్టు ఎం వి వి ప్రసాద్ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ బాబు కు పాడేరు నియోజవర్గంలో ఉన్న వివిధ ప్రధాన ప్రజా సమస్యలగూర్చి, అలాగే పాడేరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ బలోపేతంకై చేస్తున్న కార్యక్రమాల గూర్చి ఎం వి వి ప్రసాద్ వివరించినట్టు తెలిపారు.

రాష్ట్రీయ బాలల స్వాస్థ్య కార్యక్రమం

పాడేరు,మార్చ్5,ప్రభాతవార్త:

జాతీయ ఆరోగ్య మిషన్ "రాష్ట్రీయ బాలల స్వాస్థ్య కార్యక్రమం (అర్ బి ఎస్ కె) మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఆధ్వర్యంలో ఒకరోజు ఓరియంటేషన్ ప్రోగ్రాం పాడేరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సమావేశ మందిరంలో బుదవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.జమల్ బాషా ముఖ్యఅతిథిగా హాజరై పిల్లలపై లైంగిక దాడులు జరగకుండా చూసుకోవడం తల్లిదండ్రుల బాధ్యత మాత్రమే కాకుండా మన అందరి బాధ్యత అయన అన్నారు. దీనిపై సమాజం జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బాల స్వస్థ కార్యక్రమం నుండి ఉదయ్ కుమార్ సైకాలజిస్ట్ సందేశాన్నిస్తూ ఈరోజుల్లో పిల్లలు పలు లైంగిక వేధింపులకు గురి అవుతున్నారని వీటి నుండి పిల్లలను ఏ విధంగా అప్రమత్తం చేయాలో అని పూర్వకాలంలో ఉమ్మడి కుటుంబాలుగా ఉండేవని నేడు స్వతంత్ర కుటుంబాలుగా జీవించటం వలన పిల్లలు ఎదుగుదలకు సరైన పిల్లల ఎదుగుదలకు సరైన విషయాలు బోధించడం లేదన్నారు. పిల్లలకు ఏది మంచో, ఏది చెడు స్కూల్ టీచర్స్ తెలియజేయాలని చాలా విషయాల మీద పిల్లలను కాపాడుకోవడం ఎలా అనేదాని మీద అనేక విషయాలు అయన అవగాహన పరిచారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రామ్ ఆఫీసర్స్, వైద్యాధికారులు, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్, ఎ టి డ బ్ల్యూ ఓ లు,సేవా శిక్ష అభియాన్,ప్రోగ్రాం ఆఫీసర్, చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్, ఆర్.బి.ఎస్.కే మెడికల్ ఆఫీసర్స్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎన్నికలు ఏవైనా సరే ప్రజల చూపు కూటమి పార్టీ వైపు:

రాష్ట్ర జీసీసీ చైర్మన్. కిడారి. శ్రావణ్ కుమార్:

పాడేరు,మార్చ్5,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ శివలింగ పురం గ్రామం లో అనంతగిరి మండల నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడిన అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర జీసీసీ చైర్మన్. కిడారి శ్రావణ్ కుమార్. ఈ సందర్భం గా చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం లో జరిగిన పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించిన పట్టభద్రుల అందరికీ ధన్య వాదములు తెలిపారు. కూటమి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నిరుద్యోగులు ఉపాధి ఉద్యోగుల అవకాశాలు కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని ప్రజా సమస్యలు పరిష్కరించే సత్తా కూటమి ప్రభుత్వానికే ఉందని నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం విజన్ ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని దావూస్ వెళ్లి కంపెనీలతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరి ఉన్నారని. ఉద్యోగస్తుల సమస్యలు రైతులు నిరుద్యోగుల పరిష్కారం కావడానికి కూటమి ప్రభుత్వం నమ్మకం ఉంచి ఎమ్మెల్సీ అభ్యర్థిల గెలుపుకు ప్రతి ఒక్క పట్టా భద్రుడు కృషి చేశారు అని అన్నారు. వాళ్ల నమ్మకాన్ని వమ్ము చైయకుండా పని చేస్తాం అని అన్నారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు బుజ్జి బాబు, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, వైస్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ అప్పారావు ,క్లస్టర్ ఇంచార్జ్ జోగులు నిర్మల యూనిట్ ఇంచార్జులు బిడ్డ లక్ష్మణ్, దేముడు, సుందరరావు, నేగలీ సమర్థి ,దొన్ను హరి ,బూత్ ఇంచార్జ్ మాజీ ఎంపీటీసీ దేముడు, మాజీ సర్పంచ్ దొన్ను,మాజీ సర్పంచ్ దొన్ను, టీడీపీ నాయకులు వీరమల్లు, శివ, సన్ని బాబు, తిరుపతిరావు, శ్యామ్, మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

9వ తేదీన పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవ తేదీల ఖారారుకు సమావేశం

పాడేరు,మార్చ్5,ప్రభాతవార్త:

పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో పాడేరు శాసనసభ్యులు మరియు ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్యక్షతన ఈ నెల9 వ తేదీ ఆదివారం సాయంత్రం మూడు గంటలకు పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మ వారి జాతర మహోత్సవాలు తేదీలు ఖరారు చేసేందుకు సమావేశం ప్రకటన మరియు ఉత్సవ కమిటీ ని ప్రకటన చేయుట గురించి సమావేశం నిర్వహించ నున్నామనీ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లుకోటి బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున పూర్వ ఆలయ కమిటీ చైర్మన్లు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శిలు,గౌరవ ఆలయ నిర్మాణంలో ప్రధాన భాగ్యస్వాములు వారి కుటుంబ సభ్యులు, గిరిజన సంఘాలు,ఉద్యోగ సంఘాలు,వ్యాపార సంఘాలు, పాడేరు గ్రామ పెద్దలు, పాడేరు పుర ప్రజలు, పత్రిక విలేకరులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈ సమావేశానికి విధిగా హాజరై విజయవంతం చేసి పలు సలహాలు సూచనలు చేయాలనీ ఆలయ ప్రధాన కార్యదర్శి కోటిబాబు కోరారు.

చింతపల్లి ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

డి సి హెచ్ ఎస్. కే. లక్ష్మి

చింతపల్లి మార్చి 5 ప్రభాతవార్త.

అల్లూరి సీతారామరాజు జిల్లా డిసిహెచ్ఎస్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారిగా డాక్టర్. కే లక్ష్మి చింతపల్లి ఏరియా ఆసుపత్రిని బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలను గూర్చి నేరుగా రోగుల వద్దకే వెళ్లి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ల్యాబ్ లో అందుతున్న రక్త పరీక్ష వివరాలను ఎస్ ఎన్ సి యు లో అందుతున్న సేవలను ఆసుపత్రి సూపర్డెంట్ ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యులతోను మరియు సిబ్బందితోను విడివిడిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ప్రత్యేక వైద్యుల నియామకం కొరకు కమిషనర్ తో మాట్లాడుతానని చెప్పడం జరిగింది. తర్వాతనూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రికి వెళ్లి, ఆసుపత్రి ఎప్పటికీ అందుబాటులోకి వస్తుందని ఇంజనీర్ నీ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ ఇందిరా ప్రియాంక, డాక్టర్. రుక్మిణి, డాక్టర్. భారతి, డాక్టర్. ప్రభావతి, డాక్టర్. లావణ్య, డాక్టర్. చంద్రశేఖర్, డాక్టర్ సాయి కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

నెలాఖరికల్లా వందశాతం ఇంటి పనులను వసూలు చేయాలి

పాడేరు డి ఎల్ పి ఓ కుమార్.

చింతపల్లి మార్చి 5 ప్రభాతవార్త.

మార్చి నెలాఖరు నాటికి 100% ఇంటి పనులను వసూలు చేయాలని పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్. కుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి వచ్చిన ఆయన మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో యూఎస్ వి శ్రీనివాస్ రావు తో కలిసి పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీలు వారీగా ప్రస్తుతం ఉన్న గ్రామాలు జనాభా వారికి ఉన్న తాగునీటి వనరులు వంటి అన్ని అంశాల పైన సమగ్రంగా వివరాలు సేకరించాలన్నారు. వేసవిలో తాగునీటి కి ఇబ్బందులు ఎదురయ్యే గ్రామాలను ముందుగానే గుర్తించి వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి ,వాటికి అవసరమైన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి పన్నుల వసూళ్లలో పాడేరు డివిజను చాలా మందకొ డిగా ఉన్నాయన్నారు. పంచాయితీలకు ఆదాయం వచ్చే ఇంటి పనుల వసూలు పట్ల కార్యదర్శులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి 10 నాటికి 50% మార్చి నెలకరునాటికి 100% పన్నులను వసూలు చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. బయోమెట్రిక్ ఆధారంగానే వీరికి వేతనాలు చెల్లిస్తామని డి ఎల్ పి ఓ కుమార్ తెలిపారు.

పీహెచ్ సీని సందర్శించిన ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రశాంతి

గొలుగొండ, మార్చి 5, ప్రభాతవార్త

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ప్రోగ్రామింగ్ అధికారిని డాక్టర్ ప్రశాంతి బుధవారం సందర్శించారు. ముందుగా ఆసుపత్రి మొత్తం పరిశీలించి రోగులతో మాట్లాడారు. అనంతరం అన్ని రికార్డులను తనిఖీ చేసి అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అలాగే జోగంపేట హెచ్‌డబ్ల్యుసిని సందర్శించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండింటిలోనూ ఎన్‌సిడి 3.0 సర్వే గురించి ఆరా తీశారు, ఎన్‌సిడి స్క్రీనింగ్‌కు సంబంధించి ఇంటి సందర్శనలు కూడా కుటుంబ సభ్యులతో సంకర్షణ చెందాయి. యూపిఐ సెషన్ సైట్ అందుబాటులో ఉందని అన్నారు. హెచ్‌డబ్ల్యూసి అన్ని రికార్డులు ధ్రువీకరించామని, ఎన్సిడి సర్వేపై పలు సూచనలు అందజేశారు కార్యక్రమంలో డా.శ్యాంకుమార్ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

పాయకరావుపేటలో నాటు సారా దుష్ప్రభావాలపై కళాజాత ద్వారా అవగాహన

పాయకరావుపేట రూరల్, మార్చి 5, ప్రభాతవార్త

నాటుసారా వలన కలిగే అనర్థాలు, దుష్ప్రభావాలను స్థానికులకు వివరిస్తూ బుధవారం పాయకరావుపేటలో కళాజాత (బుర్రకథ) కార్యక్రమం నిర్వహించారు. పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిఐ జి.శ్రీనివాసు ఆధ్వర్యంలో ఈ కళాజాత కార్యక్ర మం జరిగింది. గ్రామసభ నిర్వహించి స్థానికులకు నాటు సారా వల్ల కలిగే దుష్ప్రవాలను సిఐ శ్రీనివాసు వివరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిఐ శ్రీనివాసు మాట్లాడుతూ నాటుసారా అమ్మినా, తయారు చేసినా ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. నాటుసారా సంబంధిత ఫిర్యాదుల కొరకు14405 టోల్ ఫ్రీ నెంబరుకు తెలియజేయాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను నాటుసారా రహితంగా తయారు చేసేందుకు ప్రభుత్వం 'నవోదయం 2.0' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని, ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, మహిళా పోలీసులు, జెడ్పిటిసి లంక సూర్యనారాయణ, గ్రామ పెద్దలు పెదపాటి మేఘరంజన్, కశింకోట సత్తిబాబు, గంపల చినరాజు, ఇంజరపు సూరిబాబు, గారా చంటి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులను, రైతులను విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

నర్సీపట్నం,మార్చి 5,ప్రభాతవార్త

నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కూలీల తో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆఫీసులో డిటీకి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెలుగుల అర్జునరావు, మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ తో రైతాంగానికి, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి, వ్యవసాయ కార్మికులకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజుకు రూ.700 కూలీ ఇవ్వాలని, ఉపాధి పని యంత్రాలతో కాకుండా మనుషులతో చేయించాలని, వలసలు నివారించాలని డిమాండ్ చేశారు. ఎండాకాలంలో ఉపాధి హామీ కూలీలకు టెంట్లు, నీళ్లు, మజ్జిగ మెడికల్ కిట్లు సదు పాయం కల్పించాలని, 50 సంవత్సరాలు నిండిన వృద్ధులైన వ్యవసాయ కార్మికులకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా డిమాండ్ చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు శివలంక కొండలరావు, నల్లబిల్లి. శ్రీరామ్ మూర్తి, ఎం.భాస్కరరావు, రైతు సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు మర్రి బాబులు, మేకా సత్యనారాయణ, డి.రాంబాబు, ఎల్వి.రమణ, శెట్టి పైడియ్య, ఆదిరెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ సభ పోస్టర్ల ఆవిష్కరణ

నర్సీపట్నం, మార్చి 5,ప్రభాతవార్త

నర్సీపట్నం జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 14న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్లను బుధవారం విడుదల చేశారు. గణేశ్ మాట్లాడుతూ ఈ ఆవిర్భావ సభకు భారీగా జన సేన నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు పాల్గని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మారిశెట్టి రాజా, అశ్విన్, బైనా మురళి, గణేష్, ప్రగాఢ చినబాబు, కర్రి సంతోష్, నాని, కిరణ్, లంక వీరపాత్రుడు, చిరంజీవి శ్రీను, నాలుగు మండలాల జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాదెండ్ల మనోహర్‌ని కలిసిన నర్సీపట్నం నియోజవర్గం ఇంచార్జ్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర

నర్సీపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

విజయవాడ అమరావతి సచివాలయంలో రాష్ట్ర జనసేన పార్టీ పిఎసిఎస్ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నాదెండ్ల మనోహర్‌ని బుధవారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజక వర్గం ఇంచార్జ్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్య చంద్ర మర్యాదపూర్వకంగా కలిసి నియోజక వర్గంలో గల పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. మనోహర్ 14న జరగబోయే జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు.

మేడిశెట్టి వరప్రసాద్‌కు 10 వేలు ఆర్థిక సహాయం అందజేసిన శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్

పాయకరావుపేట రూరల్, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని వెంకటనగరం పంచాయతీ, రాజా నగరం గ్రామానికి చెందిన మేడిశెట్టి వర ప్రసాద్ ఇటీ వల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడ్డాడు. ఈ విషయం తెలుసు కున్న శ్రీ స్ఫూర్తి ఫౌండే షన్ బుధ వారం మేడిశెట్టి వరప్రసాద్‌కు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేసింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు (ఎన్ఎస్ఆర్), ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆరు కేజీలు గంజాయి పట్టివేత

కసింకోట, మార్చి 5, ప్రభాతవార్త

కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు ఆదేశాల మేరకు కసింకోట ఆర్టిసి బస్సు స్టేషన్లో 6 కేజీల గంజాయితో ఒక వ్యక్తిని ఎస్సై మనోజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సూర్యరావు, కానిస్టేబుల్ రాజశేఖర్, మహేష్ నేతృత్వంలో పట్టుకున్నట్లు తెలిపారు. ఎస్ఐ మనోజ్‌కుమార్ తెలిపిన కథనం ప్రకారం కసింకోట ఆర్టీసీ బస్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, తమిళనాడు రాష్ట్రం దిడింగ గల్ జిల్లాకు చెందిన నిందితుడు యువ రాజా చిన్ని స్వామి పోలీసులు చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు అప్రమాత్తమై నిందితున్ని పట్టుకున్నట్టు తెలిపారు. అతను వద్ద రెండు కేజీలు చొప్పున మూడు ప్యాకెట్లు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు గంజాయిని పాడేరు నుండి కొనుగోలు చేసినట్టు పోలీసులు అంగీకరించాడని తెలిపారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కి పంపినట్లు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు సిఐ ఎ.స్వామినాయుడు ఆదేశాల మేరకు, ఎస్ఐ మనోజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సూర్యరావు, కానిస్టేబుళ్లు మహేష్, రాజశేఖర్ నేతృత్వంలో కశింకోట ఆర్టీసీ బస్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో, తమిళనాడు రాష్ట్రం, దిండిగల్ జిల్లాకు చెందిన నిందితుడు యువరాజా చిన్నస్వామి గంజాయితో ఉండగా, పోలీసులను చూసి పారిపేందుకు ప్రయత్నించాడు. పోలీసులు నిందితున్ని పట్టుకొని అతని వద్ద నుండి 6 కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితుడు పాడేరు ఏజెన్సీ నుండి గంజాయిని కొనుగోడు చేసినట్లు పోలీసుల వద్ద అంగీకరించాడని చెప్పారు. అతనినీ అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు చెప్పారు.

గొనగాల కుటుంబాన్ని పరామర్శించిన వైకాపా నేత వీసం

నక్కపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని పెద్దదొడ్డిగళ్ళు శివారు మాజీ ఎంపిటిసి గొనగాల రామకృష్ణ కుటుంబాన్ని రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు వీసం రామకృష్ణ పరామర్శించారు. రామకృష్ణ తండ్రి మృతి చెందిన విషయం తెలుసుకున్న రామకృష్ణ ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు పరామర్శించిన వాటిలో ఎంపీటీసీ సభ్యులు గొర్ల గోవిందు, ఉప్మాక మాజీ సర్పంచ్ మన బాల తాతారావు ఉన్నారు.

ఎస్.నర్సాపురం జెడ్పీ హై స్కూల్ భూమిని సర్వే చేసి, ఆక్రమణలను తొలగించాలి

పాయకరావుపేట రూరల్, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని ఎస్ నర్సాపురం జెడ్పీ హై స్కూలుకు చెందిన భూమి ఆక్రమణకు గురైందని, రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించి పాఠశాలకు చెందిన భూమిని సర్వే చేసి, ఆక్రమణలను తొలగించి సంబంధిత భూమిని పాఠశాలకు అప్పగించాలని పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ మాసా ఈశ్వరరావు బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పాఠశాలకు చెందిన భూమిని కొంత మంది వ్యక్తులు ఆక్రమించుకొని అమ్మకాలు కూడా చేశారని ఈశ్వరావు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు ఈ భూమిని వెంటనే సర్వే చేయించి రికార్డుల ప్రకారం సరిహద్దులతో సహా పాఠశాలకు అప్పగించాలని రెవెన్యూ అధికారులను కమిటీ ఛైర్మన్ ఈశ్వరావు కోరారు.

సెంట్రల్ జైల్లో ప్రశాంతంగా జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

ఆరిలోవ, మార్చి 5, ప్రభాతవార్త

మార్చు 3వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ వారి ఇంటర్మీడి యట్ కోర్సు పబ్లిక్ పరీక్షలు విశాఖ కేంద్రకారాగారం నందు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది విశాఖపట్నం సెం ట్రల్ జైలు నుండి 10 మంది ముద్దా యిలు రెగ్యులర్ గాను, 5 మంది ముద్దా యిలు సప్లమెంటరీకి గాను ఇంటర్మీడి యట్ కోర్సుకు రిజిస్ట్రేషన్ అయ్యారు. వీరిలో 4 ముద్దాయిలు రాజమండ్రి జైలుకు ట్రాన్స్ఫర్ అవ్వడంతో వారు హాజరు కాలేదు. మిగిలిన 11 మంది ముద్దాయిలు కేంద్రకారాగారంలో పరీక్షలకు హాజరవు తున్నారు. వీరికి పరీక్షలు నిర్వహించడానికి (ఏపిఓఎస్ఎస్) ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ నుంచి సిఎస్, డిఓ, పరీక్ష పరిశీలకుడు విధులు నిర్వహిస్తున్నట్లు జైల్ పర్యవేక్షణ అధికారి ఎం.మహేష్ బాబు తెలిపారు.

ఎట్టకేలకు పద్మనాభం జిల్లా పరిషత్ రహదారి బంగ్లాకు మరమ్మత్తులు

పద్మనాభం, మార్చి 5, ప్రభాతవార్త

పద్మనాభం జంక్షను సమీపంలో విజయ నగరం రోడ్డులో ఉన్న జిల్లా పరిషత్ రహదారి బంగ్లాకు అధికారులు ఎట్టకేలకు మరమ్మ త్తులు చేపడుతున్నారు. ఇది చాలా రోజుల నుండి అధ్వాన్నంగా ఉండిపోవడంతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందించి దీని మరమ్మత్తులకు జిల్లా పరిషత్ నుండి విడుదల చేయించిన సుమారు ఐదు లక్షల రూపాయల తో మరమ్మత్తులు చేసినట్లు మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ చెప్పారు. ఈ బంగ్లాను అన్ని విధాల ఆధునీకరిస్తారని అన్నారు. అలాగే శిథిలమైన ప్రహరీ గోడ ప్రధాన గేటును కూడా పునరుద్దిస్తారని అన్నారు.నెలరోజులలో ఈ బంగ్లాను అందంగా తీర్చిదిద్దితారని ఆయన అన్నారు.

వేలాడుతున్న విద్యుత్ లైన్లతో రైతులు ఆందోళన

గొలుగొండ, మార్చి 5, ప్రభాతవార్త

పంట పొలాలకు ఏర్పాటుచేసిన విద్యుత్తు లైన్లతో రైతులు పలు అవస్థలకు గురవు తున్నారు. లైన్లు చేతులు తాకేలా ఉండడంతో ఏప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని కర్రలతో వేలాడుతున్న లైనులకు సరిచేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చోద్యం పరిధిలో రైతు లకు అందించిన విద్యుత్ కనెక్షన్ వైర్ల వేలా డుతూ దర్శనమిస్తున్నాయని రైతులు చెబు తున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో తామే కర్రలను దన్నులుగా ఏర్పాటు చేసి ఉండి ఎటువంటి హాని కలగకుండా చూసుకుంటున్నామని చెబుతున్నారు. ఈ సమస్యపై రైతు మద్దపు భాస్కరరావు విలేకరుల దృష్టికి వేలాడుతున్న వైర్లు విషయాన్ని తీసుకువచ్చారు. విద్యుత్ వైర్లు కిందకి వేలాడుతూ ప్రమాద భరితంగా ఉండడంతో ప్రాథమికంగా ఎటువంటి ప్రమాదాలు జరగకూడదని ఉద్దేశంతో ఆ రైతే కర్రల సహాయంతో వైర్లను నిలబెట్టుకున్నాడు. వ్యవసాయ భూములకు వెళ్లే ఏ సమయంలో ఏ ప్రమాదం ఎదురవుతుందని భయంతో పొలంలో ఉండాల్సి వస్తుందని భాస్కర్ రావు భయాందోళన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కిందకు వేలాడుతున్న విద్యుత్ వైర్లను కరెంటు స్తంభాల నుంచి సరిచేయాలని కోరుతున్నారు.

ఆర్ జి క్రియేషన్ ఆధ్వర్యంలో నూతన సినిమా ప్రారంభం

గాజువాక,మార్చి 5,ప్రభాతవార్త

ఆర్ జి క్రియోషన్ సినిమా యూనిట్ ఆధ్వర్యంలో నూతన చిత్రం ప్రారంభం వేడుకలు ఘనంగా జరిగాయి. గాజువాకలోని వంటిల్లు వద్ద నున్న కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం ప్రారంభమైన మొదటి షెడ్యూల్‌కు సినీ నటులు, నిర్మాత 45వ వార్డ్ కార్పొరేటర్ గుండపు నాగేశ్వరావు క్లాప్ కొట్టారు. ఈ సినిమాకు కథ, మ్యూజిక్, స్క్రీప్లే డైరెక్షన్ యువదర్శకులుగుడివాడరాము వహిస్తున్నారని నిర్మాతగా కాకినాడ ఈశ్వర్రావు, సహ నిర్మాతగా మామిడి కవిత వ్యవహరిస్తున్నారని నిర్మాత కాకినాడ ఈశ్వరావు తెలిపారు. ఇంకా పేరు నిర్ణయించలే దని, సింగిల్ షెడ్యూల్‌లో సినిమా పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు వస్తుందని ఈశ్వరరావు తెలిపారు. విశాఖలోనే సినిమాను పూర్తి చేస్తున్నామని ప్రేక్షకులు ఆదరించి పెద్ద హిట్ చేయాలని చిత్ర యూనిట్ కోరింది.

విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం త్వరలో అఖిలపక్ష సమావేశం

విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త

విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ త్వరలో ఆరు జిల్లాలకు చెందిన ప్రజా ప్రతినిధులు ఇతర నాయకులతో కలిసి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెవర సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిశాక తేదీ ప్రకటిస్తామని ఈ నెలాఖరు లేదా వచ్చే నెల మొదటి వారంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఏడు జిల్లాల(శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ) లాయర్లతో ఒక సదస్సును ఏర్పాటు చేసి వారి ఇందుకు మద్దతు కూడగట్టామని పేర్కొన్నారు.భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై అఖిలపక్ష సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.ప్రజా ప్రతినిధులు, ఇతర నేతల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి ఈ ఆరు జిల్లాల ప్రజాభిష్టాన్ని వివరించనున్నట్లు తెలియజేశారు..హైకోర్టు బెంచ్ కోసం తాము చేస్తున్న కార్యక్రమాలకు అన్ని వర్గాలు తమ మద్దతు,సహకారం ఇవ్వాలని బెవర సత్యనారాయణ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఎట్టకేలకు పద్మనాభం జిల్లా పరిషత్ రహదారి బంగ్లాకు మరమ్మత్తులు

పద్మనాభం, మార్చి 5,ప్రభాతవార్త

పద్మనాభం జంక్షను సమీపంలో విజయ నగరం రోడ్డులో ఉన్న జిల్లా పరిషత్ రహదారి బంగ్లాకు అధికారులు ఎట్టకేలకు మరమ్మత్తులు చేపడుతున్నారు. ఇది చాలా రోజుల నుండి అధ్వాన్నంగా ఉండిపోవడంతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందించి దీని మరమ్మత్తులకు జిల్లా పరిషత్ నుండి విడుదల చేయించిన సుమారు ఐదు లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేసినట్లు మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ చెప్పారు. ఈ బంగ్లాను అన్ని విధాల ఆధునీకరిస్తారని అన్నారు. అలాగే శిథిలమైన ప్రహరీ గోడ ప్రధాన గేటును కూడా పునరుద్దిస్తారని అన్నారు.నెలరోజులలో ఈ బంగ్లాను అందంగా తీర్చిదిద్దితారని ఆయన అన్నారు.

బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

అనకాపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలకు మీరు రక్షణగా ఉండాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ను జ్యోతిరావు పూలే ఆల్ ఇండియా ఓబిసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి సింగంపల్లి శ్రీరామ్మూర్తి కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా అత్యున్నతమైన సేవ చేసిన ప్రస్తుత శాసనసభ్యులు సీనియర్ బీసీ నేత అయినటువంటి పితాని సత్యనారాయణని తమ కార్యాల యంలో కలిసిన అనంతరం శాలువాతో, పుష్పగుచ్చంతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆల్ ఇండియా ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ పోతల ప్రసాద్ నాయుడు, ఆడారి కుమారస్వామి సూచనలు మేరకు రాష్ట్రంలో ఉన్న ముఖ్య బీసీ నేతలను కలుస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో బీసీ కుల గణన జరగాలని చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని స్థానిక ఎన్నికల్లో బీసీల యొక్క రిజర్వేషన్ ప్రక్రియను పెంచాలని, రాష్ట్రంలో అన్ని నామినేటెడ్ పదవుల్లో 50% బీసీలకు కేటాయించాలని బీసీలు తరుపున మీ వాదన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో బలంగా వినిపించాలని కోరారు. దీనిపై స్పందించిన పితాని బీసీలు మా పార్టీకి వెన్నుముక లాంటి వాళ్ళని, బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరిగే వరకు నా పోరాటం ఎల్లప్పు డూ ఉంటుందని బీసీలు తరుపున అసెంబ్లీలో తమ వాదన బలంగా వినిపిస్తామని హామీ ఇచ్చారు.

నేడు మద్యం షాపులకు లాటరీ

అనకాపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

జిల్లాలో గీత కులాల వారికి కేటాయించిన 15 మద్యం షాపులకు గురువారం సాయంత్రం 4 గంటలకు గుండాల జంక్షన్ వద్ద గల జీవీఎంసీ కి చెందిన హాలులో లాటరీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వి. సుధీర్ తెలిపారు. 15 మద్యం షాపులకు గానూ మొత్తం 205 ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ సమక్షంలో ఈ లాటరీ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ I MANTHRI DURGA PRASAD S/o Mantri jagan mohan rao residing at Flat 402, white house appartments, visalakshinagar 530043 have changed my name from MANTRI DURGA PRASAD (old name) to MANTHRI DURGA PRASAD (new name), hence after all my documents and coorespondence will continue my new name MANTHRI DURGA PRASAD.
(Ro.No.45479)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు, జి.మాడుగుల, అడ్డతీగల, మారేడుమిల్లి, వై.రామవరం, గంగవరం విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 8-03-2025 శనివారం ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆడిటోరియంలో జరుగును.

ఫోన్ నెం. 78158 62120

నిరాహార దీక్షలు విరమించక పోవడంతో పశువైద్య విద్యార్థుల హాస్టల్ మూసివేత,

మెస్ నిలిపివేత -ఆందోళనలో వెటర్నరీ జూనియర్ డాక్టర్లు

గరివిడి, మార్చి 5, ప్రభాతవార్త

స్టయిఫండ్ పెంచాలని కోరుతూ గత 34 రోజులుగా తరగతులు బహిష్కరించి రిలే నిరాహారదీక్ష లు చేపట్టిన పశు వైద్య విద్యార్థులకు బుధవారం నుండి హాస్టల్ మూసి వేశారు. మెస్ నిలిపివేశారు. దీంతో విద్యార్థులు ఆందోళన చెందుతు న్నారు. రాష్ట్రంలో గల తిరుపతి, గన్నవరం, గరివిడి, ప్రొద్దుటూరు పశువైద్య కళాశాలకు చెందిన సుమారు వెయ్యి మంది విద్యార్థులు గత నెల 1 నుండి ఎంబిబిఎస్ విద్యార్థులు మాదిరిగా తమకు 25 వేలు స్టైఫండ్ పెంచాలని కోరుతూ తరగతులు బహిష్కరించి నిరాహారదీక్ష లకు ఉపక్రమించారు. భిన్న రీతుల్లో తమ ఆందోళన చేపట్టారు. స్థానిక నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులకి వినతిపత్రం అందించి తమ గోడు వెళ్లగక్కారు. మంత్రులు, శాసనసభ్యులు సానుకూలంగా స్పందించారు. అయితే తమ సమస్యకు పరిష్కారం లభించ లేదు. విద్యార్థులతో శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ పలు దపాలుగా చర్చలు జరిపారు. దీక్ష శిభిరాన్ని సందర్శించి విద్యార్థుల ను ఒప్పించారు అయితే 12 ఏళ్ళు క్రితం పెంచిన స్టైఫండ్‌నే ఇప్పటికీ కొనసాగించడం పట్ల పశువైద్య విద్యార్థులు సమ్మతించలేదు. ఈ దశలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్య ను ఉన్నతాధికారులు తీసుకు వెళ్లారు. హౌస్ సర్జన్ కి వెళ్లే (డిగ్రీ) పశువైద్య విద్యార్థులు పరిస్థితిని గమనించిన ముఖ్యమంత్రి 7 వేలు స్టైఫండ్ ని 9 వేలుకు పెంచాలని, అలాగే పి జి పశువైద్య విద్యార్థులకు ప్రస్తుతం ఇస్తున్న 9 వేలు స్టైఫండ్ ని 12 వేలు కి పెంచేందుకు అంగీకరించారు. అయితే విద్యార్థులు మాత్రం తమకు ఎం బి బి ఎస్ విద్యార్థులు కు ఇచ్చే మాదిరిగా25 వేలు స్టైఫండ్ చెల్లించే టంత వరకు తమ పోరు ఆగదని దీక్షలు కొనసాగిస్తూ ఉన్నారు. తరగతులు బహిష్కరించి 30 రోజులు దాటినా నేపథ్యంలో హాస్టల్ మూసి వేసి,మెస్ ని నిలిపివేస్తున్నట్లు పశువైద్య విశ్వవిద్యాలయం నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. కాగా పది రోజులు శలవులు ప్రకటించి ఆతరు వాత యధావిధిగా కళాశాలలు పునః ప్రారంభించననున్నారు. ఇదిలా ఉండగా పశువైద్య విద్యార్థులు తమకు అర్దాంతరంగా భోజనం నిలిపివేయడం,ఆపై హాస్టల్ మూసివేయడం పట్ల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కళాశాల మెయిన్ గేట్ వద్ద నిరశన తెలిపి కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ,ఇతర వ్యక్తుల రాకపోకలను అడ్డుకున్నారు. తమ డిమాండ్లను వారు నినందించారు. అధికారులు తీరుని గర్హిం చారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో వారు అగ్రహించారు. కొద్దిసేపు తమ నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు రావడం వారితో వాగ్వాదానికి దిగిన విద్యార్థులు ,పోలీసులు నచ్చ జెప్పడంతో శాంతించారు. తదనంతరం దీక్షా శిబిరం వద్ద వంటా వార్పు చేసి నిరశన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు దయనీయంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులు స్టైఫండ్ విషయంలో ఒక మెట్టు దిగి రాజీకి రావాల్సిన సమయంలో ఆందోళనలతో విద్యార్థులు తమ భవిష్యత్తుని నాశనం చేసుకోకూడదని విశ్వవిద్యాలయ అధికారులు సూచిస్తున్నారు.

అమ్మవారి హుండీ ఆదాయం రూ.24 లక్షల 66,000

చీపురుపల్లి, మార్చి 4, ప్రభాతవార్త

చీపురుపల్లిలో వెలసిన శ్రీ కనకమహాలక్ష్మి 27వ వార్షిక జాతర మహోత్సవాలు సంద ర్భంగా అమ్మవారి హుండీ ఆదాయం 24 లక్షల 66 వేల 278 రూపాయలు లభిం చినట్లు దేవాదాయ శాఖ ఈవో బి శ్రీనివాస రావు బుధవారం నాడు విలేకరులకు తెలి పారు. అమ్మవారి దర్శనం టికెట్ల రూపంలో 10 లక్షల 19,156 రూపాయలు లభించిందన్నారు. ఫిబ్రవరి నెల 24 నుండి మార్చి నెల 5 వరకు హుండీ ద్వారా అమ్మవారి ఆలయానికి 14 లక్షల నలభై ఏడు వేల 302 రూపాయలు ఆదాయం లభించినట్లు ఈవో వివరించారు. తనిఖీదారు జి.శ్యాం ప్రసాద్ సమక్షంలో అమ్మవారి ఉండిన తర్వాత ఈ మేరకు ఆదాయం లభించింది అన్నారు. అదేవిధంగా ఒక గ్రాము బంగారం, 80 గ్రాముల వెండి, ఉండి ఆదాయం ద్వారా లభించిందన్నారు. ఆలయ కమిటీ కార్యవర్గం గ్రామ పెద్దలు పోలీసుల సమక్షంలో ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఉండిలను తెరిచి లెక్కించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థుల సామర్థ్యం పరిశీలన...

చీపురుపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్యం నాయుడు బుధవారం చీపురుపల్లి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థుల స్టడీ అవర్లో విద్యార్థుల సామర్థ్యం పట్ల ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధ మవుతున్న విద్యార్థులు సత శాతం ఫలితాలను సాధించే విధంగా కృషి జపాలని సూచించారు. అదే విధముగా చీపురుపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఓపెన్ ఇంటర్మీడి యట్ పరీక్షల నిర్వహణను సందర్శించారు. పరీక్షల నిర్వహణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

రిటైర్డ్ విద్యాశాఖ అధికారి ఆనందసాగర్

చీపురుపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

సమాజానికి అన్ని విధాలుగా ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని రిటైర్డ్ విద్యాశాఖ అధికారి కే ఆనంద్ సాగర్ అన్నారు. 1965-1969 మధ్య చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశా లలో ఎస్ఎస్ఎల్సి పూర్తిచేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే చంద్రశేఖర్ కుమార్ సారధ్యంలో నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు. పాల్గొన్న వారంతా వివిధ హోదాలలో వృత్తులను నిర్వహించి పదవీ విరమణ పొందడం గమనార్హం.. ఈ సందర్భంగా ఆందసాగర్ మాట్లాడుతూ అరవై ఏళ్ళ కిందట స్కూల్ విడిచిన పూర్వ విద్యార్థులు సమావేశమై సన్మానించడం విశేషమని అందులో పలువురు ఉపాధ్యాయులు వారి ఉపాధ్యాన్ని గౌరవించిన తీరు సమాజానికి మార్గదరకం అవుతు న్నారు అన్నారు. విద్యావ్యవస్థలో జరుగుతున్న మార్పులకు అనుకూలంగా నేటి విద్యారంగాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ ప్రతి విద్యార్థిని ఉత్తమ పౌరుడుగా తీర్చిదిద్దే బాధ్యత నీటి తరం ఉపాధ్యాయుల పైన ఉందని ఆయన వివరించారు. ఈ పురాతన ఉన్నత పాఠశాల ఎందరికో అత్యున్నత స్థానాలు పొందడానికి దోహదపడిందని అందుకు వారు ఈ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని హెచ్. ఎమ్ చంద్రశేఖర్ కోరారు. ఈ సభలో ఎ. యు. ప్రొఫెసర్ ఎమ్ సూరప్పుడు, రిటైర్డ్ గ్రామీణ బ్యాంకు అధికారి యు. రాంబాబు, పి. మోహనరావు, డీలర్ల సంఘ నాయకుడు సూరు చిట్టి కృష్ణ, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పిలి నీలకంఠం తదితరులు పాల్గొన్నారు. సమ్మేళనం కన్వీనర్ జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎమ్. వి.ఎస్.ఎన్. రాజు మాట్లాడారు. అంతకముందు పాఠశాలలో గల సరస్వతీ విగ్రహానికి అందరూ పూలామాలలు వేశారు.

మండే ఎండలో చల్లచల్లగా మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

సాలూరు, మార్చి 5, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో కొందరు యువకులు మీకై మేము వెల్ఫేర్ అసోసియేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి మంచి మంచి సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. అందులో భాగంగా బుధవారం ఉదయం పట్టణ బోసుబొమ్మ జంక్షన్ వద్ద మజ్జిగ పంపిణీ చలివేంద్రం ఏ ర్పాటు చేసారు. దీన్ని టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మా ది. చిట్టి చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే టౌన్ సీఐ అప్పలనాయుడు రూరల్ సీఐ రామకృష్ణ ఈ కార్య క్రమంలో పాల్గొని మాట్లాడుతు మండే ఎండలో చల్ల చ ల్లగా మజ్జిగ, మంచినీరు పంపిణీ చలివేంద్రం ఏర్పాటు చేయడం వలన ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉం టుందన్నారు. అంతేకాకుండా మీకై మేము సంస్థ సభ్య లను అభినందించారు. స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ది లీప్, ఈశ్వరరావు, రవి, వసంత కుమార్, లక్ష్మీనారాయ ణ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్లో గోబుల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

రామభద్రపురం, మార్చి 5, ప్రభాతవార్త

జాతీయ సైన్స్ దినోత్సవ పురస్కరిం చుకుని మండల కేంద్రంలో గోబుల్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల సోమవారం సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభిం చారు. ఎల్కేజీ నుండి 10వ తరగతి వరకు చదువు తున్న విద్యార్థులు అందరూ కలిసి సుమరు 200 ప్రాజెక్టు తయారు చేసి ప్రదర్శించారు తల్లిదండ్రులు విద్యార్థులు సందర్శ నార్థం ఉంచడం జరిగింది. ఈ సందర్భంగా ఆ పాఠశాల చైర్మన్ పోల వెంకటరమణ మాట్లాడుతూ సైన్స్ అనేది రోజువారి జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు సద్ సివి రామన్ చేసిన అసాధ్యమైన సేవలను గుర్తింపు గా జాతీయ జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు పాఠశాల కరెస్పాండెంట్ పోల చంద్ర మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంధ్య ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డ్రోన్స్ పర్యవేక్షణతో ప్రశాంతంగా ముగిసిన కనక మహాలక్ష్మి జాతర

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

చీపురుపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

శాంతి భద్రతల నడుమ చీపురుపల్లిలో జరిగిన శ్రీశ్రీశ్రీ కనకమలక్ష్మి అమ్మవారి జాతర ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ రకుల్ జిం దాల్ బుధవారం విలేకరులకు తెలిపారు. జాతరలో ఈవ్ టీజింగు, అసాంఘిక కార్యకలాపాలను, చైన్ స్నాచింగ్స్ లను పోలీసులు నియం త్రించారన్నారు. జాతర ప్రశాంతంగా ముగిసేందుకు సహకారాన్ని అందించిన లైను డిపార్టుమెంట్స్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులను అభినందించిన జిల్లా ఎస్పీ అభినందించారు. విజయ నగరం జిల్లా చీపురుపల్లి పట్టణంలోగల మార్చి 2,3,4 తేదీల్లో జరిగిన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతరలో డ్రోన్స్ పర్యవేక్షణ, జిల్లా పోలీసుశాఖ చేపట్టిన ముందస్తు చర్యలతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ప్రశాంతంగా ముగిసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జాతరలో భక్తులు సులభతరంగా అమ్మవారిని దర్శించుకొనే విధంగా క్యూలైన్లను ఏర్పాటు చేయడం, త్వరితగతిన భక్తులను వరుస క్రమంలో పంపేటట్లు బందోబస్తు నిర్వహించామన్నారు. భక్తుల రద్దీని, వాహనాల రాకపోకలను డ్రోన్స్ నిరంతరం పర్యవేక్షించి, సందర్భానుసారంగా రద్దీని నియంత్రించామ న్నారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సుమారు 700మంది పోలీసులతో భద్రత ఏర్పాట్లు చేపట్టడం సత్ఫలితాలిచ్చాయన్నారు. వాహనాల పార్కింగుకు ప్రత్యేకంగా స్థలాలు కేటా యించడంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని నియంత్రించ గలిగామన్నారు. పండగ రోజుల్లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఎగ్జిబిషను, ఆలయ పరిసరాల వద్ద ఎటువంటి జేబు దొంగత నాలు, చైన్ స్నాచింగ్స్ జరగకుండా మఫ్టీలో పోలీసులు నియమించడం, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను, డ్రోన్స్‌తో నిరంతరం పర్యవేక్షించడం మంచి ఫలితాలిచ్చాయన్నారు. సుమారు 4లక్షల భక్తులు అమ్మవారి జాతరకు వస్తారన్న అంచనాతో, బందోబస్తు ఏర్పాట్లును జిల్లా ఎస్పీ ఆలయాన్ని ముందుగా సందర్శించడం, బందోబస్తు ఏర్పాటు చేయడంతో జాతర ప్రశాంతంగా ముగిసిందన్నారు. చీపురుపల్లి పట్టణంలోని ముఖ్య కూడళ్ల వద్దకు డ్రోన్స్ ను పంపి, వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్, క్రౌడును రెగ్యులేట్ చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. అమ్మవారి జాతర సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లును చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బందిని, జాతర ప్రశాంతంగా ముగిసేందుకు సహకారాన్ని అందించిన స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలకు, ఇతర లైను డిపార్టుమెంట్స్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో, సమన్వయంతో పని చేసి, ఫలితాలు సాధించాలని ఆయన కోరారు.

ప్రణాళికతో చదివి ఉత్తీర్ణత సాధించాలి : ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ

పార్వతీపురం, మార్చి 5, ప్రభాతవార్త

పదవ తరగతి చదివే విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి అందరూ ఉత్తీర్ణత సాధించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. కొమరాడ మండలంలోని ఏపీ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను బుధవారం ఉదయం పీఓ ఆకస్మిక తనిఖీ చేసారు. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలంటే పదో తరగతి పునాది అని, కావున శ్రద్ధతో విద్యను అభ్యశించాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం ఇష్టంతో చదివి ఉత్తీర్ణత పొందాలని అభిలాషించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కోసం వండిన వంటలను ఆయన స్వయంగా పరిశీలించిన ఆయన ప్రతి రోజూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అలాగే పాఠశాలలో మౌలిక వసతులు లోటు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో వసతి గృహం వార్డెన్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సెనగ నువ్వులు పిండి పంట పాలాలకు ఎంతో దోహదపడుతుంది..

పాచిపెంట, మార్చి 5, ప్రభాతవార్త

వేరుశనగ నువ్వులు పప్పులు నుండి నూనె తీసివేసిన తర్వాత మిగిలిపోయిన పిండిలో ఎన్నో పోషక పదార్థాలు కలిగి ఉన్నాయని దీనిని ఎరు వుగా వాడుకుంటే రైతులకు రసాయన ఎరువులపై ఖర్చు తగ్గుతుందని వ్యవసాయ అధికారి కే.తిరు పతిరావు అన్నారు. మండలంలో కేసలిలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వేరుశనగ చెక్కను ఎరువుగా ఉపయోగించే ప్రయోగాన్ని రైతు మీసాల మోహనరావు చోడి పంట క్షేత్రంలో నిర్వహించారు ఒక కేజీ వేరుశనగ పిండి చేసి 5 లీటర్ల నీటిలో ఒక రాత్రి నానబెట్టి మరుసటి రోజు ఆ మిశ్రమానికి మరియొక ఐదు లీటర్ల నీటిని కలిపి ఒకరోజు ఉంచిన తర్వాత వడగట్టి ఒక 15 లీటర్ల ట్యాంకుకు రెండున్నర లీటర్ల వడగట్టిన వేరుశనగ పిండిలో ద్రావణాన్ని కలిపి పిచికారి చేసుకుంటే అన్ని రకాల సూక్ష్మ, స్థూల పోషకాలు పంటకు లభిస్తాయని తెలిపారు. అలాగే ఒక కేజీ వేరుశనగ పిండిలో 10 కేజీల బాగా చివికెన పశువుల ఎరువుతో కలిపి 48 గంటల తర్వాత పది సెంట్లు కు చల్లుకున్నట్లయితే ప్రయోజనకరంగా ఉంటుంది అని అన్నారు. మండలంలోనే ఈ ప్రయోగం ప్రప్రదంగా ప్రారంభిం చారు. గ్రామ వ్యవసాయ సహాయకులు రాకేష్ కుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి : వబ్బిన

శృంగవరపుకోట, మార్చి 5, ప్రభాతవార్త

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయ వంతం చేయాలని ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని జనసేన పార్టీ కార్యాల యంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సంభందించి వబ్బిన పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించిన సమయంలో చాలా విమర్శలు వచ్చాయని అయితే విమర్శలను ఎదుర్కొం టూ మనోధైర్యంతో రాజకీయాల్లో మార్పు తీసుకొచ్చేందుకు నేనున్నాను అంటూ పవన్ కళ్యాణ్ పార్టీని స్థాపించారని ఆయన తెలిపారు. ఈనెల 14వ తేదీన పిఠాపురంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జరగనున్న పార్టీ 12వ దినోత్సవ సభకు నియోజకవర్గం నుంచి జనసైనికులు, వీర మహిళలు భారీ ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాండ్రంగి చంటి, పట్టణ అధ్యక్షుడు మోపాడ చిన్ని,సీనియర్ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు, దొగ్గ రమణ, రాంప్రసాద్, రవి, నాని పాల్గొన్నారు.

ఏనుగులు సమస్యపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే

కురుపాం, మార్చి 5, ప్రభాతవార్త

కురుపాం నియోజకవర్గంలో గత కొన్నేళ్లుగా ఏనుగులు వలన ప్రాణం నష్టం తో పాటు పంట నష్టాలు కూడా జరుగుతున్నా ఐని ప్రభుత్వ విప్పు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అసెంబ్లీ సమావేశంలో మాట్లాడారు. గురువారం ఆమె అసెంబ్లీలో మాట్లాడుతూ కురుపాం నియోజకవర్గంలో ఏనుగులతోనూ అలాగే కుక్కలతోనూ ప్రజలు భయాందోళన చెందుతున్నారని వీధిలోకి రావటానికి భయపడుతున్నారని ఆమె అన్నారు. ఏనుగులు సమస్య అయితే నియోజకవర్గంలో చాలా తీవ్రంగా ఉందని దీని వలన ఎన్నో ఎకరాల పంట పూర్తిగా నేలమట్టం అవటంతో రైతులు పూర్తిగా నష్టపోతున్నారని వీరికి నష్టపరిహారం చెల్లించవలసిన అవసరము ఉందని స్పీకర్ ద్వారా అటవీ శాఖ మంత్రికి తెలియజేశారు.

నేడు మద్యం షాపులకు లాటరీ

శృంగవరపుకోట, మార్చి 5, ప్రభాతవార్త

కల్లుగీత సొండీ కులస్తులకు కేటాయించిన మద్యం షాపులకు ఈనెల 6వ తేదీన లాటరీ నిర్వహించనున్నట్లు ఎస్.కోట ఎక్సైజ్ సీఐ సీహెచ్ రాజేష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో ఉదయం తొమ్మిది గంటలకు లాటరీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధరఖాస్తుదారులందరూ సమయానికి హజరు కావాలని సీఐ రాజేష్ తెలిపారు.

పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలి

కురుపాం, మార్చి 5, ప్రభాతవార్త

మార్చ్ 14వ తారీఖున జరగబోవు జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కురు పాం నియోజకవర్గం పార్టీ సమన్వ యకర్త కడ్రక మల్లేశ్వరరావు అన్నారు. బుధవా రం ఆయన ఆధ్వర్యంలో నియో జక వర్గ సమావేశం నిర్వహించారు. సభకు ముఖ్యఅతిథిగా అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ గంగులయ్య ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ నెల14న జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కురుపాం, పాలకొండ నియో జకవర్గం నుంచి అదే విధంగా అరకు పార్లమెంట్ పరిధి నుంచి అత్యధిక ఎక్కువమంది క్రియాశీలక సభ్యులు జనసేన కార్యకర్తలు పాల్గొవాలని అన్నారు. తీసుకొని 11 సం.ల సుదీర్ఘ పోరా టం తర్వాత అధికారంలోకి వచ్చి చేసుకుంటున్న ఆవిర్భావ సభనీ విజయవంతం చేయాలని కోరారు. పాలకొండ నియోజకవర్గం సమన్వయకర్త నిమ్మక నిబ్రహం, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు, శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి జనసేన జానీ, కురుపాం మండల పార్టీ అధ్యక్షుడు వంశీ, పాలకొండ నియోజకవర్గాల సీనియర్ నాయకులు, మండల అధ్య క్షులు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25

ఆహా.. ఏమి ఇది..!. కనరా మై మరచి...!!.

విజయనగరం, మార్చి 5, ప్రభాతవార్త ప్రతినిధి

ఉత్తరాంధ్రా రాజకీయ ముఖచిత్రంపై సరికొత్త సన్నివేశం , సంఘటన ఆవిష్కృతమైంది.. ఎవరు ఎవర్ని ఓడించారో... ఎవరు ఎవర్ని గెలిపించారో గానీ..... గెలిచిన శ్రీనివాసుడు మాత్రం చంద్రుడి అక్కున చేరాడు... "మౌనంగానే ఎదగమనీ "అనే చందంగా ఆయన బాబు మదిన ఒదిగిపోయాడు.. చాలా మంది మనసు దోచిన ఈ చిత్రం "ఇంతన్నాడు -అంతన్నాడోయ్ "టైపులో కూడిన కూటమి ఓడిందన్న కొందర్ని, కూటమి ఓటమి ఉత్తరాంధ్రా నుంచే మొదలైందని ఉత్తర కుమారుడి పలుకులు వల్లె వేసిన మరి కొందర్ని విస్మయపర్చింది... అంతే కాదు... గెలిచిన శ్రీనివాసుడు తన గెలుపునకు బాబు సూచన మేరకు కూటమి పార్టీలన్నీ సహకరించాయని చిలక పలుకులు వల్లించారు... చంద్రుడి ఆశీర్వాదంతో కొండంత ధైర్యం వచ్చిందని ప్రవచించారు...శ్రీనివాసుడి మాటలతో పాటు బాబు వద్ద ఆయన ఒదిగిపోయిన తీరు ఉత్తరాంధ్రా నేతలతో పాటు ప్రజలను కూడా సంభ్రమాశ్చర్యాల్లో ముంచేసింది... అసలు సిసలైన రాజకీయం అంటే ఇదేనేమోనని కొందరు మురిసిపోతుంటే.. మరి కొందరు మైండ్ బ్లాక్ అయ్యి మైమరచిపోతున్నారు...!!!.

12కేజీల గంజాయి పట్టివేత

శృంగవరపుకోట, మార్చి 5, ప్రభాతవార్త

ఎస్.కోట రైల్వే స్టేషన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 12కేజీల గంజాయితో ఒక వ్యక్తిని బుధవారం అరెస్ట్ చేశామని సీఐ వి.నారాయణమూర్తి తెలిపారు. ఒరిస్సా రాష్ట్రం కోరాపుట్ జిల్లా బలడా గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు. ఇతనినై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచామని సీఐ తెలిపారు.

లారీ ప్రమాదంలో వృద్ధురాలు మృతి

చీపురుపల్లి, మార్చి 5, ప్రభాతవార్త

చీపురుపల్లి మండలం బైరెడ్డిపేట గ్రామంలో లారీ ప్రమాదంలో గాయపడిన బైరెడ్డి సూరమ్మ (64) అనే వృద్ధురాలు బుధవారం నాడు మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు గ్రామంలో జొన్నలు లోడింగ్ చేయుటకు వెళ్లిన లారీ రివర్స్ గేరులో లారీను వెనక్కు తిప్పుచుండగా ప్రమాదవశాత్తు ఇంటి గోడను ఢీ కొట్టింది. గోడకు అవతల వైపు నివాసముంటున్న బైరెడ్డి సూరమ్మ పైన గోడ పడిపోవడంతో వృద్ధురాలు తీవ్ర గాయాలు పాలయింది. ప్రథమ చికిత్సల కొరకు చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అత్యవసర చికిత్స నిమిత్తం విజయనగరం పంపించారు. అక్కడ చికిత్స పొందుతుండగా వృద్ధురాలు మృతి చెందినట్లు హెచ్ సి రమణ తెలిపారు. ప్రమాదములకు కారణమైన వారితోపాటు డ్రైవర్ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసామని ఆయన వివరించారు.

అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని వినూత్న ఆవిష్కరణలు చేయాలి

ఆటోస్ 2 కె25 జాతీయ సదస్సులో వక్తలు విద్యార్థి లోకానికి ఉద్బోధ

గరివిడి, మార్చి 5, ప్రభాతవార్త

అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని వినూత్న ఆవిష్కరణ లకు విద్యార్థులు ముందుకు రావాలని విద్యార్థి లోకానికి వక్తలు ఉద్బోధించారు. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం అవంతి విద్యా సంస్థలచైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షత ఆటోస్ 2 కె 25 పేరిట జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు అట్టహాసంగా జరిగింది. వేదుకల్లో పాల్గొన్న వక్తలు జెఎన్‌టియు(గురజాడ) విజయనగరం డిఏపి డాక్టర్ కె. చంద్ర భూషణరావు,విశాఖపట్నం షిప్ యార్డ్ ప్రొడక్షన్ మేనేజర్ డాక్టర్ ఎం.పి చక్రవర్తి, విశాఖపట్నం ఏషియన్ ఇన్ఫోటెక్ హెచ్ ఆర్ డైరెక్టర్ జె. కుమార్,ఏ యు.ప్రొఫెసర్ డాక్టర్ నాగ సుమన్ లు మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు తో ఉద్యోగ,ఉపాది అవకాశాలు దక్కించుకునేం దుకు గాను ప్రణాళికా బద్ధంగా చదవాలన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలీజన్స్

బడి ఋణం తీర్చుకున్న పూర్వపు విద్యార్థి

సంతబొమ్మాళి, మార్చి 5 ప్రభాతవార్త

ఇదే పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకుని ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ కొలువు చేస్తున్న ఇచ్ఛాపురం నరేష్ ఆ పాఠశాల ఋణం తీర్చుకున్నారడు. తాను చదువుకున్న పాఠశాలలో తరగతుల గదులకు తాగునీరు అందేలా పైపులైన్ ఏర్పాటు కోసం 25వేల రూపాయలు వెచ్చించి ఆదర్శంగా నిలిచాడు. కొత్తూరు గ్రామానికి చెందిన నరేష్ 2009లో ఇదే పాఠశాలలో పదో తరగతి చదువుకుని ప్రస్తుతం బెంగుళూరులో ఒక ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య మాట్లాడుతూ ఈ రోజు ఈ పూర్వ విద్యార్థి నరేష్ చేసిన ఈ సహాయం ఎంతో మందికి స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు. నరేష్ తన ఉద్యోగ జీవితంలో కూడా బాగా రాణించి ఉన్నతస్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు, మిత్రులకు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాయుపుత్ర యూత్ అధ్యక్షులు అట్టాడ ప్రసాద్, ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, తిరుపతిరావు, నాగేశ్వరరావు, లక్ష్మీ, పార్వతి, రాము, ఉమ, చిన్నారావు, మురళీధరరాజు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, శ్రీనివాసరావు, దయాసాగర్ పాల్గొన్నారు.

ఆదివాసీల ముంగిటకు పోలీసుల వైద్య సేవలు

సీతంపేట, మార్చి 5 ప్రభాతవార్త

మన్యం జిల్లా ఎస్పీ మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు మర్రిపాడులో పోలీస్‌శాఖ బుధవారం మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాలకొండ డిఎస్‌పి రాంబాబు వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో గిరిజనులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక వైద్య సమస్యలు దృష్టిలో పెట్టుకుని వారికి తమ శాఖ ఆధ్వర్యంలో మెరుగైన వైద్య అందించాలని ఉద్దేశ్యంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరానికి పెద్దఎత్తున ఆదివాసీలు తరలి వచ్చారని వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా నిరుపేదలైన వృద్ధులకు, వితంతువులకు అవసరమైన దుప్పట్లు, రగ్గులు, చీరలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం వైద్య శిబిరానికి వచ్చిన వారందరికీ భోజన సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, సీతంపేట ఎస్సై అమ్మన్నరావు, ఇమరక పవన్, సర్పంచ్ నీలయ్య, పలువురు వైద్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నిశా వేళ ఉపాధ్యాయులు సందర్శనలు

కోటబొమ్మాళి, మార్చి 5 ప్రభాతవార్త

మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాత్రి వేళల్లో పాఠశాల పరిధి గ్రామాలైన కొత్తపల్లి, చరణ్‌దాస్‌పురం, జలారి, మదనాపురం, చిన్నసాన ప్రాంతాలలో గల పదవ తరగతి విద్యార్థులు మరియు ఇతర తరగతులు చదువుతున్న విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడమే కాకుండా వారి సందేహాలను బుధవారం నివృత్తి చేశారు. ప్రస్తుతం గ్రాండ్ టెస్ట్‌లకు సంబంధించి ఎక్కువ మార్కులు తీసుకు రావడానికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి నాయకులు, గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో షన్ముఖ మాస్టర్, రాము మాస్టర్ మరియు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడు కుటుంబానికి రూ.20లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి

సీఐటియు జిల్లా వర్క్‌ర్స్ యూనియన్ కన్వీనర్ ఈశ్వరరావు

కోటబొమ్మాళి, మార్చి 5 ప్రభాతవార్త

మండలం చిన్నబమ్మిడి గ్రామ పంచాయతీ పరిధిలో గల శ్రీవెంకటేశ్వర మోడ్రన్ రైస్ మిల్లులో మంగళవారం జరిగిన ప్రమాదంలో మృతి చెందిన గొండు రాజారావు కుటుంబానికి యాజమాన్యం తక్షణమే 20 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని సీఐటియు జిల్లా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు అన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 34 సంవత్సరాలు యువకుడైన రాజారావు రైస్‌మిల్లు ప్రమాదంలో మరణించడం జరిగిందని, ఆయనకు రావల్సిన ఇన్సురెన్స్, ఇతరత్రా ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని ఆయన పేర్కొన్నారు. మిల్లులో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వం కాని, యాజమాన్యం కాగి పట్టించుకున్న పరిస్థితులు లేవని, కార్మికులకు ప్రమాదబీమా సౌకర్యం కల్పించడం లేదని అలాగే సీఎఫ్, ఈఎస్సై కట్టడం లేదని, ప్రభుత్వం కూడా కార్మికుల సంక్షేమం కోసం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం యాజమాన్యం స్పందించి కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, ప్రభుత్వం కూడా తమ వాటాని చెల్లించి కార్మికులను ఆదుకోవాలని, ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇంటి పనులు వేగవంతం చేయండి

వీరఘట్టం, మార్చి 5 ప్రభాతవార్త

మండలంలోని అన్ని పంచాయతీల్లో ఇంటి పన్నులు వేగవంతం చేయాలని ఎంపీడీఓ బి.వెంకటరమణ అన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వీరఘట్టం మండలంలోని 34 పంచాయతీల్లో ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలన్నారు. అలాగే చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. అదే విధంగా వేసవికాలం సమీపిస్తున్న దృష్ట్యా గ్రామాల్లో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ప్పిటి నుంచే చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. అలాగే వివిధ రకాల సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్ అండ్ ఆర్‌డి టి.రమణమూర్తి నాయుడు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఆరుగురు విద్యార్థులు గైర్హాజరు

వీరఘట్టం, మార్చి 5 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షలో ఆరుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ డి.వి.ఎస్. త్రినాథ్ విలేకర్లకు తెలిపారు. ఇంగ్లీష్ పరీక్షకు 210 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా ఆరుగురు గైర్హాజరై 204 మంది హాజరయ్యారన్నారు. అలాగే ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 27 మంది విద్యార్థులకు అందరూ హాజరైనట్లు ప్రిన్సిపాల్ త్రినాథ్ తెలిపారు. మొత్తం 237 మంది విద్యార్థులకు గాను ఆరుగురు గైర్హాజరు కాగా 231 మంది పరీక్షలు రాసినట్లు ఆయన తెలిపారు.

కొత్త ఎక్స్ సి 90 విపణిలోకి

టెక్కలి, మార్చి 5 ప్రభాతవార్త

వోల్వో కార్ ఇండియా తన నూతన ఎక్స్ సి 90 ఎస్‌యువిని ఆవిష్కరించింది. లగ్జరీ ఎస్‌యువిలలో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పింది. రూ.1,02,89,900 (ఎక్స్-షోరూం) ధరకే అందుబాటులో ఉన్న ఎక్స్‌సి 90, ఆధునిక సాంకేతికత ప్రామాణిక రూపకల్పనను కలిగి ఉంది. వాహన ప్రారంభ కార్యక్రమం న్యూఢిల్లీలోని స్వీడన్ ఎంబసీ వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి స్వీడన్ రాయబారి జాన్ థెస్లెఫ్ వోల్వో కార్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి మల్హోత్రలు ఆవిష్కరించారు.

సీతంపేట పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి బుధవారం కంచిలి మండలం నువాగడ ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీలో భాగంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి విద్యార్థుల యొక్క పురోగతి మరియు పాఠశాల యాజమాన్య పనితీరు పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. (ప్రభాతవార్త-కంచిలి)

ఐటీడీఏలో వాటర్‌షెడ్ పథకం పునరుద్ధరించాలి

అసెంబ్లీ జీరో అవర్‌లో ఎమ్మెల్యే నిమ్మక

సీతంపేట, మార్చి 5 ప్రభాతవార్త

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మూసివేసిన వాటర్ షెడ్ పథకం పునరుద్ధరించాలని స్థానిక శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ బుధవారం అసెంబ్లీ జీరో అవర్‌లో ఈ అంశాన్ని సభ దృష్టికి తీసుకు వెళ్లారు. ఐటీడీఏ కేంద్రంగా నిర్వహించే ఈ వాటర్‌షెడ్ పథకం గిరిజన మండలాల్లో గిరిజనుల ఆర్థిక అభివృద్ధి పెంపొందించడానికి వీలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిధులతో 2014-2019 మధ్యకాలంలో ఇంటిగ్రేటెడ్ వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు 5వ బ్యాచ్ మంజూరు జరిగిందన్నారు. దీని ద్వారా చిన్న, సన్నకారు రైతులకు బాగా ఉపయోగపడిందని, గత వైసీపీ ప్రభుత్వం ఈ పథకం నిధులు మంజూరు చేయకపోవడం మూసివేయడం జరిగిందన్నారు. దీనిని తిరిగి ప్రారంభించాలని ఈ పథకం మైదాన ప్రాంతాలలో ఉన్న రైతులకు ప్రయోజనం కలిగే విధంగా ఈ పథకం విస్తరించే విధంగా చూడాలని కోరారు.

ఎన్నికల కోడ్ ముగిసిన తొలగని ముసుగు

సీతంపేట, మార్చి 5 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని రాజకీయ నాయకుల విగ్రహాలకు కనిపించకుండా ఉండాలని ఉద్దేశ్యంతో ముసుగులు ధరించారు. అయితే ఎన్నికల కోడ్ పూర్తయినప్పటికీ వేసిన ముసుగులను తొలగించని పరిస్థితి నెలకొంది. ముసుగులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

1500 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం

వీరఘట్టం, మార్చి 5 ప్రభాతవార్త

మండలంలోని గోర గ్రామ సమీపంలో 1500 లీటర్ల బెల్లం ఊటలను ధ్వంసం చేసినట్లు ఎస్సై జి.కళాధర్ బుధవారం విలేకర్లకు తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు డ్రోన్ సహాయంతో దాడులు నిర్వహించామని వీటిని పూర్తిగా ధ్వంసం చేశామని ఆయన తెలిపారు. ఎవరైనా నాటుసారాను తయారు చేసినా, విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

నేడు మద్యం షాపులకు లాటరీ

ఇచ్ఛాపురం, మార్చి 3 ప్రభాతవార్త

మద్యం షాపులకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ప్రభుత్వం కేటాయించిన మద్యం దుకాణాల కొరకు గురువారం శ్రీకాకుళం అంబేద్కర్ ఆడిటోరియంలో ఉదయం 8 గంటలకు లాటరీ నిర్వహించనున్నట్లు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆఫీసర్ పి.దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లాటరీ కార్యక్రమానికి ధరఖాస్తుదారులు తమ యొక్క ఒరిజినల్ ఎంట్రీపాస్, ఆధార్‌కార్డ్, కుల ధృవీకరణ, ఉప కుల ధృవీకరణపత్రాలతో హాజరు కావాలని తెలిపారు.

నేడు మద్యం షాపులకు లాటరీ

వీరఘట్టం, మార్చి 5 ప్రభాతవార్త

గీత కులాలకు, సొండి కులానికి కేటాయించిన మద్యం షాపులకు ఈ నెల 6వ తేదీన లాటరీ తీయడం జరుగుతుందని పార్వతీపురం మన్యం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి.శ్రీనాథుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్వతీపురం సాలూరు, పాలకొండ స్టేషన్ల పరిధిలో గీత కులాలకు, సొండి కులానికి కేటాయించిన మద్యం షాపులకు వచ్చిన ధరఖాస్తులకు 6వ తేదీ ఉదయం 9 గంటలకు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ సమక్షంలో లాటరీ తీయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ధరఖాస్తుదారులందరూ పైన తెలిపిన సమయానికి తప్పక హాజరు కావాలని కోరారు.

నేడు గీత కార్మికులకు కేటాయించిన మద్యం దుకాణాలకు ఎంపికలు

రాజాం, మార్చి 5 ప్రభాతవార్త

రాజాం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గీత కార్మికులకు కేటాయించిన మద్యం దుకాణాలకు లాటరీ విధానంలో మద్యం దుకాణాలకు లాటరీ విధానంలో నేడు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్.జైభీమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జైభీమ్ మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎన్నికలు కోడ్ కారణంగా నిలిచిపోయిన మద్యం దుకాణాల ఎంపికలకు మరల గురువారం విజయనగరం కలెక్టర్ కార్యాలయంలో లాటరీ విధానంలో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధరఖాస్తుదారులు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని కోరారు.

నౌపడ ప్రభుత్వ కళాశాలలో ప్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు

సంతబొమ్మాళి, మార్చి 5 ప్రభాతవార్త

మండలం నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్లయింగ్ స్క్వాడ్ టీం ప్రతినిధి డి.వేణుగోపాలరావు తనిఖీ చేశారు. విద్యార్థులు ఇంటర్మీడియెట్ పరీక్షలు రాస్తుండగా పరీక్ష గదులకు వెళ్లి తనిఖీలు నిర్వహించారు. స్లిప్పులు చూసి పరీక్షలు రాయకూడదని ఆయన విద్యార్థులకు సూచించారు. ఆయనతో పాటు నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అతి పెద్ద షాపింగ్ మేళా

గార, మార్చి 5 ప్రభాతవార్త

భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న హైపర్ విలువ గల ఇ-కామర్స్ ప్లాట్ ఫారమ్‌లలో ఒకటైన ఫ్లిప్‌కార్ట్ వారిచే షాప్‌షీ ఈ సంవత్సరం అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న గ్రాండ్ షాప్‌షి మేళా (జిఎస్ఎం)ను ప్రారంభించబోతుంది. మార్చి 1 నుంచి 9 వరకు షెడ్యూల్ చేయబడిన ఈ సంవత్సరపు మేళా భారతదేశం యొక్క ప్రియమైన సాంప్రదాయ వేడుకల ఆనందం మరియు శక్తిని డిజిటల్ ప్రపంచానికి తీసుకు వస్తుందని, ఇది దేశవ్యాప్తంగా ఎన్నో కుటుంబాలకు మరుపురాని షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందని హామీ ఇచ్చింది.

సీసీ రోడ్డు పరిశీలన

ప్రభాతవార్త-కంచిలి

మండలంలో గల బూరగాం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ఎంజిఎన్ఆర్‌జీఎస్ నిధులు సుమారు 30లక్షలతో నిర్మితమవుతున్న సీసీ రోడ్డును ఎంపీడీఓ వి.తిరుమలరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్.ప్రేమ్‌కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఏ.మోహన్‌బాబులు పరిశీలించారు.

అంగన్వాడీ సెంటర్‌లో బిక్కుబిక్కుమంటున్న పిల్లలు

జలుమూరు, మార్చి 5 ప్రభాతవార్త

మండలంలోని టెక్కలిపాడు గ్రామంలో ఉన్న అంగన్వాడీ భవనం సుమారు 30 సంవత్సరాలకు పైబడి ఉందని గ్రామస్తులు అంటున్నారు. ఆ భవనంలో అంగన్వాడీ విద్యార్థులు, బాలింతలు కలిసి 35 మంది ఉంటున్నట్లు అంగన్వాడీ టీచర్ బత్తుల లక్ష్మీ తెలిపారు. ఏ క్షణంలోనైనా భవనం కూలిపోయే పరిస్థితి ఉంటుందని విద్యార్థులు బికుబిక్కుమంటున్నారని ఆమెతో పాటు గ్రామస్తులు, నీటి సంఘం ప్రెసిడెంట్ పిరియా వెంకటరావు, వాన మోహనరావు, టి.అసిరినాయుడు, లక్ష్మణరావు, అభయాంజనేయ యూత్ ప్రతినిధి ఎల మంచిలి సూర్యనారాయణ ఈ విషయంలో అధికారులు స్పందించి నూతన భవనంను నిర్మించే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయాన్ని అంగన్వాడీ సూపర్‌వైజర్ పైల సునీతకు తెల్పగా ఈ విషయాన్ని మా డిపార్ట్‌మెంట్ పీఓకు, అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఆ విషయంపై ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి స్పందించి అధికారులతో మాట్లాడారని ఆమె తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన భవనం నిర్మించడం కోసం కృషి చేయాలని గ్రామస్తులు పేర్కొన్నారు. అదే భవనంలో అయితే పిల్లలను పంపించమని తల్లిదండ్రులు అంటున్నారని అంగన్వాడీ టీచర్ బత్తుల లక్ష్మీ తెలిపారు.

శ్రీవెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

కొత్తూరు, మార్చి 5 ప్రభాతవార్త

జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక శ్రీవెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో వివిధ గ్రామాలకు చెందిన 36 మంది పలు కంటి సమస్యలతో బాధ పడుతున్న రోగులకు ప్రముఖ ఆప్తాలమిక్ అధికారి ఇప్పిలి జానకిరామయ్య వైద్య పరీక్షలు జరిపారు. వైద్య పరీక్షల్లో వీరందరికీ శస్త్రచికిత్సలు అవసరంగా ఆయన గుర్తించారు.

శ్రీకాకుళం వార్త

ఆహా.. ఏమి ఇది..!. కనరా మై మరచి...!!.

విజయనగరం, మార్చి 5 ప్రభాతవార్త ప్రతినిధి

ఉత్తరాంధ్రా రాజకీయ ముఖచిత్రంపై సరికొత్త సన్నివేశం, సంఘటన ఆవిష్కృతమైంది.. ఎవరు ఎవర్ని ఓడించారో... ఎవరు ఎవర్ని గెలిపించారో గానీ..... గెలిచిన శ్రీనివాసుడు మాత్రం చంద్రుడి అక్కున చేరాడు... "మౌనంగానే ఎదగమనీ" అనే చందంగా ఆయన బాబు మదిన ఒదిగిపోయాడు.. చాలా మంది మనసు దోచిన ఈ చిత్రం "ఇంతన్నాడు అంతన్నాడోయ్" టైపులో కూడిన కూటమి ఓడిందన్న కొందర్ని, కూటమి ఓటమి ఉత్తరాంధ్రా నుంచే మొదలైందని ఉత్తర కుమారుడి పలుకులు వల్లె వేసిన మరి కొందర్ని విస్మయపర్చింది... అంతే కాదు... గెలిచిన శ్రీనివాసుడు తన గెలుపునకు బాబు సూచన మేరకు కూటమి పార్టీలన్నీ సహకరించాయని చిలక పలుకులు వల్లించారు... చంద్రుడి ఆశీర్వాదంతో కొండంత ధైర్యం వచ్చిందని ప్రవచించారు...శ్రీనివాసుడి మాటలతో పాటు బాబు వద్ద ఆయన ఒదిగిపోయిన తీరు ఉత్తరాంధ్రా నేతలతో పాటు ప్రజలను కూడా సంభ్రమాశ్చర్యాల్లో ముంచేసింది... అసలు సిసలైన రాజకీయం అంటే ఇదేనేమోనని కొందరు మురిసిపోతుంటే.. మరి కొందరు మైండ్ బ్లాక్ అయ్యి మైమరచిపోతున్నారు...!!!.

పెళ్లికానుక అందజేత

ప్రభాతవార్త-కంచిలి

పట్నాయక్ వారి పెళ్లి కానుకను బుధవారం ఆరుగురికి శ్రీశ్రీశ్రీ కంచమ్మతల్లి దేవస్థానం వద్ద అందజేయడం జరిగింది. ప్రతి ఒక్కరికి రూ.10వేలు, చీర, అమ్మవారి పసుపు, కుంకుమ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, నీరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత'ల చిరునామా: మెస్సర్స్ శ్రీ రామ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ గొలివే మహేశ్వరరావు, తండ్రి: శ్రీ గొలివే మాధవరావు, డి.నెం.5-1-54, కృష్ణా హోలు దగ్గర, నర్సీపురం, చినబాదం, కాశీబుగ్గ, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా-532222. శ్రీ గొలివే మహేశ్వరరావు, తండ్రి: శ్రీ గొలివే మాధవరావు, డి.నెం.5-1-54, కృష్ణా హోలు దగ్గర, నర్సీపురం, చినబాదం, కాశీబుగ్గ, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా-532222. హామీదారు(లు): 1) శ్రీ గొలివే మాధవరావు, తండ్రి: లేటు చిన్నయ్య, డి.నెం.5-1-54, కృష్ణా హోలు దగ్గర, నర్సీపురం, చినబాదం, కాశీబుగ్గ, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా-532222. 2) శ్రీమతి పాండా సుశీల, భర్త: శ్రీ నిత్యానంద్ పాండా, డి. నెం.15-1-411/1, శివాజీ నగర్, మదర్ థెరిస్సా స్కూల్ దగ్గర, పురుషోత్తపురం, పలాస, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా - 532221.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 05-12-2020న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 30-11-2020 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.32,96,977.78 పై (అక్షరాల ముప్పై రెండు లక్షల తొంభై ఆరు వేల తొమ్మిది వందల డెబ్బై ఏడు రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే) + తేది.01.12.2020 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.21.10.2021న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 24-10-2021న (ఈనాడు : శ్రీకాకుళం జిల్లా ఎడిషన్(తెలుగు) మరియు ది హిందూ : విశాఖపట్నం అవుట్ స్టేషన్ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.05-12-2020న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1: డాక్యుమెంట్ నెం.2359/05, తేది.17.06.2005 ప్రకారం శ్రీ గొలివే మహేశ్వరరావు, తండ్రి : శ్రీ గొలివే మాధవరావు గారు తనఖా పెట్టిన ఆస్తి: శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ, కృష్ణా హోలు దగ్గర, తర్లకోట మధుర నర్సీపురం గ్రామం, వార్డు నెం.6, సమీప డోర్ నెం.1-54వి, పట్టా నెం.51, సర్వే నెం.153/21లోని 88 చ.గజాల స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ క్రింది అంతస్తు & మొదటి అంతస్తులతో కూడిన యావదాస్తి డాక్యుమెంట్ నెం.2359/05, తేది: 17-06-2005 @ కాశీబుగ్గ ఎస్ఆర్‌ఓ ప్రకారం శ్రీ గొలివే మహేశ్వరరావు, తండ్రి: శ్రీ మాధవరావు గారికి చెందినది. హద్దులు: ఉత్తరం: బలగా భగవాన్ దాసు గారి స్థలం, తూర్పు: 4 అ॥ల డ్రెయిన్, పడమర: రోడ్డు, దక్షిణం: బి.లక్ష్మణరావు గారి స్థలం.

ఆస్తి నెం.2: డాక్యుమెంట్ నెం.3199/04, తేది.01.12.2004 ప్రకారం శ్రీ గొలివే మహేశ్వరరావు, తండ్రి : శ్రీ గొలివే మాధవరావు గారు తనఖా పెట్టిన ఆస్తి: శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ, కృష్ణా హోలు దగ్గర, నర్సీపురం గ్రామం, సమీప డోర్ నెం.1-54, పట్టా నెం.51, సర్వే నెం.153/21 లోని 80 చ॥గజాల ఖాళీ ఇంటి స్థలం యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.3199/04, తేది: 01-12-2004 @ కాశీబుగ్గ ఎస్ఆర్‌ఓ ప్రకారం శ్రీ గొలివే మహేశ్వరరావు, తండ్రి: శ్రీ గొలివే మాధవరావు గారికి చెందినది. హద్దులు: ఉత్తరం: పొందాల రామారావు గారి ఖాళీ స్థలం, తూర్పు: రోడ్డు, పడమర: హైస్కూల్ యొక్క స్థలం, దక్షిణం: తమడ బాబురావు గారి ఖాళీ స్థలం.

ఆస్తి నెం.3: డాక్యుమెంట్ నెం.191/1984, తేది.07.02.1984 ప్రకారం శ్రీ గొలివే మాధవరావు, తండ్రి : శ్రీ లేటు చిన్నయ్య గారు తనఖా పెట్టిన ఆస్తి: శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ, కృష్ణా హోలు దగ్గర, నర్సీపురం గ్రామం, పట్టా నెం.51, సర్వే నెం.153/21లోని 80 చ॥గజాల స్థలం అందు అసెస్‌మెంట్ నెం.1084007671, డోర్ నెం.15-1

6 -3pg9 cheli.qxd:6 -3pg9 cheli.qxd 1/1/02 6:02 AM Page 1

సాంకేతికతతో ముందుకు.. బిజినెస్‌లో రాణింపు !

మనిషి చేసే పనిని మెషీన్లు చేయడమే కృత్రిమ మేధ. ఇప్పటికే చాలా రంగాల్లో అడుగుపెట్టిన ఈ సాంకేతికత ఎన్నో పనుల్ని ఆటోమేషన్ చేసేస్తోంది. ఇక ఇదే సాంకేతికతను వినియోగించుకుంటూ కొత్త వ్యాపారాలకు తెరతీస్తున్నారు కొందరు మహిళలు. కృత్రిమ మేధను నలుగురికీ పంచుతూ.. ఈ సాంకేతికతో కలిసి పనిచేసేలా నేటి యువతను సంసిద్ధం చేస్తున్నారు మరికొందరు అతివలు. మరి, నేటి సాంకేతిక రంగంలో ఎఐతో సరికొత్త ఒరవడి సృష్టిస్తోన్న అలాంటి కొందరు మహిళా టెకీల గురించి తెలుసుకుందాం.

టెక్స్ట్‌ని వీడియోగా మార్చే 'క్రూప్'! సినిమాలు, సీరియల్స్ ఇతర వినోద కార్యక్రమాల్ని ఒక భాష నుంచి మరో భాషలోకి డబ్బింగ్ చేయడం తెలిసిందే! అయితే ఈ క్రమంలో కొన్ని డైలాగ్స్, పాటలు లిప్ సింక్ కాకపోవడం మనం గమనిస్తుంటాం. మరి, మనమైతే కనీసం మన మాతృభాషలో డైలాగ్స్ వినైనా అర్థం చేసుకోగలుగుతాం. అదే బధిరుల విషయానికొస్తే.. కచ్చితత్వంతో కూడిన లిప్ సింక్ వీడియో అయితేనే వాళ్లు అర్థం చేసుకోగలుగుతారు. లిప్ సింక్‌కు సంబంధించిన ఈ లోపాన్ని కృత్రిమ మేధతో పూడ్చా లనుకుంది డాక్టర్ జ్యోతి జోషి. ఈ ఆలోచనతోనే ఓ డిజటల్ ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేసిందామె. ఈ వేదికగా తెరపై కదిలే బొమ్మల పెదాల కదలికల్ని బట్టి కచ్చి తత్వంతో కూడిన లిప్ సింక్ వీడియోలు రూపొందించడంతో పాటు మరికొన్ని సేవల్నిసైతం అందిస్తోందామె. ఇందులో భాగంగా..వినియోగదారులు తమ అవసరాల్ని బట్టి వ్యక్తిగత వీడియోలు రూపొందించుకోవచ్చు. ఇక సంస్థలు తమ ఉత్పత్తుల్ని మార్కెటింగ్ చేసుకోవడానికి తగిన ట్యుటోరియల్ వీడియోలు సైతం రూపొందించుకోవచ్చు. ఇక చిన్నారులకు ఆయా పాఠాల్ని బోధించే వీడియోల్ని క్రియేట్ చేసుకోవడంతోపాటు.. డిజిటల్ న్యూస్ యాంకర్ సేవల్ని సైతం అందిస్తోందామె. కేవలం టెక్స్ట్, ఆడియోను ఇన్‌పుట్‌గా అందిస్తే చాలు. తమ వద్ద ఉన్న 50కి పైగా విభిన్న అవతార్‌ల సమాయంతో, దాదాపు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 25 భాషలకుపైగా నాణ్యమైన వీడియోలు రూపొందించుకోవచ్చని చెబుతోందామె. అంతేకాదు. డిప్‌ఫేక్ వీడియోల్ని పసిగట్టేందుకు తన ప్లాట్‌ఫామ్ ద్వారా ఓ ఆన్‌లైన్ డిప్‌ఫేక్ డిటెక్టర్‌ని కూడా అందుబాటులో ఉంచింది జ్యోతి. ఆస్ట్రేలియాలోని క్యాన్‌బెర్రా యూనివర్సిటీలో కంప్యూటర్ విజన్-స్పీచ్ అనాలిసిస్ విభాగంలో పిహెచ్‌డి పూర్తిచేసిన ఆమె..గతంలో పలు యూనివర్సిటీల్లో మానసిక ఆరోగ్య విశ్లేషకురాలిగానూ పనిచేసింది.

క్రీడా నైపుణ్యాల్ని విశ్లేషించేలా..!

ఏ రంగంలోనైనా మన పనితీరును, నైపుణ్యాల్ని విశ్లేషించుకుంటూ.. వెనకబడిన అంశాలపై దృష్టి సారించినప్పుడే సక్సెసవుతాం. క్రీడా రంగానికి ఇది వర్తిస్తుంది. ఈ క్రమంలోనే క్రీడాకారులు ఎప్పటికప్పుడు తమ క్రీడా నైపుణ్యాల్ని విశ్లేషించుకుంటూ, మెరుగుపరుచుకోవాల్సిన అంశాల్ని గుర్తించి.. తగిన శిక్షణ తీసుకునేలా ప్రోత్సహించేందుకు 'స్తూపా స్పోర్ట్స్ అనలిటిక్స్' పేరుతో ఓ సంస్థను ప్రారంభించింది డిల్లీకి చెందిన మేఘా గంభీర్. ప్రస్తుతం ఈ వేదికగా టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాల్ని అభివృద్ధి చేసుకునేందుకు కృత్రిమ మేధ సహాయంతో వారి కోసం కొన్ని ఉత్పత్తుల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అందులో ఒకటి యాప్. క్రీడాకారులు తమ మ్యాచుల్ని ఈ యాప్‌లో అప్‌లోడ్ చేసుకొని.. తమ ఆట తీరుని విశ్లేషించుకోవచ్చు. ఈ క్రమంలోనే తాము ఇంకా మెరుగు పరుచుకోవాల్సిన అంశాలేంటో కూడా ఫీడ్‌బ్యాక్ పొందచ్చు. తద్వారా ఆయ అంశాలపై దృష్టి సారించచ్చు. మరోవైపు 'స్తూపా ఈవెంట్స్' పేరుతో పలు జాతీయ, అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్స్‌తో మమేకమైన మేఘ. వాళ్లు నిర్వహించే రోజువారీ ఈవెంట్స్‌ని మేనేజ్‌చేసే బాధ్యత తీసుకుంది. అలాగే తమ ఎఐ ప్లాట్‌ఫామ్ వేదికగా ఆటలకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాలు నిర్వహించే బాధ్యతనూ నిర్వర్తిస్తోందామె. ప్రస్తుతం టిఇ క్రీడకే పరిమితమైన తన టెక్నాలజీని భవిష్యత్తులో బ్యాడ్మింటన్, స్క్వాష్, లాన్ టెన్నిస్.. వంటి క్రీడకే పరిమితమైన తన టెక్నాలజీని భవిష్యత్తులో బ్యాడ్మింటన్, స్క్వాష్, లాన్ క్రీడలకూ విస్తరించనున్నట్లు చెబుతోందామె. పంజాబ్ టెక్నికల్ యూనివర్సిటీ' నుంచి ఎంసిఎ పూర్తిచేసిన ఈ స్పోర్ట్స్ లవర్.. గతంలో కొన్నేళ్ల పాటు పలు ప్రముఖ ఐటి కంపెనీల్లో పనిచేసింది.

ఏఐ నైపుణ్యాల్ని పంచుతూ... భవిష్యత్తంతా ఏఐతోనే ముడిపడి ఉంది. అందుకే ఎదిగే పిల్లల్ని కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్ వంటి సాంకేతికతల్లో నిష్ణాతుల్ని చేయడం చాలా ముఖ్యం. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొనే ఒక సంస్థను ప్రారంభించింది. చెన్నైకి చెందిన సూర్య ప్రభ గ్రామీణ ప్రాంతాల్లో అందించడం ఈ సంస్థ లక్ష్యం. ఈ క్రమం లోనే గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు, వర్క్ షాప్స్ వంటివి నిర్వహించడంతోపాటు ఆన్‌లైన్ వేదిక గానూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ఆయా నైపుణానయల్ని వారికి నేర్పిస్తోందామె. కొడైకెనాల్‌లోని మదర్ థెరిసా మహిళా విశ్వవిద్యాలయం నుంచి మైక్రో బయాలజీలో డిగ్రీ పూర్తిచేసి ప్రభ. క్రియేటివ్ నరగాఫిక్ డిజైర్‌గా కొన్నేళ్లపాటు పనిచేసింది. ఆపై కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్ వంటి సాంకేతికతలపై పట్టు పెంచుకొని ఈ తరం పిల్లల్ని ఈ దిశగా ప్రోత్సహిస్తోంది. వారి బంగారు భవితకు బాటలు వేస్తోంది. ▯

బూరెల్లాంటి బబ్రూ

బూరెలంటే మనకు మహా ఇష్టం కదూ! కొంచెం అలాంటి వంటకమే బబ్రూ, ఇది హిమాచల్ ప్రదేశ్‌లో ప్రసిద్ధమైన మిఠాయి. దీని కోసం గోధుమపిండి పావుకిలో, బెల్లం 200 గ్రాములు, పిస్తా, బాదం, జీడిపప్పు పలుకులు చారెడు, కొబ్బరితురుము పావుకప్పు, సోంపుపొడి చెంచా, ఈస్ట్ ఒకటిన్నర చెంచా, యాలకుల పొడి అర చెంచా, వేయించేందుకు నూనె తీసుకోవాలి, ఎలా చేయాలి.బెల్లం పావులీటర్ నీళ్లు పోసి మరిగించి పాకం పట్టాలి. అది చల్లారేలోగా గోధుమపిండిలో ఈస్ట్ కొబ్బరితురుము, సోంపు, యాలకుల పొడి వేసి కలపాలి. అందులో బెల్లంపాకం జోడించి మరోసారి అరగంట పక్కమంచాలి. ఈ మిశ్రమంతో చిన్న అప్పల్లా వత్తుకోవాలి. కడాయిలో నూనె మరిగించి.. మొస్తే బూరెల్లా పొంగుతాయి, అంతే బబ్రూ తయారైపోతుంది.

శరణు వేడితే చాలు !

నల్ల మస్తాన్ గారు గుంటూరుకు వచ్చిన తొలి దినాలలో ఒక రోజు ఉరుములు, మెరుపులతో కుంభవృష్టిగా వాన కురవసాగింది. విశేషమేమిటంటే ధ్యానం చేస్తున్న మస్తాన్ గారి ఇంటిపై ఒక వర్షపుచుక్క కూడ పడకపోవటం. ఇంతలో పిడుగు పడి ఒక మేక పిల్ల. ఒక మనిషి మరణించారు. వర్షం తగ్గింది. మస్తాన్ గారు సమాధి నుండి లేవగానే మరణించిన మేకపిల్ల కనిపించింది. ఆయన దానివద్ద కూర్చొని, భగవధ్యానం చేసి, దాని చుట్టూ ముమ్మారు తిరిగి 'ఉఠో' అన్నారు. ఆ మేకపిల్ల లేచి మస్తాన్ గారి పాదాల సందునుండి దూరి వెళ్లిపోయింది. ఈ వార్త ఊరంతా వ్యాపించగా పిడుగుపాటుతో మరణించిన వ్యక్తి తల్లి వచ్చి,మస్తాన్ గారి పాదాలను పట్టుకుని వల, వల దుఃఖించింది. కరుణా సముద్రుడు ఆ తల్లి దుఃఖం చూడలేకపోయాడు. శవం వద్దకు పోయి దైవ ధ్యానం చేసి, శరీరాన్ని తాకాడు. వెంటనే విగత జీవికి ప్రాణం వచ్చింది. లేచి కూర్చున్నాడు. సంగతి గ్రహించి మస్తాన్ గారి పాదాలపై పడ్డాడు. మహనీయుల కరుణకు పాత్రమైన ఏ జీవి అయినా అదృష్టవంతులే, జంతువు కావచ్చు, మనిషి కావచ్చు. షిరిడీలోని ద్వారకామాయిలో కొలువై ఉన్న సాయి ఇందుకు భిన్నుడు కాదు. అది 1917వ సంవత్సరం. వైశాఖ మాసం (మే నెల). ఎండలు మండిపోతాయని ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. ఒక పిచ్చి కుక్కచే కరవబడిన ఒక చిన్ని కుక్క వెంట బడ్డారు. దిక్కులేని వారికి దేవుడే దిక్కు అనే నానుడి జంతువులకు కూడా వర్తిస్తుంది. అది ద్వారకా మాయిలోనికి పరుగు తీసింది. గ్రామస్తులందరు అది బయటకు వస్తే చంపటానికి బయట నిలబడి 'బాబా! ఆ కుక్క పిచ్చిది. వెలుపలకు తరమండి, దానిని చంపెదము అనగా, సాయిబాబా పిచ్చివారలారా! దూరంగా పొండు. దిక్కులేని ఈ చిన్న జీవిని చంపదలచినారా. అన్నాడు. ఆ జీవి రక్షణ పొందింది. అంతియే కాదు దాని పిచ్చి కూడా మటుమాయమైంది. సాయినాథుని పాదధూళితో పరమ పావనమైన ద్వారకామాయిని శరణు వేడిన వారికి ఆపదలు ఆమడ దూరం పోతాయి. సాయి రక్షణ పొందిన చాలు భీతికి తావు ఉండదు.

ఆధ్యాత్మికం

- యం.పి.సాయినాథ్

అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా..

మహిళల ప్రాబల్యం పెరిగితేనే..

మహిళల కోసం సీట్లు సినిమా టికెట్ల కోసం ఓ రైను బస్సు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం స్త్రీలకు సమానత్వం వచ్చినట్లు కాదు. విద్య, వైద్య, రాజ కీయ, ఆర్థిక, సామాజిక రంగాలన్నింటి లోనూ అసమానతలు తగ్గాలి. నిర్ణయాత్మక స్థానాల్లో మహిళల ప్రాబల్యం పెరగాలి అప్పుడే సమానత్వం సాధించినట్లు: మరి దాన్నెప్పుడు సాధిస్తాం అని అడిగితే. ఇంకా 133 ఏళ్లు పడుతుంది అంటోంది వరల్డ్ ఎకనామిక్ పోడు 'యాస్టెలగేట్ యాక్షన్' అంటూ ప్రయత్నాన్ని వేగవంతం చేయమని ఈ ఏడాది మహిళాదినోత్సవానికి పిలుపునిచ్చింది.స్త్రీ సమానత్వం సాధించడం అంటే ప్రత్యేక హక్కులు తీసుకోవడం కాదు... సమాన హక్కులు పొందడం అలా 116 దేశాల లింగ సమానత్వ సూచీలో ఐస్‌ల్యాండ్ వరుసగా 16వ సారి కూడా అగ్రస్థానాన్ని అందుకుంది. మన పొరుగున అంతర్యుద్ధంతో అల్లాడి పోతోన్న బంగ్లాదేశ్ కూడా మనకంటే మెరుగ్గా 98వ స్థానం సాధించింది. భారత్ స్థానం మాత్రం 127, గతం వంటే ఎనిమిది స్థానాలు ఎగబాకినా సరే... ఇంకా అట్టడుగునే ఉంది. ప్రపంచ ఆర్థిక వేదిక డబ్ల్యుఈఎఫ్) నివేదిక లింగ సమానత్వాన్ని 2158 నాటికి మాత్రమే చూడగల మంట. 133 సంవత్సరాలు పడుతుందన్నమాట. ఈ విషయాన్ని హెచ్చరికగా తీసుకుని.. మరో యాభై ఏళ్ల తరవాత ఈ విషయంలో మాట్లాడు కోకూడదంటే సమానత్వం కోసం 'పోరాడాలి. 'యాక్సెలరేట్ యాక్షన్'... పిలుపు ఉద్దేశం కూడా అదే

ఆర్థిక అభివృద్ధి : మహిళలు ఆర్థిక సాధికారత సాధించడం వారి వ్యక్తిగత అభివృద్ధికే కాదు.. ఆ దేశ జీడీపీ పెరుగు దలకూ కీలకమే, మెకిన్సీ గ్లోబల్ ఇన్ నివేదిక ప్రకారం మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పిస్తే 2030 నాటికి గ్లోబల్ జీడీపీలో 12 ట్రిలియన్ డాలర్ల ఆదాయం సమకూరుతుంది. సమాన పనికి సమాన వేతనం, స్టెమ్ రంగాల్లో అవకాశం నాయకత్వ స్థానాలను తీసుకునేలా మహిళలను ప్రోత్సహించడం, ఉద్యోగ భద్రత, ప్రసూతి సెలవులూ, పిల్లల సంరక్షణకు అనుకూల విధానాలు కల్పించడం వంటవి చేస్తే ఫలితం సాధ్యమే.

నాయకురాలుగా అవకాశం... కార్పొరేట్ రం గంలో ఎక్కువగా వినిపించే పదం గ్లాస్ సీలింగ్... మహిళల ఎదుగుదల కనిపించని ఆంక్షలెన్నో వారి ప్రగతికి అడ్డుపడతాయి. అందుకే, ప్రపంచ వ్యాప్తంగా పని చేస్తున్న కార్మికుల్లో మహిళలు 40 శాతం ఉంటే... భారత నాయకత్వంలో 25-30% మాత్రమే. నియామకాల్లో లింగ వివక్ష లేకుండా చూడటం, మెంటారింగ్ అందించడం. కుటుంబ బాధ్యతల విషయంలో ఒత్తిళ్లు తగ్గడంతో పాటు వర్క్ హోంకి అనువైన విధానాలు కల్పిస్తే స్త్రీల ఉత్పా దకత పెరుగుతుంది. ఇదే సమానత్వానికి సూచిక.

మగవాళ్లూ మద్దతివ్వాలి... లింగ సమానత్వం మహిళల సమస్య మాత్రమే కాదు. ఇది సమాజ బాధ్యత కూడా. ముఖ్యంగా స్త్రీ హక్కుల పునరుద్ధర ణకు పురుషులు చేయూత నివ్వాలి. పని ప్రదేశాల్లో వివక్షకు వ్యతిరేకంగా నిలబడాలి. ఇంటి పనులను సమానంగా పంచుకోవడం, ఆఫీసుల్లో వేధింపులను అడ్డుకోవడం ద్వారా అసమాన తల్ని తొలగించొచ్చు.

ఆమె ఆరోగ్యం... లింగ సమానత్వం అంటే విద్య, ఉద్యోగ అవకాశాల విషయం మాత్రమే కాదు. ఆరోగ్య పరమైన హక్కుల గురించి కూడా. ముఖ్యంగా ప్రసూతి సంరక్షణ, మానసిక ఆరోగ్యాలపై అవగాహన పెంచాలి. హింసకు అడ్డుకట్ట వేయాలి. స్త్రీ ఆరోగ్యంగా ఉంటే.. ఆమె కుటుంబం, ఉద్యోగ స్థలం, సమాజం మెరుగుపడతాయి.

విద్యే ఆమె శక్తి... మన దేశంలో పురుషులతో సమానంగా చదువుకునే హక్కు ఆడపిల్లలకు ఉంది. అయినా సామాజిక ఒత్తిళ్లు, పేదరికం, బాల్య వివాహాలు వంటి కారణాలతో నిర్బంధ విద్యాహక్కులు దూరమవుతున్నాయి. ఆమెను శక్తిమంతురాల్ని చేయడానికి బాలికా విద్యకు మరిన్ని నిధులు ఇవ్వాలి. బాల్య వివాహాలను అరికట్టాలి. స్టెమ్ రంగాల్లో చేరేలా ఆడపిల్లల్ని ప్రోత్సహించాలి.. అప్పుడే లింగ సమానత్వం సాధ్యమవుతుంది.

చట్ట సభల్లో స్త్రీలు: మహిళల సమస్యలు, సాదకబాధకాలు అర్థం చేసుకోగలిగితేనే వారికి అనువైన చట్టాలు వస్తాయి. హక్కులకు రక్షణ దొరుకుతుంది. చట్టసభల్లో మహిళల సంఖ్య పెరగాలి. కానీ, మన దేశంలో అలా జరగడం లేదు. కేంద్ర కేబినెట్‌లో మొత్తం 30. మంది మంత్రులుంటే.. అందులో కేవలం ఇద్దరే మహిళలు, పలు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి. ఇక్కడ మార్పు రావాలి. పార్టీలకు అవకాశాలు కల్పించాలి. మహిళా రిజర్వేషన్లను రాజకీయ ప్రత్యామ్నాయంగా కాకుండా మహిళా సాధికారత సాధించే ఆయుధాలను మలచాలి. అప్పుడే సమానత్వం సాధ్యమవుతుంది. ▯

ఉచితాలు..రాయితీలు..

మనలోని శక్తిసామర్థ్యాలు, ఓపిక, త్యాగనిరతి లాంటి ఎన్నో అంశాలకు గుర్తుగా నిర్వహించేదే మహిళా దినోత్సవం. అదే చెబుతూ బోలెడు విషెస్, బహుమతులు అందుకుంటాం కూడా! మీకు మీరూ గిఫ్ట్ ఇచ్చుకోండి. అందుకు సాయపడేవే ఇవి ! శరీరం, మనసు తిరిగి శక్తిని పుంజుకవోలంటే పర్యటనలను మించింది ఏముంటుంది చెప్పండి. పైగా కొత్త విషయాలనూ తెలుసుకోవచ్చు. ఇదే ఆలోచించనట్లుంది ప్రభుత్వం. అందుకే కొన్ని పురాతన కట్టడాలను ఉచితంగా సందర్శించే అవకాశం కల్పిస్తోంది. ఢిల్లీలోని ఎర్రకోట తెలుసుగా? లాల్ కిలా.. రెడ్‌ఫోర్ట్‌గానూ సుపరిచితమైన ఈ కట్టడం యునెస్కో గుర్తింపునీ పొందింది. ఈ కోటను మహిళా దినోత్సవం నాడు దేశ, విదేశీ ఆడవాళ్లెవరైనా ఉచితంగా సందర్శించొచ్చు. ముంతాజ్‌పై ప్రేమకు గుర్తుగా షాజహాన్ నిర్మించిన తాజ్‌మహల్ కూడా ఈ జాబితాలో ఉంది. ఆగ్రాలోని ఈ ప్రేమ చిహ్నాన్ని ఒసారి సందర్శించేయండి శతాబ్దాల చరిత్రను నెమరేసుకోవాలనుకుంటే 13 వ శతాబ్దంలో నిర్మించిన కుతుబ్‌మినార్ దగ్గరికి వెళ్లొచ్చు. యునెస్కో గుర్తింపు పొందిన ఈ వారసత్వ సంపద కూడా మనకు ఉచిత ఆహ్వానమిస్తోంది. ఇంకా.. భారత్ ఇస్లామిక్ ఆర్కిటెక్చర్‌నూ ఆస్వాదించొచ్చు.

ఆటలాడదామా? ... చివరిసారిగా ఎప్పుడు ఆడారు? హైస్కూలు స్థాయికి రాగానే చదువుపై దృష్టిపెట్టాలంటూ ఆటలకు దూరమవుతాం. కాలేజీలోనైనా ఆఫీసులో నైరా అడపాదడపానే పిల్లలు పుట్టాక వాళ్లతో సరదా ఆటలాడినా తరవాత అవి మనకు సరిపడవనుకుంటాం. ఎంతసేపూ ఇల్లు, పని అంటూ కూర్చొంటే బోరుకొట్టదూ? సరదాగా బయటికి వెళ్లండి. చిన్న పిల్లలుగా మారి ఆటలాడేయండి అంటూన్నరు కొన్ని సంస్థలు. మిమెన్స్ డే రోజు వండర్‌లా ఒకటి కొంటే మరొకటి ఉచితం అంటోంటే.. రామోజీఫిల్మ్ సిటీ ఈ నెలంతా ఉత్సవాలు నిర్వహిస్తోంది. టాలెంట్ హంట్, రెడ్ కార్పెట్ వెల్‌కట్, ఫ్యాషన్ షో వంటి ప్రోగ్రాములే కాదు. రెండు టిక్కెట్లపై రూ 500 తగ్గింపునీ ఇస్తోంది. డే అవుట్స్, నెట్ వాక్స్ అంటూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థలూ బోలెడు.కాస్త ఓపికగా చుట్టూ చూడాలంగే! ▯

మనల్నీ పట్టించుకుందాం...

ఇంట్లో ఎవరికి చిన్న అనారోగ్యమొచ్చినా గిలగిల్లాడిపోతాం. మన విషయానికొచ్చేసరికి చిన్నదేలే అని వదిలేస్తాం. కుటుంబమంతా ఆధారపడేది మనమీదే! అలాంటి మన ఆరోగ్యాన్నే నిర్లక్ష్యం చేస్తే ఎలా? 30 దాటాక ఏటా ఒక్కసారైనా పూర్తి బాడీ చెకప్ చేయించుకోవాలి అంటారు నిపుణులు. ఈ ఏడాది నుంచిమొదలు పెట్టేద్దామా? మెట్రోపొలిస్ హెల్త్‌కేర్ కాంటినెంటల్ హాస్పిటల్ సహా ఎన్నో ప్రముఖ ఆసుపత్రులు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటిస్తాయి. వాటిని వినియోగించుకొంటే సరి. ఎవరి ఇంటికైనా వెళుతున్నా, ఆత్మీయుల ప్రత్యేక సందర్భమైదైనా ఏమిద్దాం అని ఆలోచిస్తాం కదా! మీకు మీరు ఎప్పుడైనా బహుమతి ఇచ్చుకున్నారా? ఇప్పుడు ఇచ్చుకోండి. దుస్తుల దగ్గర నుంచి యాక్సెసరీలు, బ్యాగులు, వాచ్‌లు, నచ్చిన పరికరాలు.. ఇలా అన్నింటిపై అమెజాన్, ఫ్లిప్‌కార్ట్,బిబా వంటి ఎన్నో సంస్థలు 50-80% వరకు ఆఫర్లు ప్రకటించాయి. ఇంతలోనే కొనుక్కోవాలన్న నిబంధన పెట్టుకుంటే బడ్జెట్ దాటుతుందన్న బెంగా ఉండదు. మనసుకీ సంతృప్తి. ▯

కూరగాయలు పాడవుతున్నాయా !

అప్పటికప్పుడు తాజాగా కూరగాయల్ని కోసుకొచ్చి వండే రోజులు కావివి. కనీసం మార్కెట్ నుంచి కూడా ఏ రోజుకారోజు తెచ్చుకోలేం. అందుకే, వారాని కోసారి మార్కెట్ నుంచి కొనుక్కురావడం, ఒక రోజు ముందే కట్ చేసుకుని బాక్సుల్లో సర్దుకోవడం వంటి పనులు ఇప్పుడు అందరి జీవితాల్లోనూ ఓ భాగం అయిపోయాయి. ఇంతవరకూ బాగానే ఉన్నా భద్రపరచడమే ఓ పెద్ద సవాల్. వీటిని ముక్కల్లా కత్తిరించి స్టోర్ చేసినా, నేరుగా కూర గాయల్ని ఫ్రిజ్‌లో పెట్టాలనుకున్నా తేమ లేకుండా చూసుకోవడం చాలా ముఖ్యం. లేదంటే వాటిల్లో నీరూరి పాడయిపోతుంటాయి. మీకూ ఇలాంటి అనుభవముందా అయితే ఈ సారి ఇందుకోసం డ్రెయిన్ స్టోరేజ్ బాక్సుల్ని ఎంచుకోండి. రకరకాల పరిమానాల్లో తొరుకుతున్నాయి. ఈ బాక్సుల్లో ఉండే జాలీ నుంచి నీళ్లు అడుగుకి చేరడం వల్ల కూరగాయలూ, పండ్లూ ఏ మాత్రం పాడవ్వవు. ▯

వ్యథ

ఆకట్టుకునేలా చదువు చెప్పండి

ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న: దండం దశగుణం భవిత్ అంటారు పెద్దవారు. పూర్వపు రోజుల్లో ఉపాధ్యాయులు రకరకాల దండనలు వేసి చదువు చెప్పేవారు. అందుకే చాల మంది ఉన్నతస్థాయి అధికారులు నాయకులు తమ చిన్నతనంలో కొట్టి చదువు చెప్పిన గురువులను ఇప్పటికీ గుర్తుపెట్టుకుని గౌరవిస్తారు. నేను ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లెక్కలు బోధించే ఉపాధ్యాయునిగా ఉన్నాను సహజంగా లెక్కలు అంటే చాల మంది భయపడుతుంటారు అందుకని క్లాస్ ఎగ్గొట్టడం, హోమ్‌వర్క్ చేయకుండా సాకులు చెప్పడం చేస్తుంటారు. అలాంటి వారిని దారిలో పెట్టడానికి నాలుగు దెబ్బలు కొడితే తప్పులేదని నా ఉద్దేశ్యం అలాగే క్రమశిక్షణ తప్పిన విద్యార్థులకు దండనే మంచిదని నా భావం. నేను ఎం.ఎస్‌సి మ్యాథమేటిక్స్, బి.ఇడి చేశాను కాబట్టి నాకు ఉన్న పరిజ్ఞానం అనుభవంతో నా అభిప్రాయాలు వెల్లడిస్తున్నాను. అయితే ఆధునిక సైకాలజిస్టు కొందరు పిల్లలను లేదా విద్యార్థులను కొట్టడం మంచిది కాదంటారు. అమెరికా లాంటి దేశంలో పిల్లలను కొట్టడం మంచిది కాదంటారు. అమెరికా లాంటి దేశంలో పిల్లలను కొట్టడం మంచిది కాదంటారు. అమెరికా లాంటి దేశంలో పిల్లలను కొడితే కేసులు పెట్టి శిక్షలు విధిస్తారని ఎక్కడో చదివాను. ఇటీవల మా ప్రూమలోని ఒక అమ్మాయిని నాలుగు దెబ్బలు వేశాను. ఆమెది ఒక పల్లెటూరు. దారిలో నడిచి వెళ్లేటపుడు కొంత మంది పిల్లలు ఆమెను హేళన చేశారు. దీనితో అవమానానికి గురైన ఆమె మరుసటి రోజు స్కూలు వెళ్ళెనని మారాము చేసింది. తల్లిదండ్రులు బలవంతం చేయబోతే బ్లేడుతో గొంతుకోసుకుని చనిపోతానని బెదిరించింద. ఆమె తల్లిదండనరడులు గ్రామ సర్పంచ్‌ని వెంటబెట్టుకుని మా స్కూలుకు వచ్చి ప్రధానోపాధ్యా యునితో నాపై ఫిర్యాదు చేశారు. ఆయన నన్ను తనకార్యాలయానికి పిలిచి వారి ముందే మందలింపు ధోరణితో మాట్లాడారు. వారికి క్షమాపణ చెప్ప మన్నారు. అమ్మాయి భవిష్యత్తు బాగుండాలని కొట్టాను తప్ప కక్ష సాధింపు చర్యగా కొట్టలేదని చెప్పాను. ఇలా క్షమాపణలు చెపితే పిల్లలు ఎవరూ తనను లక్ష్యపెట్టరని వివరించాను. నేనెన్ని చెప్పినా ఆ గ్రామ సర్పంచ్ సమ్మతించలేదు. ఆఖరికి తప్పయితే క్షమించండి అని చెప్పి బయటికి వచ్చేశాను. ఆ సమయంలో నాకు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. పిల్లల శ్రేయస్సు కోరి నాలుగు దెబ్బలు వేయడం తప్పా మరి మొద్దు విద్యార్థును దారికి తేవడం ఎలాగో అర్థం కావడం లేదు. దీనిక తగిన మార్గం చెప్పండి. - సోదరి, అనంతపురం

జవాబు : మీ మనసు నాకు అర్థం అయ్యింది. మీరు భావించినట్టు కొట్టడం, దండించడంవల్ల చదువు వస్తుందన్న భావన సరికాదు. చదువు రాకపోవడానికి, చదవకపోవడానికి పలు కారణాలు ఉంటాయి. వాటిని గుర్తించి తగిన పరిష్కారాలు సూచించి ప్రేరణ కలిగించడం ఉత్తమ మార్గం. విద్యార్థుల తెలివి. తేటలు, ప్రజ్ఞ, ఇష్టం, ఆసక్తి లక్ష్యం ఒకేలా ఉండదు. అలాగే శారీరక, మానసిక, కుటుంబ, ఆరోగ్య పరిస్థితులు వేరు వేరుగా ఉంటాయి. ఆకలి, నీరసం, నిద్ర లేమి, పేదరికం అణచివేత లాంటి పలు సమస్యలు మానసిక స్థితిని దెబ్బతీస్తాయి. కొన్ని అనారోగ్య సమస్యల వద్ద కొందరు సరిగా చదవలేకపోతుంటారు. కొందరు నెమ్మదిగా నేర్చుకుంటారు. కొందరికి ప్రాథమిక సూత్రాలు తెలియక తికమకపడుతుంటారు. ఇలాంటి అనేక అంశాలను గమనించి పిల్లలను ప్రేమగా దారిలోకి తెచ్చుకోవాలి. మీరు అన్నట్టు దండం దశగుణం భవీత్ అంటే కొట్టమని అర్థంకాదు. దండం అంటే కర్ర, అది పది రకాలుగా ఉపయోగపడుతుందని భావం. పక్షులు, కుక్కలు, శత్రువులు, సాములు, పశువుల నుంచి రక్షణ పొందటానికి లేదా కొట్టడానికి కర్ర పనికి వస్తుంది. బురదలో, నీటిలో, గుడ్డితనంలో, చీకటిలో ముసలితనంలో నడవడానికి ఆసరాగా ఉంటుందని చెపుతారు. అయితే ఈ భావాన్ని వక్రీకరించి దండస్తే కాని చదువు రాదు. దేవనికై నా దెబ్బే గురువు అనడంకొందరికి అలావాటు అయింది. మిమ్మల్ని క్షమాపన కోరినందుకు కళ్ళల్లో నీళ్ళు వచ్చాయి అన్నారు. పిల్లల మనసు అలాగే గాయపడు ఉందన్న విషయం గ్రహించండి. పిల్లలను ఆకట్టుకుని, ఆహ్లాదపరచి చదువు చెపనపడం అలవాటు చేసుకోండి. ▯

6-3-25 TERA PAGE 8.qxd:6-3-25 TERA PAGE 8.qxd 1/1/02 5:56 AM Page 1

7న 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' రీ రిలీజ్

సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాని మార్చి7 శుక్రవారం రీరిలీజ్ చేస్తున్నాం. అప్పుడే పది థియేటర్లు ఫుల్ అయి పోయాయి. మహేష్ అభిమా నులు, వెంకటేష్అభిమానులు, ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్ కి వచ్చి మళ్ళీ బ్రదర్స్ మధ్య వుండే మూమెంట్స్ని ఎంజాయ్ చేద్దామని ఇన్ని థియేటర్స్ ఫుల్ చేశారంటే చాలా హ్యాపీగా వుంది. మంచి కంటెంట్ మళ్ళీ చూద్దామని వస్తున్నారు. మంచి సినిమాలు తీస్తే థియేటర్స్కి జనాలు వస్తారని రీరిలీజ్లు ప్రూవ్ చేస్తున్నాయి అన్నారు నిర్మాత దిల్ రాజు. విక్టరీ వెంకటేష్, సూపర్ స్టార్ మహేష్ బాబు క్లాసిక్ బ్లాక్ బస్టర్ సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్పై నిర్మాత దిల్ రాజు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం 2013లో విడుదలై ఘన విజయాన్ని సాధించింది. ఈ సినిమాని మార్చి 7న గ్రాండ్గా రీరిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. ప్రెస్ మీట్ లో నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సంక్రాంతి వస్తున్నాం తర్వాత ప్రేక్షకులని కలవడం ఆనందంగా వుంది. మార్చి7 శుక్రవారం సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు రీరిలీజ్ చేస్తున్నాం. తొలిప్రేమ డిస్ట్రిబ్యూషన్ చేసినప్పుడు ఐదేళ్ళు సినిమా రైట్స్ మా వద్ద ఉండేవి. మాకు ఎప్పుడు డబ్బులు తక్కువ వున్నా సినిమాని రీరిలీజ్ పెడితే ఆ సినిమా ద్వారా మనీ వచ్చేవి. అవన్నీ మిరాకిల్స్ డేస్. అలాగే ఇప్పుడు కూడా రీరిలీజ్ పెడితే ఆడియన్స్ చాలా ఇంట్రస్ట్ చూపిస్తున్నారు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు మూవీ రీరిలీజ్కి సంబంధించి అప్పుడే పది థియేటర్లు ఫుల్ అయిపోయాయి. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు ఆల్రెడీ ఓటీటీలో వుంది. జనం చుసేశారు. నేనూ వెళ్లి మార్చి 7న సుదర్శన్ 35ఎంఎంలో మార్నింగ్ ఎనిమిది గంట షో చూస్తాను. మళ్ళీ 12 ఏళ్ల తర్వాత ఈ సినిమాని థియేటర్స్లో చూసి ఎంజాయ్ చేయాలని అనిపిస్తోంది. 12 ఏళ్ల తర్వాత మళ్ళీ ఇద్దరు బ్రదర్స్ వస్తున్నారు కాబట్టి అందరూ థియేటర్స్లో ఎంజాయ్ చేయండి.. థాంక్ యూ అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల అడిగిన ప్రశ్నలకు నిర్మాత దిల్ రాజు సమాధానాలు ఇచ్చారు.

దిల్ రాజు 12 ఏళ్ల క్రితం ఈ కాంబినేషన్ సెట్ చేయడానికి ఎంత కష్టపడ్డారు?

రామారావు దగ్గర నుంచి చిరంజీవి వరకూ అందరు హీరోలు మల్టీ స్టార్ సినిమా లు చేస్తూ వచ్చారు. తర్వాత ఎందుకు మారుతూ వచ్చింది. ఒకరోజు డైరెక్టర్ శ్రీకాంత్ ఈ ఐడియా చెప్పారు. మొదట వెంకటేష్ని తర్వాత మహేష్ని అప్రోచ్ అయ్యాం. ఇద్దరూ కథ విని ఓకే అన్నారు. మేము అనుకున్న కథని స్క్రీన్పై తీసుకురావడానికి చాలా కష్టపడ్డాం. దాదాపు వన్ ఇయర్ షూట్ చేశాం. మహేష్, వెంకటేష్ ఈ సినిమా కోసం చాలా టైం స్పెండ్ చేశారు. చాలా హోమ్ వర్క్ చేసుకున్నారు. అందుకే సినిమా నేచురల్ గా కనిపిస్తుంది. అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది. సినిమా అంత అద్భుతంగా వచ్చింది కాబట్టే రీరిలీజ్కి కూడా ఇంత వాల్యూ.

సీక్వెల్ ప్లాన్ చేసే ఆలోచన లేదా?

ఈ సినిమా సీక్వెల్ ఎలా చేయొచ్చు?అనే మంచి ఐడియా ఎవరు చెప్పినా నేను రెడీ. రీరిలీజ్ రోజు మళ్ళీ చూడండి. మంచి ఐడియా తో రండి (నవ్వు తూ).

'ఆర్టిస్ట్' ట్రైలర్ లాంచ్

సంతోష్ కల్వచెర్ల, క్రిషేక పటేల్ జంటగా నటిస్తున్న సినిమా ఆర్టిస్ట్. ఈ సినిమాను ఎస్ జేకే ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్పై జేమ్స్ వాట్ కొమ్ము నిర్మిస్తున్నారు. రతన్ రిషి దర్శకత్వం వహిస్తు న్నారు. ఆర్టిస్ట్ మూవీ ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిరిసిస్ట్ రాంబాబు గోసాల మాట్లాడుతూ, సురేష్ బొబ్బిలి మ్యూజిక్ డైరెక్షన్లో ఆర్టిస్ట్ సినిమాలో అన్ని పాటలు రాసే అవకాశం రావడం సంతో షంగా ఉంది. ఇప్పటికే రెండు సాంగ్స్ చూస్తూ, చూస్తూ, ఓ ప్రేమా రిలీజ్ అయ్యాయి. ఈ రెండూ నా ఫేవరేట్ సాంగ్స్. డైరెక్టర్ రతన్ రిషి మూవీని బాగా రూపొందించాడు. సంతోష్ కల్వచెర్ల, క్రిషేక పర్ ఫార్మెన్స్ ఆకట్టుకుంటుంది. జేమ్స్ వాట్ కొమ్ము ప్యాషనేట్గా ఈ మూవీ రూపొందించారు. అన్నారు. నటి స్నేహా మాధురిశర్మ మాట్లాడుతూ, ఆర్టిస్ట్ మూవీ ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాం. ఈ సినిమాలో ఒక కీ రోల్లో నటించాను. నా ఫిల్మోగ్రఫీలో ఈ సినిమా గుర్తుండి పోతుంది. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రతన్ రిషికి థ్యాంక్స్ అన్నారు. నటుడు వెంకీ మాట్లాడుతూ ఆర్టిస్ట్ సినిమాలో హీరో ఫ్రెండ్ రోల్లో నటించాను. సినిమా మీ అందరికీ నచ్చేలా ఉంటుంది. హీరో హీరోయిన్స్ సంతోష్, క్రిషేక తమ పర్ ఫార్మెన్స్తో ఆకట్టుకుం టారు. ఈ మూవీలో తాగుబోతు రమేష్తో కలిసి నటించడం హ్యాపీగా ఉంది అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సురేష్ బసంత్ మాట్లాడుతూ, ఆర్టిస్ట్ ట్రైలర్ లాంచ్ చేసుకున్న సందర్భంగా మూవీ టీమ్ అందరికీ కంగ్రాట్స్ చెబుతున్నా. ట్రైలర్ చాలా బాగుంది. యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్ లా మూవీ ఉండ బోతోంది. ప్రొడ్యూసర్ జేమ్స్ వాట్ పట్టు దల గల వ్యక్తి. మంచి మూవీ చేశాడు. సాంగ్స్ హిట్ అయ్యాయి. సినిమా కూడా ప్రేక్ష కుల ఆదరణ పొందాలని కోరు కుంటున్నా అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ, నేను ఈ బ్యానర్లో చేస్తున్న రెండో మూవీ ఆర్టిస్ట్. అలాగే డైరెక్టర్ రతన్ రిషితో కూడా నాకు రెండో మూవీ ఇది. రతన్ రిషి చాలా కష్టపడి ఈ మూవీ చేశాడు. అన్నీ తానై ప్రాజెక్ట్ చూసుకున్నాడు. ప్రొడ్యూసర్ జేమ్స్ వాట్కి ఇతర బిజినెస్లు ఉన్నా, మూవీ మీద ప్యాషన్తో ఇండస్ట్రీకి వచ్చారు. లీడ్ పెయిర్ సంతోష్, కిషేక బాగా నటించారు. సినిమాకు టీమ్ అంతా కష్టపడ్డాం. ఈ నెల 21న రిలీజ్కు వస్తున్న మా మూవీ తప్పు కుండా సక్సెస్ అవుతుందని నమ్ముతున్నాం అన్నారు. నటుడు తాగుబోతు రమేష్ మాట్లా డుతూ, ఆర్టిస్ట్ మూవీలో మంచి క్యారెక్టర్ చేశాను. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రతన్ రిషికి థ్యాంక్స్. అలాగే హీరోసంతోష్ బయట మామూలుగా కనిపి స్తాడు గానీ కెమెరా ముందుకు వచ్చాక ఆయన పర్ ఫార్మెన్స్ చూసి సర్ప్రైజ్ అయ్యాను. టైటిల్ కూడా ఆర్టిస్ట్ అని పెట్టారు. సురేష్ బొబ్బిలి బీజీఎం వన్ ఆఫ్ ది హైలైట్ అవుతుంది. సినిమా మేము చూశాం సూపర్బ్గా వచ్చింది. మంచి డేట్కు ఈ నెల 21న రిలీజ్కు వస్తోంది. మీరంతా సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా అన్నారు. హీరోయిన్ క్రిషేక పటేల్ మాట్లాడుతూ, ఆర్టిస్ట్ మూవీ ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా. ఈ సిని మాలో హీరోయిన్గా నటించే అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ జేమ్స్ వాట్కి, డైరెక్టర్ రిషికి థ్యాంక్స్.

'సంబరాల ఏటిగట్టు' సాంగ్ షూటింగ్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ 'విరూపాక్ష', 'బ్రో' బ్లాక్బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్వీజి (సంబరాల ఏటిగట్టు)లో కంప్లీట్ న్యూ, యాక్షన్ప్యాక్డ్ ఇంటెన్స్ రోల్లో కనిపించనున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్రెడ్డి, చైతన్యరెడ్డి ప్రైమ్షో ఎంటర్టైన్మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ను హై బడ్జెట్తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన "కార్నేజ్" టీజర్కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. డెబ్యూ డైరెక్టర్ రోహిత్ కెపి గ్రిప్పింగ్ విజన్తో ఎస్డిటి పాత్రను లార్జర్ దెన్ లైఫ్ మేనర్లో ప్రజెంట్ చేశారు. కార్నేజ్ వీడియో సాయి దుర్గ తేజ్ ఇంటెన్స్ క్యారెక్టర్ ని తెలియ జేస్తుం ది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మూవీ టీం ఇటీవలే రామ్లక్ష్మణ్ మాస్టర్స్ కొరియోగ్రఫీ చేసిన ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్ని భారీ సెట్లో పూర్తి చేశారు. చాలా రిస్క్తో కూడుకున్న ఈ ఫైట్ సీక్వెన్స్ని హీరో సాయి దుర్గ తేజ్ చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేశారు. ఇది ప్రేక్షకులకు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించ బోతోంది.

'సంక్రాంతికి వస్తున్నాం'కి 50 రోజులు పూర్తి

విక్టరీ వెంకటేష్ లేటెస్ట్ ఇండస్ట్రీ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం ఎంటర్టైన్మెంట్ వరల్డ్లో తుఫానుగా మారింది. బాక్సాఫీస్ వద్ద ఆధిపత్యం చెలాయించడమే కాకుండా డిజిటల్ రంగంలో కూడా చెరగని ముద్ర వేసింది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మించిన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ సక్సెస్ని రీడిఫైన్ చేసింది. పండుగ సీజన్లో ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం, 92 సెంటర్లలోని థియేటర్లలో 50 రోజుల ప్రదర్శనను పూర్తి చేయడం ద్వారా అరుదైన ఘనతను సాధించింది. ఒటిటి ప్లాట్ఫారమ్లు ఆధిపత్యం వహించిన ఈ కాలంలో, సినిమాలు థియేటర్ లో లాంగ్ రన్ కొన సాగించడానికి ఇబ్బంది పడుతున్నప్పుడు ఈ సమ యంలో ఈ విజయం అసాధా రణమైనదిగా నిలిచింది. సంక్రాంతికి వస్తున్నాం ప్రపంచ వ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద 300 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించడమే కాకుండా, అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు రీజనల్ ఫిల్మ్గా నిలిచింది, డిజిటల్ కూడా రికార్డులను బద్దలు కొట్టింది. జీ5లో ప్రసారం అవుతున్న ఈ చిత్రం ప్లాట్ఫామ్లోని ఇతర బ్లాక్బస్టర్ ల ఓపెనింగ్ వ్యూవర్షిప్ని అధిగమిం చింది. ఒటిటిలోకి వెళ్లినప్పటికీ సంక్రాంతికి వస్తున్నం థియే టర్లలో ఆదరగొడుతోంది. ఈ విజయం ప్రేక్షకు లతో కనెక్ట్యే ఫ్యామిలీఫ్రెండ్లీ ఎంటర్ టైన ర్స్ పవర్ని చాటిచెప్పిం ది.

మన చిన్న సాయం చిన్నారులకు పెద్ద సంతోషాన్ని ఇస్తుంది..

నా బర్త్ డే. ఈ చిన్నారులతో కలవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మా వంతుగా డొనేషన్ ఇచ్చాం. ఇది చిన్నదే. అయితే ఈ చిన్న సాయం కూడా వారికి పెద్ద సంతోషాన్ని ఇస్తుంది. అందరూ కలసి ఈ చిన్నారులకు హెల్ప్ చేయండి అన్నారు హీరోయిన్ వరలక్ష్మి శరత్కుమార్. వరలక్ష్మి శరత్ కుమార్ బర్త్ డే. ఈ సందర్భంగా కుటుంబంతో కలసి హైదరాబాద్ లోని లెప్రా సొసైటీ ఆర్ఫానేజ్కి వెళ్లి చిన్నారు లతో సమ యాన్ని గడిపి, వారికి గిఫ్ట్స్ అందించారు. అనం తరం భర్త నికోలయ్ సచ్దేవ్తో కలసి ఆర్ఫనేజ్కి డొనేషన్ అందజేశారు. ఈ సంద ర్భంగా హీరోయిన్ వరలక్ష్మి శరత్ కుమార్ మాట్లా డుతూ, అందరికీ నమస్కారం. నా ప్రతి బర్త్ డేకి నావంతు సాయంగా సోషల్ సర్వీస్ చేస్తాను. చెన్నై నుంచి మొత్తంగా హైదరాబాద్ షిఫ్ట్ అయ్యాను కాబట్టి ఈసారి హైదరాబాద్లో ఏదైనా మంచి కార్య క్రమం చేయాలని అనుకు న్నాను. ఈ ఆర్ఫనేజ్లో చాలామంది ఆడ బిడ్డలు వున్నారు. ఈ బ్రాంచ్లో 62 మంది చిన్నారులు వున్నారు. వాళ్ళ కోసం మన తరపున చిన్న సాయం చేయొచ్చు. చాలా మందికి ఈ ఆర్ఫనేజ్ గురించి తెలీదు. సెలబ్రిటీ వస్తే ఆర్ఫనేజ్కి ఒక గుర్తింపు వస్తుందని ఆశ, దీని గురించి జనాలుకి తెలుస్తుం దనే మంచి ఉద్దేశంతో వచ్చిన మీడియా వారికి ధన్యవాదాలు. మీడియా సపోర్ట్ వలన ఈ ఆర్ఫనేజ్ గురించి జనాలకు తెలుస్తుంది. దయచేసి అందరూ హెల్పింగ్ హ్యాండ్స్ అందించండి. గౌతంకి థాంక్ యూ. ఆయన ప్రతిసారి చాలా సపోర్ట్ ఇస్తారు. మాకు సేవ్ శక్తి అనే ఎన్జీవో వుంది. దానికి సపోర్ట్ చేశారు. థాంక్ యూ అన్నారు. వరలక్ష్మి శరత్ కుమార్ భర్త నికోలయ్ సచ్దేవ్ మాట్లా డుతూ, జీవితం అందరికీ ఒకేలా వుండదు. మేము చాలా కష్టపడి ఈస్థాయికి వచ్చాం. ఇప్పుడు మేమున్న పరిస్థితిలో ఈ సాయం చేయడం పెద్ద డీల్ కాకపో వచ్చు. సాయంచేయడం మా బాధ్యత. ఇక్కడ చిన్నారులని కలసిన తర్వాత చాలా ఎమోషనల్గా అనిపించింది. మన దగ్గర వున్నదాంట్లో కొంత ఇస్తే అది మళ్ళీ ఫుల్ సర్కిల్లా వెనక్కి వస్తుంది.

మెహ్రీన్ పిర్జాదా నయా లుక్

'కింగ్స్టన్' ఒక డిఫరెంట్ ఎక్స్పీరియన్స్

సంగీత దర్శకుడు జీవి ప్రకాష్కుమార్ హీరోగా నటించిన తాజా సినిమా కింగ్స్టన్. జి స్టూడియోస్ సంస్థతో కలిసి ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్ పతాకం మీద ఆయన ప్రొడ్యూస్ చేశారు. నిర్మాతగా జీవి ప్రకాష్ కుమార్ తొలి చిత్రమిది. గంగా ఎంటర్టైన్మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఈ శుక్రవారం మార్చి 7వ తేదీన విడుదల కానుంది. ఈ సందర్భంగా జీవి ప్రకాష్ కుమార్ హైదరాబాద్ వచ్చారు. తెలుగు మీడియాతో ఆయన ముచ్చటించారు. ఆయన ఇంటర్వ్యూ విశేషాలు...

హాయ్ జీవి ప్రకాష్. వెల్కమ్ టు హైదరాబాద్! థాంక్యూ అండి. కింగ్స్టన్ ప్రమోషన్స్ కోసం హైదరాబాద్ రావడం నాకు సంతోషంగా ఉంది. **విడుదలకు ఇంకొన్ని రోజులే ఉంది.. నెర్వస్ ఫీల్ అవుతున్నారా?** సాధారణంగా ప్రతి సినిమా విడుదలకు ముందు ఉంటుంది. ఓహ్... ఇంకా విడుదలకు నాలుగు రోజులే ఉంది. విడుదలకు మూడు రోజులే ఉంది అనిపిస్తూ ఉంటుంది. **కింగ్స్టన్లో మీరు హీరోగా నటించడంతో పాటు ప్రొడ్యూస్ చేశారు. ముందు నుంచి ప్రొడ్యూస్ చేయాలనుకున్నారా? కథ నచ్చి ప్రొడ్యూస్ చేశారా?** ప్రొడక్షన్ చేయాలని కొన్ని రోజులుగా అనుకుంటున్నాను. కింగ్స్టన్ కథ విన్న తర్వాత నచ్చింది. జి స్టూడియోస్ సంస్థతో కలిసి చేశా. ఇండియన్ సిల్వర్ స్క్రీన్ మీద ఇప్పటి వరకు ఇటువంటి సినిమా రాలేదు. కింగ్స్టన్ను ప్రాంచైజీలా చేయాలని అనుకుంటున్నాం. మా దగ్గర నాలుగు పార్టుల వరకు కథ రెడీగా ఉంది. **కింగ్స్టన్ కథ ఏమిటి? ఇది ఏ జోనర్ సినిమా అని చెప్తారు?** సముద్ర తీరం పక్కన ఒక ఊరు ఉంటుంది. ఆ ఊరిలో జాలరి పాత్ర చేశాను. సాధారణంగా జాలర్లు అందరూ సముద్రంలో వేటాడడానికి వెళతారు. అయితే ఆ ఊరి ప్రజలు ఎవరూ సముద్రంలోకి వెళ్లరు. ఆ ఊరికి ఒక శాపం ఉంటుంది. అది ఏమిటి? అనేది సినిమాలో చూడాలి. శాపాన్ని ఎదిరించాలని హీరో సముద్రంలోకి వెళ్తాడు. అక్కడ ఏం జరిగిందనేది సినిమా. ఇండియాలో ఫస్ట్ సీ అడ్వెంచర్స్ థ్రిల్లర్ సినిమా ఇది. సముద్రంలోకి వెళ్ళిన తర్వాత హీరోలకు జాంబీలో ఎదురవుతారు. అలాగే ఆత్మలు కూడా ఉంటాయి. ప్రేక్షకులకు ఇది ఒక డిఫరెంట్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది. **హీరోగా ఇప్పటివరకు మీరు చేసిన సినిమాలలో శారీరకంగా మిమ్మల్ని ఎక్కువ కష్టపెట్టిన సినిమా ఇదే అనుకోవాలా?** అవును. షిప్ మీద యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్ చేసేటప్పుడు తడి తడిగా ఉంటుంది కనుక జారిపోయేది. ఒక్కోసారి ఒక్క షాట్ చేసిన తర్వాత వేలు,కాళ్ళ మీద గాయాలు అయ్యేవి. బ్యాండేజ్ కట్టుకుని మళ్ళీ షూటింగ్ చేసేవాడిని. అయితే యాక్షన్ సీక్వెన్స్ అన్ని బాగా వచ్చాయి. **టెక్నికల్ పరంగా సినిమా చేసేటప్పుడు ఏదురైన సవాళ్లు ఏంటి?** ఇండియాలో ఇప్పటివరకు ఇటువంటి సినిమా రాలేదు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ నీరవ్ షా మూడు రోజుల పాటు టెస్ట్ షూటింగ్ చేశారు. ఆ తర్వాత గోకుల్ బినోయ్ సినిమా మొత్తం చేశారు. ఒక బోటు మీద ఆర్టిస్టులు ఉంటే మరొక బోటు మీద కెమెరా ఉండేది. అలాగే కొన్ని మినియేచర్ సెట్స్ కూడా వేశాం. సినిమా విడుదలైన తర్వాత హాలీవుడ్ సైతం ఆశ్చర్యపోతుంది. వీళ్ళు ఈ సినిమా ఎలా చేశారని తప్పకుండా అడుగుతారు. **బ్యాచిలర్ సినిమాలో మీరు దివ్య భారతితో కలిసి నటించారు. మళ్లీ ఈ సినిమా చేశారు. ఆవిడ గురించి!?** జీ స్టూడియోస్ సంస్థతో కలిసి ఈ సినిమా చేయాలని ఫిక్స్ అయ్యాం. ఆ తర్వాత హీరోయిన్ ఎవరైతే బాగుంటుందని డిస్కషన్ వచ్చింది. మంచి కాంబినేషన్ అయితే బాగుంటుందని జీ స్టూడియోస్ సంస్థ కూడా దివ్యభారతి పేరు సజస్ట్ చేశారు. సినిమాలో ఆ అమ్మాయి యాక్షన్ సీక్వెన్స్ చేసింది. కింగ్స్టన్ తర్వాత ఆమెకు మంచి పేరు వస్తుంది. **మీ సినిమాలకు మీరే మ్యూజిక్ చేస్తుంటారు. మీ సినిమాల కోసం స్పెషల్ వర్క్ ఏమైనా చేస్తారా?** నేను హీరోగా నటించే సినిమాలు కంటే బయట సినిమాలకు మంచి మ్యూజిక్ ఇస్తానని అందరూ చెబుతారు. కథను బట్టి సంగీతం ఇస్తున్నా. నా సినిమాల కోసం అంటూ స్పెషల్ వర్క్ ఏమీ చేయను. ఈ సినిమా కోసం కొత్త తరహా సౌండ్ కొన్ని వినిపించే ప్రయత్నం చేశా.

'ఛావా' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

ఛత్రపతి శంభాజీ మహారాజ్ అజేయమైన స్ఫూర్తిని, ధైర్యాన్ని సెలబ్రేట్ చేసుకునే చారిత్రక ఇతిహాసం ఛావా తెలుగురాష్ట్రాల్లో గ్రాండ్గా విడుదల కానుంది. దినేష్ విజన్ మాడ్డాక్ ఫిల్మ్స్ నిర్మించి, లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన చావాలో విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించారు. హిందీ వెర్షన్ భారీ బ్లాక్ బస్టర్గా నిలిచిన తర్వాత ఈ పవర్ ఫుల్ కథను తెలుగులోకి డబ్ చేసి మార్చి 7న థియే టర్లలో విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది. ఛావా తెలుగు వెర్షన్ను గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ విభాగం గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్ గ్రాండ్గా రిలీజ్ చేస్తున్నారు. సినిమా తెలుగు ట్రైలర్ను లాంచ్ చేశారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ మరణం తరువాత, మరాఠా సామ్రాజ్యం మొఘల్ ఆధిపత్య ముప్పును ఎదుర్కొం టుంది, కానీ అతని వారసత్వం అతని కుమా రుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్ ద్వారా కొనసాగుతుంది. శంభాజీపాత్రలో విక్కీ కౌశల్ అద్భుతంగా నటించారు. "సింహంపోవచ్చు, కానీ దాని పిల్ల ఇప్పటికీ అడవిలో వేటాడుతూనే ఉంది" అనే పవర్ ఫుల్ లైన్తో కౌశల్ శంభాజీ ధైర్యాన్ని ప్రతిబింబిస్తాడు, గెరిల్లా యుద్ధానికి నాయ కత్వం వహిస్తాడు. శత్రువులను తరిమికొడతాడు. అక్షయ్ ఖన్నాను మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు గా పరిచయం చేయగా, రష్మిక మందన్న శంభాజీ భార్య యేసుబాయిగా కనిపిస్తుంది. విక్కీ కౌశల్ ఛత్రపతి శంభాజీ మహారాజ్ పాత్రకు జీవంపోశాడు. తన పెర్ఫార్మెన్స్ అదిరిపోయింది. అక్షయ్ ఖన్నా, రష్మిక మందన్న వారి వారి పాత్రలలో ఆకట్టుకున్నారు. ఈ సినిమాలోని ప్రతి ఎమోషన్, యాక్షన్ మూమెంట్ని ఎఆర్ రెహమాన్ నేపథ్య సంగీతం మరింత ఉత్సాహాన్ని నింపుతుంది. యుద్ధ సన్నివేశాలు మరాఠా యోధుడి పోరాట స్ఫూర్తిని ప్రజెంట్ చేశాయి. కాస్ట్యూమ్స్, మేకప్, ప్రొడక్షన్ డిజైన్ నాటి యుగానికి తీసుకెళ్ళాయి. సౌరభ్ గోస్వామి (ఐఎస్సి) సినిమాటోగ్రఫీ అద్భుతంగా వుంది. తెలుగులో ఇప్పటికే అంచనాలు భారీగా ఉన్నాయి. ట్రైలర్ అంచనాలని మరింత పెంచింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో నిర్మాత బన్నీ వాస్ మాట్లా డుతూ, ఛావా సినిమాని మార్చి 7న తెలుగులో రిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమా హిందీలో ఎంత పెద్ద ప్రభంజనం సృష్టించిందో మనందరికీ తెలుసు. అంత మంచి సినిమాని తెలుగులో రిలీజ్ చేస్తున్నందుకు చాలా గర్వ పడుతుతున్నాం. భాష ఏదైనా మంచి సినిమా అయితే దాన్ని తెలుగులో తీసుకురావడానికి గీతా ఆర్ట్స్ ఎప్పుడూ ముందుంటుంది. గజిని, 2018, కాంతార.. ఇలా ఎన్నో అద్భుతమైన చిత్రాలు తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చాం. మంచి సినిమాని తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు కూడా అద్భుతంగా ఆదరిస్తారు. దానికి చాలా నిదర్శనాలు ఉన్నాయి.

06-03pg10exHMNWJQE.qxd:06-03pg10exHMNWJQE.qxd 1/1/02 6:10 AM Page 1

ఆట

ఒకే ఒక్క ఫాస్ట్ బౌలర్‌తో ఎంట్రీ

ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా అరుదైన ఘనత

97 యేళ్ల క్రికెట్ చరిత్రలో తొలిసారి

న్యూఢిల్లీ: ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో తొలి సెమీఫైనల్, భారత్ నాకౌట్ మ్యాచ్‌లో ఒకే ఒక్క ఫాస్ట్ బౌలర్‌తో మైదానంలోకి అడుగుపెట్టింది. దీంతో 97 సంవత్సరాల అంతర్జాతీయ క్రికెట్‌లో, ఐసీసీ ఈవెంట్‌లో సెమీఫైనల్ లేదా ఫైనల్‌లో ఇటువంటి కలయికతో టీమిండియా బరిలోకి దిగడం ఇదే మొదటిసారి. ఇదే వేదికపై న్యూజిలాండ్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో మొత్తం నలుగురు స్పిన్ బౌలర్లతో బరిలోకి దిగిన భారత జట్టు విజయాన్ని నమోదు చేసింది. కొత్త పిచ్‌పై జరుగుతున్న మ్యాచ్‌లో పలువురు పేసర్లు లేకపోవడం విమర్శలకు దారితీసినప్పటికీ, ఆస్ట్రేలియాను 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌట్‌చేయడం ద్వారాభారత్ తమ ఎంపికను దాదాపుగా సమర్థించుకుంది. ముఖ్యంగా ఐసీసీ వన్డే సెమీఫైనల్స్ లేదా ఫైనల్స్‌గురించి మాట్లాడుకుంటే, ఒక జట్టు ఒకటి కంటే ఎక్కువ పేసర్లను ఆడించకపోవడం ఇది నాల్గవసారి మాత్రమే. ఆసక్తికరంగా, మొదటి రెండు సంఘటనలు వరుసగా 1998, 2000లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ మొదటి రెండు ఎడిషన్లలో చోటు చేసుకున్నాయి. ఢాకా, నైరోబీలలో జరిగిన అరుదైన కాంబినేషన్ల తర్వాత దశాబ్దం పాటు, శ్రీలంక ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్ సెమీఫైనల్‌లో ఇటువంటి కాంబినేషన్‌ను అమలు చేసిన మొదటి జట్టుగా నిలిచింది. కొలంబోలో తమ ప్లేయింగ్ శ్రీలో లసిత్ మలింగతో న్యూజిలాండ్‌ను ఎదుర్కొంది. ఒక జట్టు ఒక స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్‌తో ప్రపంచ కప్ సెమీఫైనల్ లేదా ఫైనల్ ఆడటానికి ధైర్యం చేసిన జట్టుగా శ్రీలంక నిలిచింది. అయితే, ఇటువంటి కలయికను గత రెండు ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌లలో ఏడు సార్లు ప్రయత్నించారు. ముందుగా, దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలోని పరిస్థితుల కారణంగా భారతదేశం ప్లేయింగ్ 11లో మహమ్మద్ షమీతో పాటు హర్షిత్ రాణా లేదా అర్ష్‌దీప్ సింగ్‌ను చేర్చలేదు. షమీ, ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ఇద్దరూ కలిసి 15.3-0-88-4 గణాంకాలను నమోదు చేశారు. దీనికి విరుద్ధంగా, నలుగురు భారత స్పిన్నర్లు 5.17 ఎకానమీ రేటుతో 34-2-176-5తో రాణించడం విశేషం.

భారత్‌తో ఓటమి ఫలితం:

వన్డేకు ఆస్ట్రేలియా స్టార్ స్టీవ్ రిటైర్మెంట్

న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్ స్టీవ్ స్మిత్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డే క్రికెట్‌కు స్మిత్ రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 సెమీఫైనల్లో భారత్ చేతిలో ఓటమి అనంతరం స్మిత్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నాడు. ఈ నెల 4వ తేదీన భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా పరాజయం పాలైంది. ఈ మెగా టోర్నీలో ఆస్ట్రేలియా టీమ్‌కు తాత్కాలిక కెప్టెన్‌గా స్మిత్ వ్యవహరించాడు. టెస్టు క్రికెట్ ప్రాధాన్యత ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్మిత్ తెలిపాడు. "వన్డేల్లో నా ప్రయాణాన్ని ముగించాలని నిర్ణయించుకున్నాను.

నా ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలు ఉన్నాయి. రెండు ప్రపంచ కప్‌లు గెలిచిన జట్టులో భాగంగా ఉండడం నాకు ఎల్లప్పుడూ ప్రత్యేకమే. ఎంతో మంది సహచరలతో కలిసి నా క్రికెట్ జర్నీని కొనసాగించాను. 2027 వన్డే ప్రపంచ కప్‌కు యువ ఆటగాళ్లను సిద్ధం చేసేందుకు ఇదే సరైన సమయమని భావిస్తున్నాను. అందుకే వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలికేందుకు సిద్ధమయ్యాను. ముఖ్యంగా అ అత్యున్నత స్థాయిలో క్రికెట్ ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహించడం ఎల్లప్పుడూ నాకు గర్వకారణమే. ఎల్లో జర్సీ ధరిస్తే కలిగే ఆ అనుభూతిని వర్ణించలేం. నా ఈ ప్రయాయాణంలో సపోర్ట్‌గా నిలిచిన క్రికెట్ ఆస్ట్రేలియాకు, సహచరులు, అభిమానులకు ధన్యవాదాలు. ఇకపై టెస్టు క్రికెట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలను కుంటున్నాను. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్, వెస్టిండీస్, ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌ల కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నాను" అంటూ స్మిత్ ఓ ప్రకటనలో పేర్కొన్నాడు.

ఐసిసి ర్యాంకింగ్స్‌లో దుమ్ము రేపిన

కోహ్లీ, అక్షర్

దిగజారిన రోహిత్, శ్రేయస్

న్యూఢిల్లీ: ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు సత్తా చాటారు. ఏకంగా నలుగురు బ్యాట్స్‌మెన్స్ టాప్ 10 స్థానాల్లో కొనసాగుతున్నారు. బ్యాట్స్‌మన్ల విభాగంలో శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మలు భారీ నష్టాన్ని చవిచూడగా, విరాట్ కోహ్లీ మాత్రం లాభపడ్డాడు. అయితే, శ్రేయాస్ అయ్యర్ కూడా భారీగా జంప్ చేశాడు. ఒకవైపు, టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లోకి ప్రవేశించింది. మరోవైపు, ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్ల ప్రభావం కనిపించింది. శుభ్‌మాన్ గిల్ నంబర్ వన్ స్థానంలో కొనసాగుతుండగా, విరాట్ కోహ్లీ ఒక స్థానం ఎగబాకి నాల్గవ స్థానానికి చేరుకున్నాడు. అయితే, కెప్టెన్ రోహిత్ శర్మ రెండు స్థానాలు దిగజారి ఐదవ స్థానానికి చేరుకున్నాడు. బాబర్ అజామ్ గురించి మాట్లాడుకుంటే, అతను రెండవ స్థానంలో, హెన్రిచ్ క్లాసెన్ 3వ స్థానంలో ఉన్నాడు. ఐసీసీ మెన్స్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్ టాప్ 5లో శుబ్మన్ గిల్ (ఇండియా) 791 రేటింగ్ పాయింట్లు, బాబర్ ఆజం (పాకిస్తాన్) 770 రేటింగ్ పాయింట్లు, హెన్రిచ్ క్లాసెన్ (సౌతాఫ్రికా) 760 రేటింగ్ పాయింట్లు, విరాట్ కోహ్లి (ఇండియా) 747 రేటింగ్ పాయింట్లు, రోహిత్ శర్మ (ఇండియా) 745 రేటింగ్ పాయింట్లతో ఉన్నారు. ఇదిలా ఉంటే ఐసీసీ మెన్స్ ఆల్రౌండర్ల ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ అక్షర్ పటేల్ దుమ్ములేపాడు. ఏకంగా 17 స్థానాలు ఎగబాకి 13వ ర్యాంకు సాధించాడు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్‌లో శ్రీలంక స్పిన్నర్ మహీశ్ తీక్షణ టాప్లో కొనసాగుతుండగా, సౌతాఫ్రికా స్పిన్ బౌలర్ కేశవ్ మహరాజ్ రెండు స్థానాలు మెరుగుపరచుకుని రెండో స్థానానికి చేరుకున్నాడు. ఇక న్యూజిలాండ్ స్టార్ మ్యాట్ హెన్రీ మూడు స్థానాలు ఎగబాకి మూడో ర్యాంకులో నిలిచాడు.

వరల్డ్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీలో..

మెయిన్ డ్రాకు శ్రీకాంత్, శంకర్ అర్హత

హైదరాబాదీ ప్లేయర్ తరుణ్ ఓటమి

రైజింగ్ స్టార్స్ ఉన్నతి, ఇషారాణి గెలుపు

న్యూఢిల్లీ: ఒర్లీన్స్ మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో మన్నేపల్లి తరుణ్ మినహా మిగిలిన పురుష, మహిళల సింగిల్స్‌లో భారత్ స్టార్లు రాణించారు. భారత్ స్టార్ కిడాంబి శ్రీకాంత్,స్టార్‌ప్లేయర్ శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్ మెయిన్ డ్రాకు అర్హత సాధించారు.పారిస్‌లో జరిగిన పురుషుల సింగిల్స్ క్వాలిఫయింగ్‌లో శ్రీకాంత్,ముత్తుస్వామి ఆడిన 2మ్యాచ్‌ల్లోనూ గెలుపొందారు. తొలి రౌండ్‌లో ప్రపంచ 45వ ర్యాంకర్ శ్రీకాంత్ 21-8, 21-14తో డెన్మార్క్‌కు చెందిన మాడ్స్ క్రిస్టోఫర్సన్ పైగెలిచాడు. అనంతరం రెండో రౌండ్‌లో శ్రీకాంత్ 21-11, 14-21, 21-12తో ఫ్రాన్స్‌కు చెందిన అర్నాడ్ మెర్కెల్‌పై విజయం సాధించాడు. 55 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీకాంత్ మూడో గేమ్‌లో ఒక దశలో వరుసగా 9పాయింట్లు సాధించి తన ఆధిపత్యాన్ని చాటుకున్నాడు. భారత్‌కేచెందిన మరో ప్లేయర్ శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్ కూడా మెయిన్ డ్రాకు చేరుకున్నాడు. క్వాలిఫయింగ్ తొలి రౌండ్‌లో శంకర్ 21-19, 19-21, 21-19తో డెన్మార్క్‌కు చెందిన మాగ్నుస్ జొహాన్సెన్‌పైన, రెండో రౌండ్‌లో 21-18, 21-12తో భారత్‌కే చెందిన రితిక్స్ సంజీవ్ సతీశ్ కుమార్‌పై గెలుపొందాడు. హైదరాబాద్‌కు చెందిన మన్నేపల్లి తరుణ్ మెయిన్ డ్రాకు చేరుకోవడంలో విఫలమయ్యాడు. క్వాలిఫయింగ్ తొలి రౌండ్‌లో తరుణ్ 21-17, 9-21, 16-21తో చైనీస్ తైపీకి చెందిన జువో ఫు లియావో చేతిలో ఓడిపోయాడు. కాగా మహిళల సింగిల్స్‌లో భారత రైజింగ్ స్టార్స్ ఉన్నతి హుడా, ఇషారాణి బారువా కూడా మెయిన్ డ్రాకు అర్హత సాధించారు. క్వాలిఫయింగ్ తొలి రౌండ్‌లో ఉన్నతి 21-12, 21-16తో చైనీస్ తైపీకి చెందిన సియు టాంగ్ టుంగ్‌పై, రెండో రౌండ్‌లో 21-13, 21-15తో మలేషియాకు చెందిన కిసోనాపై గెలిచింది. ఇక ఇషారాణి క్వాలిఫయింగ్ తొలి రౌండ్‌లో 12-21, 21-10, 21-12తో ఫ్రాన్స్‌కు చెందిన జుయ్చె కి పై, రెండో రౌండ్‌లో 25-27, 21-16, 23-21తో డెన్మార్క్‌కు చెందిన అమెలీ షుల్జ్‌పై విజయం సాధించింది.

కెప్టెన్ రిజ్వాన్, స్టార్ బాబర్‌పై వేటు

న్యూఢిల్లీ: స్వదేశంలో జరుగుతున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో ఘోరంగా విఫలమై లీగ్ దశలో ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండానే నిష్క్రమించిన పాక్ జట్టులో భారీ మార్పులకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)శ్రీకారం చుట్టింది. ఈనెల 16 నుంచి న్యూజిలాండ్‌తో జరుగబోయే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు గాను ఆ జట్టు సారథి మహ్మద్ రిజ్వాన్‌తో పాటు, స్టార్ బ్యాటర్ బాబర్ ఆజమ్‌పై వేటు

వేసింది. గత కొంతకాలంగా పొట్టి ఫార్మాట్‌లో ఈ ఇద్దరూ మరీ నెమ్మదిగా ఆడుతూ తీవ్రస్థాయిలో విమర్శలెదుర్కొంటున్నారు. చాంపియన్స్ ట్రోఫీలోనూ ఆడిన రెండు మ్యాచ్‌లలో అదే ఆటతీరుతో విఫలమైన నేపథ్యంలో పీసీబీ కఠిన చర్యలకు ఉపక్రమించింది. రిజ్వాన్‌ను టీ20ల నుంచి తప్పించిన పీసీబీ.. యువ బ్యాటింగ్ ఆల్‌రౌండర్ సల్మాన్ అలీ అఘాకు సారథ్య బాధ్యతలు అప్పగించింది. చాలాకాలం తర్వాత షాదాబ్ ఖాన్ జట్టులోకి రాగా అతడికి వైస్ కెప్టెన్సీ దక్కింది. అయితే టీ20లలో స్థానం దక్కించుకోలేకపోయినా వన్డేలలోమాత్రం రిజ్వాన్,బాబర్ తమ స్థానాలను నిలుపుకున్నారు.కానీ స్టార్‌పేసర్లు హరీస్ రౌఫ్, షహీన్ షాఅఫ్రిది వన్డే జట్టుకు ఎంపిక కాలేదు. హెడ్‌కోచ్ అకీబ్ జావేద్‌పై వేటు పడుతుందని ఊహాగానాలువినిపించినా పీసీబీ మాత్రం అతడిని కొనసాగించింది.

లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, మార్చి 5: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి సాను కూల సంకే తాలతో ఉదయం భారీ లాభాల్లో ప్రారంభమైన సూచీలు, రోజంతా అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. రూపాయి బలపడడం, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం కూడా సూచీలు కలిసొ చ్చింది. దీంతో వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఓ దశలో సెన్సెక్స్ 900 పాయింట్ల మేర లాభ పడగా, నిఫ్టీ కూడా 22,400 మార్కుకు చేరువైంది. చివరికి నిఫ్టీ 22,350 పాయింట్ల చేరువ లో ముగిసింది. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు కూడా 2శాతం మేర లాభపడ్డాయి. ఉదయం సెన్సెక్స్ 73,005.37 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై రోజంతా అదే ధోరణిని కనబరిచింది. ఇంట్రాడేలో 73,933.80 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 740.30 పాయింట్ల లాభంతో 73,730.23 పాయింట్ల వద్ద నిలి చింది. నిఫ్టీ 255.80 పాయింట్లు పెరిగి 22,338.45పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, జొమా టో, మారుతి సుజుకి మినహా మిలిగిన అన్ని షేర్లూ లాభాల్లో ముగి సాయి. అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి వంటి షేర్లు ప్రధా నంగా లాభపడ్డా యి. అంతర్జా తీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 70.52 డాలర్ల వద్ద ట్రేడయింది. బంగా రం ఔన్సు 2929 డాలర్ల వద్ద కొనసాగింది.

బులియన్ మార్కెట్ కళకళ

ముంబై, మార్చి 5: ఈ మధ్యకాలంలో బంగారం ధరలు సామాన్యులకు అందనంత ఎత్తుకు ఎదుగుతున్నాయి. బుధవారం 22 క్యారెట్ల 10 గ్రాములకు రూ.550 పెరగ్గా, 24క్యారెట్లకు రూ.600 చొప్పున పెరిగింది. 24 క్యారెట్ల బంగారం ధర రూ.87,980, 22 క్యారెట్ల ధర రూ.80,650గా ట్రేడ యింది. ఇక కిలోవెండి ధర రూ.1,07,000 వద్ద స్థిరంగా ఉంది. గడచిన 10 రోజుల్లో చూస్తే పసిడి ధర తగ్గినట్లు తగ్గి మళ్లీ ఊపందుకుంది. దీంతో కొనేందుకు ప్లాన్ చేసుకున్న సామాన్యులకు భారీ షాక్ తగిలింది. అయితే ఈ యేడాది మొదటి నుండే బంగారం, వెండి ధరలు రాకెట్ల పెరుగుతూ వస్తున్నాయి. ఒక విధంగా ఎన్నడూలేని విధంగా రేట్లు ఎగబాకాయి. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ నడుస్తుంది. దీంతో సామాన్యుడి కల కలగానే మిగిలిపోతుంది. విజయవాడలో 22క్యారెట్ల ధర రూ.80.650 గా ఉండగా, 24 క్యారెట్లు రూ.87,980గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.80,650, 24క్యారెట్లధర రూ.87,980. హైదరాబాద్‌లో 22క్యారెట్లధర రూ.80,650, 24 క్యారెట్ల ధర రూ.87,980గా ఉన్నాయి. వెండి కిలోకి రూ.1,07,000. అంతర్జాతీయ మార్కెట్ ధరలు, ప్రభుత్వ పన్నులు ఇంకా రూపాయి విలువలో హెచ్చుతగ్గులు వంటి అనేక కారణాల వల్ల భారతదేశంలో బంగారం ధర మారుతూ ఉంటుంది. బంగారం పెట్టుబడిగా మాత్రమే కాదు, మన సంప్రదాయాలు ఇంకా పండుగలలో కూడా ఒక ముఖ్యమైన భాగం. ప్రత్యేకంగా చెప్పాలంటే వివాహాలు, తెలుగు పండుగల సమయంలో దీనికి కొనుగోళ్ల డిమాండ్ పెరుగుతుంది.

రాబడులపై పన్ను తగ్గింపు!

న్యూఢిల్లీ, మార్చి 5: ఈక్విటీ మార్కెట్ లు ఇటీవల కాలంలో భారీగా పడిపోతున్న నేపథ్యంలో దీర్ఘకలిక లాభా లపై వచ్చే రాబడులపై పన్నుల ప్రభావాన్ని తగ్గించాలనే డిమాండ్ పెరుగుతోంది. భారత ప్రభుత్వం దీర్ఘకాలిక మూలధన లాభాల (ఎల్‌టిసిజి) నిర్మాణాన్ని సమీక్షించాలని మార్కెట్ వర్గాలు కోరుతున్నాయి. రెవెన్యూ ఆందోళనల కారణంగా పూర్తి పన్నును ఉపసం హరించుకోవడం సాధ్యం కానప్పటికీ, దాని నిర్మాణాన్ని సవరించాలని తెలియచేస్తున్నాయి. దాని వల్ల భారత మార్కెట్లను మరింత ఆకర్షణీయంగా మార్చాలని ఆశావహం వ్యక్తం చేస్తున్నాయి. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు నుంచి విదేశీ ఇన్వెస్టర్ల లాభాలపై పన్ను విధించే అతికొద్ది మార్కెట్లలో భారత్ ఒకటి. భారీ నష్టాలు, తక్కువ రాబడులు, పన్ను భారాలు భారతీయ ఈక్విటీ మార్కెట్‌లపై ఆకర్షణను తగ్గిస్తున్నా యని నిపుణులు విశ్లేషిస్తున్నారు. దాంతో ఇన్వెస్టర్లలో అసంతృప్తి పెరుగుతోందని చెబుతున్నారు. హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ ప్రైమ్ రిసెర్చ్ హెచ్ దేవర్ష్ వకీల్ మాట్లాడుతూ, విదేశీ, భారతీయ పెట్టుబడిదారులకు ఎల్టీసీజీ పన్నులను పూర్తిగా రద్దు చేయాలని కోరుతున్నారు. అయితే ప్రభుత్వ ఆదాయ అవసరాలను గురినతంచి పన్ను మినహాయింపుల హోల్డింగ్ వ్యవధిని యేడాది నుంచి రెండు లేదా మూడేళ్లకు పొడిగించాలని ఆయన ప్రతిపాదించారు. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లపై ఎల్టీసీజీ పన్నులకు సంబందించి హీలియోస్ కేపిటల్‌కు చెందిన సమీర్ అరోరా స్పందించారు. విదేశీ మార్కెట్లు మరింత అనుకూలమైన పన్ను విధానాలను అనుసరిస్తున్న నేపథ్యంలో భారత్ ఎల్టీసీజీ వంటి పన్ను పద్ధతులను అనుసరించడం విదేశీ పెట్టుబడులను నిరోధించగలవని చెప్పారు. 2024 బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మూలధన లాభాల పన్ను రేట్లలో మార్పులు తీసుకొచ్చారు. లిస్టెడ్ ఈక్విటీ షేర్లపై ఎల్టీసీజీ పన్నును 10శాతం నుంచి 12.5శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ సర్దుబాట్లు పన్ను నిర్మాణాన్ని సరళతరం చేయడమే లక్ష్యంగా ఉన్నప్పటికీ, అవి పెట్టుబడిదారుల సెంటిమెంటుపై ప్రభావం చూపుతున్నట్లు కొందరు నిపుణులు ఆందోళన వ్యకనతం చేస్తున్నారు. ఎల్టీసీజీ నిర్మాణాన్ని హేతుబద్ధీకరించడం వల్ల ఆదాయ పెరుగుదల, మార్కెట్ పోటీతత్వం మధ్య సమతుల్యత సాధించవచ్చని భావిస్తున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.